తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

14-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 14, పేజీలు : 10+4 వెల : 6.50



వనిత గల వారాంతాల్లో వనితకు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

సిఎం జగన్‌తో ఆస్ట్రేలియా ఎంపిల భేటీ 2లో

మార్చి 13కు రాజ్యసభ వాయిదా 5లో




సోమవారం బెంగళూరులోని యలహంకలో ఏరోఇండియా ఎయిర్ షోను ప్రారంభించి తిలకిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ గెహ్లాట్, సిఎం బొమ్మయి తదితరులు

## ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌షో

### ఏరో ఇండియా 2023ను ప్రారంభించిన ప్రధాని మోడీ

2లో

# ఇక 'మా భవిష్యత్తు నువ్వు జగన్'

### మార్చి 18 నుంచి వైఎస్సార్సీ ప్రత్యేక కార్యక్రమం

### పనితీరు మారని ఎమ్మెల్యేలకు మరో అవకాశం

### సరిగ్గా పనిచేయని వారికి సీట్లు ఇవ్వను..

### 'గడపగడపకు' సమీక్షించిన సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంఎల్‌ఏలు పనితీరులో ఎప్పటికప్పుడు మెరుగుదల ఉండాలని ఎపి సిఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. మార్చి 18 నుంచి నుంచి 'మా భవిష్యత్తు నువ్వు జగన్' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలు, గడప, గడపకు కార్యక్రమం అంశంలో ఎంఎల్ఏల పనితీరుపై తనకు కచ్చితమైన నివేదిక ఉందన్నారు. ఈ విషయంలో పనితీరు సరిగ్గాలేని ప్రజాప్రతినిధులకు వచ్చే ఎన్నికల్లో సీట్లు మళ్లీ ఇవ్వడం కష్టమనే విషయాన్ని గ్రహించాలన్నారు. మనకు పదవులిచ్చింది, పనిచేయడానికి, ప్రజలు జరగని పనులు గురించి అడిగితే జవాబుదారీతనంతో ఉందాం. వాళ్లు అడిగినవి చేసి పెడదామని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.సోమవారం ఆయన ఎంఎల్ఏ, ఎంఎల్సీ, మంత్రులు. ఇన్‌చార్జీలతో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ≫2



సోమవారం 'గడప,గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో సిఎం జగన్ దివంగత రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళిని అర్పిస్తున్న దృశ్యం

### వ్యవసాయ, అనుబంధ రంగాల్లో..

# మహిళలకు కీలక భాగస్వామ్యం

### వారికి జీవనోపాధి, సుస్థిర ఆదాయమే లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి13, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయంతో అనుబంధ రంగాల్లో గ్రామీణ మహిళలకు కీలక భాగస్వామ్యం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇప్పటికే పాడిపరిశ్రమ,సన్నజీవులు,కోళ్ళపెంపకం వంటి అంశాల్లో స్త్రీలకు ప్రభుత్వం అన్ని రకాలు చేయూతను అందిస్తోంది.ఈ చర్యలతో పాటు వ్యవసాయరంగంలో స్త్రీలకు అండగా నిలవాలనే దిశలో ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.అనుబంధరంగాల్లోను స్త్రీల భాగస్వామ్యం మరింత వృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ చేయూతను అందిస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగనో మ్మహనరెడ్డి తెలిపారు.రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు, సిఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయరంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్ధాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులకు ఈ పథకాల అమలుకు సంబంధించి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ప్రతి రైతు ఆర్ధికంగా వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైన దృష్టిపెట్టాలన్నారు. వారు ఆర్ధికంగా నిలద్రొక్కునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సి వుందన్నారు.ఆ దిశలోఅక్క చెల్లెమ్మలు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో ఆర్ధికంగా పరిపుష్టిని సాధించి, జీవనస్థాయిని పెంచుకునేందుకు ప్రభుత్వం వారిని ప్రోత్స హిస్తుందన్నారు.

అందులో భాగంగానే అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్‌తో చేసుకున్న ఒప్పందంతో అనుహ్య లాభాలను పాల ఉత్పత్తిదారులు సాధిస్తున్నారని వివరించారు.పాల ఉత్పత్తి రంగంలోమహిళలు గత ప్రభుత్వ హాయంలో కన్నా రెట్టింపు ఆదాయాన్ని సాధిస్తున్నారన్నారు. మహిళలకు వ్యవసాయ అనుబంధంగా జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి లబ్ధికల్పిస్తామన్నారు. మొత్తం మూడు విడతలుగా జీవన పథకాన్ని అమలు చేస్తారు. వ్యవసాయ అనుబంధరంగాలపై గత ప్రభుత్వాలు ఉదాశీనతను ప్రదర్శించాయన్నారు. వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు.తాను ప్రజాసంకల్ప పాదయాత్రం సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసామన్నారు. ఈ రోజు నెరవేర్చామన్నారు.చిత్తశుద్ధితో పథకాలు చేపడితే ఎలా ఉంటాయన్న అనే అందుకు ఉదాహరణగా మనం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలవాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమన్నారు. వారికి జీవనోపాధి కోసం ఐటీసీ,అమూల్,రిలయెన్స్ ఫీఅండ్‌జీ,హెచ్‌ఎల్‌ఎల్,అల్లానా వంటి సంస్ధలతో ఒప్పందం,ఆయా సంస్థల సహకారంతో అక్కచెల్లెమ్మలకు ఆయా వ్యాపారాల్లో తోడ్పాటుకల్పిస్తామన్నారు. ఆ విధంగా వారికి వ్యాపారంలో లాభాలు వచ్చే విధంగా ప్రభుత్వం సహకారమందిస్తోందన్నారు.గొర్రెలు,మేకల యూనిట్లుల్లో నాణ్యమైన జీవాలు రావడానికి వీలుగా ఇద్దరు పశువైద్యులు,సెర్ప్ అధికారులు,బ్యాంకు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసామన్నారు.అవి లబ్దిదారులకు అడుగడుగునా తోడుగా నిలుస్తాయన్నారు,వారికి దృవీకరణ తరువాతే వాటి కొనుగోలుకు అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా జగనన్న జీవక్రాంతి,చేయూత,ఆసరా పథకాల ద్వారా అవసరమైన సేవలు అందిస్తామన్నారు,కీలకంగా పశువులు,జీవాలకు టీకాలు వేయండ,ఇతర వేటర్నరీ సర్వీసులు ఆర్బీకెల పరిధిలో చేస్తామన్నారు. రైతులకు మాదిరిగా పశువులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తామన్నారు. వైఎస్సా ఆర్ సన్నజీవుల నష్ట పరిహారం (ఇన్సు రెన్స్)ను ఆర్బీకెల పరిధిలోకి తీసుకుని వస్తున్నామన్నారు.రాష్ట్రంలో మేకలు,గొర్రెలు పెంపకందారులకు అల్లానా గ్రూపు అందుబాటులో ఉంటుందన్నారు. వ్యవసాయ అనుబంధరంగా మరింత సృజనాత్మకతను సాదించే దిశలో మహిళలరు శిక్షణ అందిస్తామన్నారు. వ్యవసాయంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటు ంబాలకు అండగా ఉంటుందన్నారు. కరువు,కాటకాలు వచి ్చనా అవి ఆదుకుంటాయన్నారు.

# 'సుప్రీం' కొత్త జడ్జిల ప్రమాణం



జస్టిస్ రాజేశ్‌బిందాల్, జస్టిస్ అరవింద్‌కుమార్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ అరవింద్‌కుమార్‌ల చేత సోమవారం ఉదయం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రమాణస్వీకారం చేయించారు. ఇప్పటివరకూ అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న జస్టిస్ రాజేశ్ బిందాల్, గుజరాత్ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా ఉన్న జస్టిస్ అరవింద్‌కుమార్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొందారు.

కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల పదోన్నతితో సిజెఐతో కలిపి సుప్రీంకోర్టులో 34 మంది జడ్జీల నియామకం పూర్తయింది. ఈ ఇద్దరు న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం జనవరి 31న ప్రతిపాదించగా, కేంద్ర న్యాయశాఖ క్లియరెన్స్ ఇవ్వడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. 1961, ఏప్రిల్ 16న జన్మించిన బిందాల్ మూడేళ్ల 2 నెలలపాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. 1962, జులై 14న జన్మించిన జస్టిస్ కుమార్ నాలుగేళ్ల 5 నెలలపాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. సుప్రీంకోర్టు జడ్జిల పదవీ విరమణ వయసు 65 యేళ్లన్నది గమనార్హం.

## 17న కృష్ణాబోర్డు త్రిసభ్య కమిటీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి13:** యాసంగి సీజన్‌లో ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు సాగునీటి అవసరాలపై చర్చించి నీటి వాటాలను నిర్ణయించేందుకు ఈనెల 17న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఈఎన్సీలతో పాటు కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి పాల్గొనే ఈ సమావేశం జలసౌధ బోర్డు కార్యాలయంలో జరగనుంది. ఈ నీటి సంవత్సరం కృష్ణా నదీ జలాల్లో తెలుగు రాష్ట్రాలు ఎంత నీటిని వినియోగించుకున్నదీ చర్చించి లెక్క తేల్చటంతో పాటు రెండు రాష్ట్రాలకు ఆ నీటిని మినహాయించి ప్రస్తుతం శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో ఉన్న నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రెండు రాష్ట్రాల అవసరాల మేరకు నీటి కోటాలపై నిర్ణయం తీసుకోనున్నారు. అంతేగాక వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగునీటి అవసరాలను కూడా చర్చించుకున్నారు.బోర్డు సభ్య కార్యదర్శి డి.ఎం రాయిపురే అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి రెండు రాష్ట్రాల ఈఎన్సీలు హాజరు కావాలని ఈ మేరకు బోర్డు కార్యాలయం సమాచారం అందజేసింది.



గవర్నర్ బిశ్వభూషణ్‌తో సిఎం జగన్

### రాజ్యాంగానికి వన్నె తెచ్చిన

## గవర్నర్ బిశ్వభూషణ్

### ఆయనతో మర్యాదపూర్వకంగా సిఎం జగన్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సంపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందాలన్న లక్ష్యానికి గవర్నర్ బిశ్వభూణ్ చక్కని మార్గదర్శనం చేసారని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు.ఛతీస్‌గఢ్‌కు బదిలీపై వెళ్లనున్న గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్,ఆయన సతీమణి సుప్రవ దంపతులను సిఎం జగన్ తనశ్రీమతి భారతీతో కలసి సోమవారం మర్యాదపూర్వకంగా కలుసు ≫2



హతురాలి తల్లిని పరామర్శిస్తున్న వాసిరెడ్డి పద్మ

### తాడేపల్లిలో అంధయువతి

# దారుణ హత్య

### గంజాయి మత్తులో ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితుడు

### హతురాలి కుటుంబానికి అండగా ఉంటామన్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పద్మ

**విజయవాడ, ఫిబ్రవరి13, ప్రభాతవార్తప్రతినిధి:** తాడేపల్లిలోని ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో సోమవారం ఓ అంధయువతి దారుణ హత్యకు గురైంది.అదే గ్రామానికి చెందిన ఒక యువకుడు ఆమెను గంజాయి మత్తులో కత్తితోదాడి చేసి చంపినట్లు సమాచారం.ఈ ఘటనలో నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని, హతురాలి కుటుంబాన్ని ఆదుకుంటామని ఎపి ≫2


భక్త కన్నప్ప ధ్వజారోహణంతో శివయ్య బ్రహ్మోత్సవాలకు శ్రీకారం 3లో



సమర్పిస్తున్నాము

ఆన్‌లైన్‌లో కూడా లభిస్తోంది

ఒకసారి పెట్టుబడి పెట్టండి,

లైఫ్ కవర్‌తో పాటు గ్యారంటీడ్ మెచ్యూరిటి బెనిఫిట్ పొందండి



ఎల్ఐసి వారి ధన వర్ష

Plan No.: 866 UIN: 512N349V01

నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్

సింగిల్ ప్రీమియం ప్లాన్

మీ కుటుంబ భద్రత మరియు సౌభాగ్యం దిశగా ఒక అడుగు వేయండి.

పాలసీ వ్యవధి ఎంచుకునే ఆప్షన్ (10 సంవత్సరాలు/ 15 సంవత్సరాలు)

ప్రతి వెయ్యికి ₹75/- వరకు గ్యారంటీడ్ అడిషన్‌లు*

బీమా సొమ్ము ఎంచుకునే ఆప్షన్‌లు (ట్యాబులర్ ప్రీమియానికి 1.25 రెట్లు లేదా 10 రెట్లు)

*ఎంచుకున్న ఆప్షన్, పాలసీ వ్యవధి మరియు ప్రాథమిక బీమా సొమ్ము ప్రకారం గ్యారంటీడ్ అడిషన్‌లు మారిపోతాయి.

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్‌ఐసి మొబైల్ యాప్ "MyLIC" సందర్శించండి: licindia.in కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్‌ఐసి బ్రాంచిని సంప్రదించండి/ సందర్శించండి www.licindia.in లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి.

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

LIC లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా LIFE INSURANCE CORPORATION OF INDIA

ప్రతి క్షణం మీకు తోడుగా

LIC/P1/2022-23/14/Tel

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడి పెట్టడం లాంటి పనులు చేయదు. ఇలాంటి ఫోన్‌కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీని విక్రయించడానికి ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.



సోమవారం గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

# ఇక 'మా భవిష్యత్తు నువ్వు జగన్'

>> సరిగ్గా పనిచేయని శాసనసభ్యుల వివరాలు వెల్లడించారు. ఇంకా 14నెలలు గడువుంది. కష్టపడండి ప్రయోజనం ఉంటుందని హితవు పలికారు.ఏం చేయలేదని,అడగటం సహజం, మనం చేసినవి, చేయబో తున్నవి చెబుదామని వ్యాఖ్యానించారు. మనప్రజలపైన, వాళ్ల మనపైన నమ్మకం పెట్టుకున్నామన్నారు. మనం పనిచేసే అడుగుతున్నాం, చేస్తున్నాం కాబట్టి ఇంకా మంచి చేయండని అడుగుతున్నారు.దేశ చరిత్రలోనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ వాటి ఫలితాలపైన ఆరా తీస్తూ అందరికి అందుబాటులోకి తీసుకుని వస్తున్నదన్నారు.గడప,గడపకు వెళ్లకుండా సాకులు చెప్పకండి. అధికారులపై దూషణలకు దిగుతూ మన అసమర్థతను చాటుకోవటం ఎంత వరకు సరైనదో ఆలోచించండన్నారు.అటువంటి ఎంఎల్ఏలు తమ పనితీరు మార్చుకోవాలన్నారు. నిర్లక్ష్యం అస్సలు ఉపేక్షించనన్నారు. ఇప్పటికైనా అప్రమత్తమయితే మంచి ఫలితా లుంటాయన్నారు. మార్చి 18 నుంచి మనం ప్రారంభించే మా భవిష్యత్తు నువ్వు జగన్ కార్యక్రమంలో చేపట్టాలని అంశాలు,పార్టీ కార్యకర్తల అనుసరించాల్సిన వ్యూహాలపై అంతర్గత ఆదేశాలను సిఎం జగన్ ఈ సమావేశంలో జారీ చేసారు.ఇప్పటి వరకు 93శాతం మంది గృహసారథులను, కన్వీనర్లు నియమించుకున్నా మన్నారు. మిగిలిన వాళ్లను వీలైనంత త్వరగా నియమించాలన్నారు.రాష్ట్రంలో మనం 175 స్థానాలను వచ్చే ఎన్నికల్లో గెలవాలన్నారు.మనం కలిసి పనిచేస్తే,ఇగోలకు పోకుండా ఉంటే మనం అన్ని సీట్లు గెలిచి తీరతా మన్నారు.విపక్షాలు విశ్వతంగా వ్యవహరిస్తాయి,విషప్రచారాలు చేస్తాయన్నారు. వాటికి మనం ఎదురు వెళ్లాలన్నారు.మనం కులర్లు వెళ్ళం.కార్యకర్తలతో ఉంటాం,ఇక మనం ప్రజలను విశ్వసిస్తున్నాం,వారు మనతో ఉంటారన్నారు.గత ప్రభుత్వం అన్నింటా విఫలమైంది.ఈ విషయాన్ని మనం ప్రజలకు గడప,గడపలో వివరించాలన్నారు.రాష్ట్రంలో పార్టీపరంగా మనం నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఇప్పటికి 5లక్షల మంది గృహసారథులను నియమించుకున్నామన్నారు. ఫిబ్రవరి16లోగా అక్కడక్కడ మిగిలి నవి పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో 365 మండలాల్లో మొదటి విడత గ్రామ సారథుల శిక్షణ పూర్తయిం దని,రెండవ విడత ఈనెల 14 నుంచి ప్రారంభమగుతుందన్నారు. ఫిబ్రవరి19 వరకు ఇవి నడుస్తాయన్నారు.మండలాల వారిగా జరిగే ఈ శిక్షణ కార్యక్రమాల్లో ఎంఎల్ఏలు విధిగా పాల్గొనాలన్నారు.ఆ తరువాత సచివాలయాల కన్వీనర్లు,గృహసారథులు డోర్‌టుడోర్ క్యాంపెయిన్ చేయాలన్నారు.గత ప్రభుత్వం కన్నా మనం ప్రభుత్వం అందించిన మెరుగైన పాలనా విధానాలను ప్రజలకు వివరించాలన్నారు.ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు ప్రచారం, ప్రసారాలు చేసేటే కొన్ని మాధ్యమాలను తిప్పి కొడదామన్నారు. ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ల నియోజకవర్గాలు అయిదు జిల్లాల్లో ఎంఎల్‌సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు,మంత్రులు సంఘటితంగా. వ్యూహాత్మకంగా వ్యవహరించి అన్ని స్థానాలు గెలుచుకోవాలన్నారు. సిఎం జగన్ ఈసమావేశం ఆరంభంలో ప్రాంగణంలో వున్న దివంగత వైఎస్సార్ విగ్ర హానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో సీఎం జగన్ చలోక్తులు విసురుతూ,ప్రజా ప్రతినిధులను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. పనితీరు సరిగ్గాలేని ఎంఎల్ఏ జాబితాను ఆయన ఈ సమా వేశంలో చదివినా,వారిని ఎలా తమ పని మెరుగుపర్చుకోవాలో వివరించారు.మనం జనంతో మమేకమైన వారం, వారి మధ్య నుంచే వచ్చాం,వారితోనే ఉంటాం,మళ్లీ విజయం సాధిస్తామనే దీమాను వ్యక్తం చేసారు.

# ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌షో

**బెంగళూరు, ఫిబ్రవరి 13:** కర్ణాటకలో జరుగుతున్న లోహ విహంగాల ఆకర్షణీయమైన ప్రదర్శన 'ఏరో ఇండియా-2023'ను ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఐదు రోజుల పాటు అంటే 17వ తేదీ వరకు యలహంక వైమానిక స్థావరంలో దేశ విదేశాలకు చెందిన యుద్ధ, పౌర విమానాలు, హెలికాప్టర్లు కొలువు తీరబోతున్నాయి. ఇది ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్ షో కావడం విశేషం. రక్షణ శాఖ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఏరో ఇండియాను ఆర్భాటంగా నిర్వహిస్తోంది. ఈ ఎయిర్‌షోను ప్రారంభించేందుకు మోదీ ఆదివారం రాత్రే మోదీ బెంగళూరుకు చేరుకున్నారు. ఆయనకు సిఎం బసవరాజ్ బొమ్మై తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ షోను ప్రారంభించిన అనంతరం పలు విమానాల విన్యాసాలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఈ ప్రదర్శన ఎన్నో అవకాశాలకు రన్‌వేగా నిలుస్తుందన్నారు. 'నవ భారత సామర్థ్యాలను చాటిచెప్పేందుకు బెంగళూరు గగనతలం వేదికైంది. ఏరో ఇండియా మన బలాన్ని, సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాదు. మన ఆత్మవిశ్వాసానికి ప్రతీక. ఈ రోజు దాదాపు 100 దేశాలు మన ప్రదర్శనలో పాల్గొంటున్నాయంటే, భారత్‌పై ఈ ప్రపంచం ఎంత విశ్వాసంగా ఉందో స్పష్టమవుతోంది. ఇప్పుడు విదేశీ రక్షణ రంగ ఉత్పత్తులకు మన దేశం కేవలం మార్కెట్ మాత్రమే కాదు, ఎన్నో దేశాలకు బలమైన రక్షణ భాగస్వామిగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ రంగ ఎగుమతిదారుగా ఎదిగే దిశగా భారత్ ముందడుగు వేస్తోంది అని మోదీ వెల్లడించారు.

**సందర్శకులకు అనుమతి**

కరోనా కారణంగా 2021లో జరిగిన గత వైమానిక ప్రదర్శనలో సందర్శకులకు అవకాశం కల్పించలేదు. ఈ సారి ఎలాంటి ఆటంకాలు లేకపోవడంతో రిహార్సల్స్‌కు కూడా భారీగా జనం వచ్చారు. 16,17 తేదీల్లో ప్రదర్శనను సాధారణ ప్రజానీకం సందర్శించవచ్చు. విమానాల విన్యాసాలు ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు రోజుకు రెండుసార్లు జరుగుతాయి. ప్రదర్శనలో ప్రపంచంలోని పలు దేశాల వైమానిక సంస్థలు, వాయుసేన విమానాలు పాల్గొంటాయి. హెలికాప్టర్లు, విమానాలు, రక్షణ రంగ పరికరాల తయారీ కంపెనీలు తరలివచ్చాయి. నూతన రక్షణ రంగ ఉత్పత్తుల ప్రదర్శన కుతూహలం కలిగించ నుంది. ఈ ఐదు రోజులూ సమావేశాలు, విమానాల కొనుగోలు ఒప్పందాలు జరుగనున్నాయి. సందర్శకుల కోసం ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేశారు. నగరం నలుమూలల నుంచి యలహంకకు బీఎంటీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. ఈ యేడాది రికార్డుస్థాయిలో 98 దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. 809 రక్షణ, వైమానిక రంగ ప్రదర్శనకారులు తమ విన్యాసాలను ప్రదర్శించనున్నారు. భారతీయ, విదేశీ రక్షణ రంగ సంస్థలు ఈ ప్రదర్శనలో భారీ ప్రదర్శనకారుల విభాగంలో తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. వీటిల్లో ఎయిర్‌బస్, బోయింగ్, లాక్హీడ్ మార్టిన్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్, బ్రహ్మోస్ ఏరోస్పేస్, ఆర్మీ ఏవియేషన్, హెచ్‌సీ రోబోటిక్స్, సాబ్, సఫ్రాన్, రోల్స్ రాయిస్, ఎల్అండ్‌టీ, భారత్ ఫోర్జ్ లిమిటెడ్, హెచ్ఎఎల్, బిఇఎల్, బిడిఎల్, బిఇఎంఎల్ వంటి సంస్థలున్నాయి. ఈ ఎయిర్‌షోలో భాగంగా భారత్; విదేశీ రక్షణ కంపెనీల మధ్య రూ.75 వేల కోట్ల విలువైన 251 ఒప్పందాలు జరుగనున్నట్టు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. కాగా 2019 ఏరో ఇండియాలో రెండు సూర్యకిరణ్ విమానాలు ఆకాశంలో ఢీకొట్టుకుని కూలిపోగా పైలట్లు గాయపడ్డారు. మరుసటి రోజు పార్కింగ్, ప్రదేశంలో మంటలు చెలరేగి వందకుపైగా కార్లు బూడిదగా మారాయి. ఈ సారి అటువంటి విపత్తులు సంభవించకుండా పకడ్బంధీ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.



యలహంకలో విన్యాసాల ఎయిర్‌షోను తిలకిస్తున్న ప్రధాని మోదీ

## కేంద్రంపై పోరాటానికి ఉమ్మడి వ్యూహం కోసం
# 14 ప్రతిపక్షాల నేతలు సమావేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పార్లమెంట్‌లోని 14 ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు సోమవారం సమావేశమ య్యారు. పార్లమెంట్ ఉభయసభల్లో వ్యూహాత్మకంగా కేంద్ర ప్రభుత్వంపై పోరాడేందుకు ఐక్యంగా వ్యవహరించా లని నిర్ణయించే దిశగా ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. రాజ్యసభలో కాంగ్రెస్ పక్ష నేతయైన మల్లికార్జున్‌ఖర్గే ఛాంబర్‌లో ప్రతిపక్ష నేతల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, ఆర్‌జెడి, డిఎంకె, ఎన్‌సిపి, జెడియు, ఆప్, వామపక్ష పార్టీల నేతలు పాల్గొన్నట్లు అధికారవర్గాలు తెలి పాయి. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణల విషయంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరిపిం చాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.

## తాడేపల్లిలో అంధ బాలిక హత్య ఘటనపై
# సిఎం జగన్ స్పందన
## హతురాలి కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ప్రతినిధి:** తాడేపల్లిలో అంధబాలిక హత్యపై సిఎం జగన్ తీవ్రంగా స్పందించారు. హతురాలి కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయాన్నిప్రకటించారు. ఒక అంధ బాలిక పట్లగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనపై విచారణ త్వరిగతిన జరగాలన్నారు. నిందితునిపై దిశ పరిధిలో కఠిన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.బాలికపట్ల ముందురోజు అనుచితంగా వ్యవహరించిన అంశంపై పోలీసు స్పందించని విషయాన్ని సీఎం జగన్ సీరియస్‌గా తీసుకున్నారు.అక్కడి పోలీసులు ఎందుకు నిఘా చర్యల విషయంలో విఫలమవుతుందనే అంశంపై శాఖ పరమైన విచారణ జరగాలని సిఎం జగన్ ఆదేశించారు.

# సిఎం జగన్‌ను కలుసుకున్న
# ఆస్ట్రేలియా ఎంపిలు



సోమవారం సిఎం జగన్‌ను కలుసుకున్న ఆస్ట్రేలియా ఎంపీలు

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో వాణిజ్య విధానాలు,ఇతర దేశాలతో దౌత్య సంబంధాలపై రాష్ట్రంలో ఆస్ట్రేలియాకు చెందిన ఎంపీల బృందం పర్యటించింది,ఎపిలో వాణిజ్య విధానాలపై ఆసక్తిని వ్యక్తం చేస్తూ ఈ విషయంలో ఎపి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినం దించింది.ఈ పర్యటనల్లో భాగంగా ఆస్ట్రేలియాకు చెందిన విక్టోరియా స్టేట్‌కు చెందిన లేబర్‌పార్టీ ఎంపిలు సిఎం జగన్‌ను కలిసారు. వీరిలో లేజిస్లే టివ్ కౌన్సిల్ ప్రభుత్వ విప్.లెజిస్టేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఉన్నారు.వీరు సిఎం జగన్ తమ పర్యటనల్లో భాగంగా సోమవారం తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాలపై సిఎం జగన్ ప్రభుత్వం చూపిస్తున్న చొరవనుఈ సందర్భంగా వారు సిఎం జగన్ ఎదుట ప్రస్తావించి, ప్రశంసిం చారు.పవన విద్యుత్తు,సౌరశక్తి రంగాల కింద ఎపి ప్రభత్వం కార్యకలపాలు ఆసక్తికరంగా ఉన్నాయని సిఎం జగన్‌ను కలిసిన తరువాత మీడియాతో ఆస్ట్రేలియా లేజిస్లేటివ్ కౌన్సిల్ ప్రభుత్వ విప్‌లీటర్మ లీస్ తెలిపారు. ఎపి ప్రభుత్వానికి ఆయా రంగాల్లో తమ సహకం ఉంటుందని తెలిపారు.ఆస్ట్రేలియా ఎంపీలను రాష్ట్ర ప్రభుత్వం తరపున సిఎం జగన్ ఘనంగా సత్కరించారు.

# గవర్నర్ బిశ్వభూషణ్

>> కున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ నివాసగృహం వద్ద రాజ్‌భవన్ అధికారులు సూర్యప్రకాశ్,నారాయణస్వామి ఇతర సిబ్బంది నుంచి సిఎం జగన్ దంపతులు ఘన స్వాగతం లభించింది.ఉభయ కుశలోపరి అనంతరం గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్‌తో సిఎం జగన్ బేటీ అయ్యారు. హుందాతనంతో ఆయన రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. పరిపాలనా వ్యవస్థలో తాను నూతనంగా అడుగులు పెట్టిన నేపథ్యంలో గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ అందించి సహకారం ఎన్నటికి మరువలేనివన్నారు.రాష్ట్రానికి గవర్నర్ బిశ్వభూణ్ అందించన సేవలు రాజకీయాల్లోను, పాలనవ్యవస్థకు ఒక గుర్తింపును తీసుకుని వచ్చాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగానికి వన్నె తెచ్చారన్నారు. ప్రజలతో దగ్గరగా సంబంధ బంధావ్యాలు కలిగివున్నారన్నారు.గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచివుంటారన్నారు. ఆయన వెళ్లవలసి రావడం ప్రజాస్వామ్య సంప్రదాయ రీత్యా బాధాకరమైనా,దేశంలోని మరో రాష్ట్రానికి గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ విశిష్ట సేవలందుతాయన్నారు. అక్కడికి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్‌తో మాట్లాడే సందర్భంలో సిఎం జగన్ భావోద్వేగానికి గురైనట్లు సమాచారం. ప్రభుత్వానికి,గవర్నర్ నడుమ అవగాహనతో కూడిన సంబంధాలు ఉంటే ప్రజాస్వామ్యవ్యవస్థలో ఎటువంటి ఫలితాలు సాధించవచ్చునో గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ నిరూపించారన్నారు. సిఎం జగన్,ఆయన శ్రీమతి భారతీలు గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్, సుప్రవ దంపతులను సముచితరీతిన సత్కరించి. జ్ఞాపికలను, నూతన వస్త్రాలను అందజేసారు. గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ దంపతులు సిఎం జగన్ దంపతులను సత్కరించి జ్ఞాపికలను ఇచ్చారు.సిఎం జగన్ తన పట్ల చూపిన ఆపాయ్యత,అనురాగాల పట్ల గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అవినీతి,పారదర్శకత్తో కూడిన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో ఆత్మస్థయిర్యం, నిబ్బరత్తో ముందుకు సాగిపోవాలని ఉద్భోదించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విశ్వసనీయతే రాణింపు దోహదం చేస్తుందని వ్యాఖ్యానించారు.

# అంధయువతి దారుణ హత్య

>> మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ప్రకటించారు. యువతిని దారుణ హత్యచేసిన నిందితునిపై అతనికి సహకరించిన వారిపై చర్యలు కోరుతూ విజయవాడ ప్రభుత్వాస్పత్రి మార్చురీ దగ్గర కొద్దిసేపు మహిళా సంఘాలు ఆందోళన చేసాయి.ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో నివశించే తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్న అంధయువతి (17)ని అదే గ్రామానికి చెందిన యువకుడు రాజు గంజాయి మత్తులో నిన్న ఇంట్లోకి చొరబడి అనుచితంగా ప్రవర్తించాడు.అతని చేష్టలతో కుంగిపోయిన యువతి ఆమె తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడంతో తీవ్రంగా మందలించారు. రాజు ఈ విషయంలో తనకు ఎటువంటి చెడు ఉద్దేశంలేదని, మత్తులో తొందరపడ్డానని పెద్దల ఎదుట ప్రాదేయపడ్డాడు. తనను క్షమించాలని కోరాడు.దీంతో అంతా సమసి పోయిందని భావించారు.అతనిపైకేసు పెట్టేందుకు యువతి తల్లి భావించినా, పెద్దలు నచ్చచెప్పారు. ఈ నేపథ్యంలో రాజు జరిగిన ఘటనతో యువతిపై కక్ష పెంచుకుని,తిరిగి ఈ రోజు ఎవ్వరు లేని సమయంలో అంధయువతిపై కత్తితో దాడిచేసి గాయపరిచాడు.ఆమె గొంతు కోసాడు.ఈ క్రమంలో ఆమె వేసిన కేకలకు చుట్టుపక్కల వారు రావడంతో పారిపోయాడు. యువతిని సమీప ప్రజలు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించింది.ఈ ఘటనలో నిందితుడు గంజాయి మత్తులోనే హత్యకు పాల్పడినట్లు సమాచారం.అతనిపై గతంలోను పలు కేసులున్నట్లు చెబుతున్నారు.పూర్తి నేరచరిత్ర వున్న అతన్ని తొలిరోజు ఘటనలో రాజీపెట్టిన వ్యక్తులే హత్యకు ప్రోత్సహించారని హతురాలి తరపు బంధువులు,కట్ట ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాల నడుమ నిందితుడు హత్య చేసిన తరువాత డీఎస్పీ ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. ఈ ఘటనపట్ల స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు.నిందితుడిని అరెస్ట్ చేసి శిక్షించాలని, తాడేపల్లి ఎన్టీఆర్ కట్ట సెంటరులో గంజాయి సేవించే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ హత్యోందతం తెలియడంతోనే ఎపి మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ విజయవాడ మార్చురీకి చేరుకున్నారు.అక్కడ వున్న హతురాలి తల్లిని ఆమె పరామర్శించారు.ఆమె తల్లిని ఓదార్చారు.అత్యంత పాశవికంగా ఈ ఘటనకు పాల్పడిన రాక్షసుడిలాంటి యువకునిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హతురాలి కుటుంబాన్ని మహిళా కమీషన్‌పరంగాను, ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని వెల్లడించారు.ఆమె హతురాలి కుటుంబంతో మాట్లాడుతుంటే కొందరు మహిళా సంఘాల నాయకులు నినాదాలు చేయగా,జరిగింది దారుణమైన హత్య ,దీనిలో నిందితులను వదిలేది లేదని పద్మ గట్టిగా చెప్పారు.బాధలో ఉన్న కుటుంబానికి అండగా ఉండండి రాజకీయాలు చేయవద్దని హితవు చెప్పారు.

## వారం - వర్జ్యం

14-2-2023 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తె ధనిష్ఠ
నవమి రా.02-35; అనూరాధ రా.09-33
వర్జ్యం రా.02-54 ల 04-25
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు స్థిరాస్తి యోగం. వాహన రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**వృషభం:** సాహస నిర్ణయాలు అమలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** సామాన్య ధన లాభాలుంటాయి. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** ధార్మిక చింతన అలవడు తుంది. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**కన్య:** శత్రువులు మిత్రులవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం. రుణాలు తీరుస్తారు.

**తుల:** ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులను నియంత్రించలేరు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. రాజీ ధోరణి అలవడుతుంది.

**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**మకరం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఉత్సాహంగా గడుపుతారు. గృహ ప్రాప్తి.

**మీనం:** వృత్తి వ్యాపారస్తులకు లాభాలుం టాయి. కుటుంబంలో స్వల్ప తగాదాలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:13/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 786725
2nd Prize Rs.7000/- 79188
3rd Prize Rs.3500/-
08235 21864 29792 56577 64132
71508 73695 81570 94585 97279
4th Prize Rs.200/-
1075 1172 1251 1517 1712 6916 6959
8653 8934 9275
5th Prize Rs.100/-
0698 0753 1214 3254 3794 5918 7049
8225 8317 9822
6th Prize Rs.50/-
0001 0826 3113 4196 6020 6940 9098
0082 0907 3193 4204 6114 6947 9214
0193 1037 3285 4442 6132 7115 9305
0221 1219 3294 4523 6198 7562 9340
0283 1227 3305 4552 6289 7856 9425
0286 1228 3449 4635 6394 8010 9514
0322 1351 3506 4726 6417 8033 9672
0336 1503 3681 4821 6554 8040 9823
0344 1693 3800 4844 6737 8140 9877
0364 1843 3818 4845 6795 8275 9926
0413 2819 3826 5204 6827 8492
0448 2858 3893 5564 6890 8562
0475 3019 3920 5650 6904 8900
0508 3025 4046 5942 6908 9037
0818 3097 4097 5980 6931 9056

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 473752
2nd Prize Rs.7000/- 90917
3rd Prize Rs.3500/-
01361 13969 16329 16411 27491
28028 66502 78619 89717 91835
4th Prize Rs.200/-
2241 4378 4395 4427 6741 6862 7944
8117 8953 9496
5th Prize Rs.100/-
0411 0872 0948 2249 3291 3421 3601
5862 6617 7812
6th Prize Rs.50/-
0119 2175 3745 5145 6260 7476 8829
0271 2218 3810 5270 6267 7575 8846
0376 2340 3823 5326 6299 7684 8926
0410 2352 4034 5587 6432 7718 8989
0420 2701 4277 5593 6503 7738 8998
0469 2738 4319 5621 6570 7742 9039
0641 2753 4321 5744 6601 7780 9757
0786 2773 4323 5827 6644 8179 9774
0897 2784 4359 5897 6984 8242 9798
0938 2817 4459 5913 7008 8336 9986
0990 2978 4616 5967 7189 8371
1215 3347 4670 6144 7240 8575
1311 3443 4994 6199 7278 8584
1591 3566 5101 6232 7292 8757
1892 3663 5137 6244 7394 8806

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:13/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 126418
2nd Prize Rs.7000/- 43789
3rd Prize Rs.3500/-
07057 09892 31727 34266 40674
41945 50610 73424 76278 97650
4th Prize Rs.200/-
3369 3659 3817 6837 7287 7379 8813
9371 9579 9809
5th Prize Rs.100/-
0339 1501 1724 1969 2255 4066 4104
4927 8673 9664
6th Prize Rs.50/-
0049 2577 3766 5242 6033 7296 9023
0088 2604 3793 5245 6147 7468 9087
0178 2627 3813 5286 6225 7552 9160
0275 2642 3909 5290 6303 7570 9358
0281 2684 4151 5425 6316 7628 9417
0323 2740 4370 5498 6389 7775 9677
0425 2880 4501 5610 6423 7910 9748
0558 2901 4599 5628 6612 7939 9817
0696 3016 4638 5639 6619 8294 9886
0985 3195 4745 5677 6654 8300 9997
1219 3224 4895 5738 6704 8448
1256 3236 5060 5784 6808 8625
1389 3355 5183 5853 6944 8632
1874 3418 5237 5886 7060 8719
1974 3677 5241 6017 7158 8847

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 536184
2nd Prize Rs.7000/- 21648
3rd Prize Rs.3500/-
12249 18953 22541 46468 47164
65472 69597 71838 78690 93557
4th Prize Rs.200/-
0309 0420 0912 0921 3057 3252 3711
7339 8483 8717
5th Prize Rs.100/-
1271 1554 2692 2848 3971 5239 5672
5739 8036 8565
6th Prize Rs.50/-
0088 1486 2567 4148 6211 7648 8394
0115 1627 2815 4390 6349 7675 8460
0128 1662 2861 4949 6406 7741 8540
0239 1710 3085 4960 6547 7797 8583
0259 1777 3093 5029 6701 7828 8585
0293 1780 3134 5037 6720 8058 8603
0325 1872 3155 5043 6818 8085 8765
0327 1964 3180 5155 6825 8120 8929
0370 2068 3507 5208 6869 8121 9107
0466 2223 3724 5294 6975 8152 9309
0545 2303 3936 5343 7005 8246
0856 2364 3938 5571 7130 8267
1005 2404 3972 5778 7527 8271
1083 2406 4004 5971 7534 8341
1111 2499 4126 6155 7596 8377

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:13/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 887591
2nd Prize Rs.7000/- 41349
3rd Prize Rs.3500/-
00119 07094 07529 17465 18045
29122 44778 52027 68589 79745
4th Prize Rs.200/-
1164 1812 2545 4849 4953 5685 8072
8486 8949 9811
5th Prize Rs.100/-
0050 1084 1633 3764 4026 4699 4824
5665 6947 8341
6th Prize Rs.50/-
0068 2264 3882 5301 6682 8457 9598
0118 2450 3966 5348 7176 8488 9614
0225 2661 3972 5376 7547 8528 9622
0653 2685 4090 5417 7643 8573 9688
0763 2880 4269 5597 7803 8611 9739
0778 2936 4283 5628 7822 8613 9793
0963 2975 4301 5814 7893 8824 9824
1247 3024 4487 5821 7899 8841 9837
1347 3037 4717 5850 7900 8944 9952
1393 3067 4776 6072 8035 8965 9971
1511 3381 4873 6131 8046 8988
1572 3495 4917 6206 8144 9098
1869 3730 5006 6460 8178 9114
2215 3762 5093 6546 8277 9286
2248 3770 5120 6661 8405 9292

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 275639
2nd Prize Rs.7000/- 45630
3rd Prize Rs.3500/-
20012 25684 33234 53642 53991
54845 65664 80344 81671 93652
4th Prize Rs.200/-
0142 0881 1200 1581 1784 4466 4625
5769 6113 9914
5th Prize Rs.100/-
0506 2128 2958 3705 4933 5324 5549
6996 7039 8669
6th Prize Rs.50/-
0294 1707 4348 5296 6782 8150 9293
0353 2121 4448 5316 6979 8206 9402
0443 2454 4519 5534 7027 8255 9542
0460 2567 4580 5550 7041 8267 9557
0521 2697 4607 5649 7185 8403 9702
0744 2953 4738 5657 7229 8483 9766
0882 3059 4881 5661 7426 8509 9852
0910 3305 4919 5711 7428 8815 9898
0957 3472 5015 5748 7510 8934 9929
1243 3798 5072 5752 7722 8991 9989
1246 3948 5082 5850 7739 9001
1320 3950 5109 6404 7768 9009
1339 4110 5163 6535 7932 9016
1497 4157 5187 6565 7965 9088
1557 4230 5268 6651 7968 9263

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:13/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 751406
2nd Prize Rs.7000/- 72428
3rd Prize Rs.3500/-
18074 30730 35670 44489 46124
49059 52036 69394 70765 93642
4th Prize Rs.200/-
0132 0728 3456 5047 5337 7361 7789
8077 8478 9816
5th Prize Rs.100/-
0264 0328 1200 2906 4801 5311 5435
6824 7730 8299
6th Prize Rs.50/-
0098 1279 2818 4104 5362 7499 8649
0119 1311 2820 4147 5381 7563 8798
0161 1415 2932 4211 5464 7676 9071
0284 1472 3086 4465 5728 7736 9350
0311 1689 3198 4476 5851 7805 9428
0318 1837 3257 4485 5895 7914 9527
0388 2084 3320 4500 5958 7951 9662
0461 2143 3329 4699 6295 8173 9827
0571 2248 3362 4734 6438 8223 9882
0682 2296 3387 4781 6596 8310 9912
0815 2379 3410 4874 6699 8357
0969 2408 3507 4923 6971 8387
1105 2503 3838 4997 7132 8390
1206 2716 3869 5081 7197 8501
1229 2784 3952 5279 7413 8542

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 687897
2nd Prize Rs.7000/- 67483
3rd Prize Rs.3500/-
01628 07399 52004 52125 57419
65081 65968 67205 84155 84822
4th Prize Rs.200/-
2525 4615 5195 5366 6466 6721 7684
8282 8516 9515
5th Prize Rs.100/-
0375 1618 1657 1860 5544 6163 7031
7333 8203 8599
6th Prize Rs.50/-
0086 1257 2411 3845 5347 6760 8714
0279 1338 2460 3867 5524 6840 8743
0394 1436 2468 4185 5549 6884 8843
0528 1465 2512 4202 5851 7082 9263
0552 1579 2526 4417 5949 7477 9307
0833 1729 2664 4430 5980 7536 9336
0881 1792 2706 4466 5997 7650 9339
0952 1837 2791 4556 6335 7678 9417
1009 1878 2827 4770 6348 8081 9604
1055 1885 2953 4845 6384 8216 9657
1061 1955 3008 4955 6597 8320
1086 1993 3100 5226 6681 8399
1124 2052 3109 5257 6711 8473
1193 2080 3257 5276 6717 8564
1255 2221 3714 5314 6723 8582

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:13/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 135675
2nd Prize Rs.7000/- 24476
3rd Prize Rs.3500/-
35793 37067 40017 72772 75541
79335 82132 91561 94004 95628
4th Prize Rs.200/-
2367 3855 4549 4988 6671 6970 8489
8609 8989 9989
5th Prize Rs.100/-
2432 3373 3910 3969 4857 5816 6074
7208 8094 8451
6th Prize Rs.50/-
0003 1769 2570 4523 5794 6963 8718
0299 1776 2604 4535 5871 6991 8779
0399 1923 2707 4594 5893 7005 8849
0441 1928 2792 4732 6436 7298 8935
0712 1933 3005 4813 6667 7507 9074
0715 1998 3147 4833 6685 7564 9078
0937 2046 3153 4893 6693 8081 9196
1129 2047 3156 4974 6706 8167 9460
1178 2058 3255 5164 6719 8196 9571
1454 2077 3259 5231 6724 8240 9714
1528 2101 3529 5315 6738 8345
1597 2113 3584 5464 6780 8349
1607 2536 4266 5551 6827 8524
1716 2543 4457 5636 6866 8579
1745 2551 4499 5710 6909 8622

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 847720
2nd Prize Rs.7000/- 37632
3rd Prize Rs.3500/-
03291 06228 36888 42966 67801
77323 82948 83096 92706 99461
4th Prize Rs.200/-
0201 0441 1150 1298 7145 7312 8236
8416 9451 9837
5th Prize Rs.100/-
1346 2254 2412 3045 5530 5638 6037
6348 8539 8918
6th Prize Rs.50/-
0001 1738 3158 4622 5896 7389 8785
0067 1771 3349 4739 5966 7419 8920
0082 1804 3392 4803 5998 7479 8993
0212 1901 3403 4941 6250 7598 9232
0307 1948 3428 5063 6276 7630 9368
0386 2025 3511 5228 6302 7686 9539
0588 2079 3544 5283 6354 7867 9546
0664 2171 3615 5374 6545 7883 9864
0831 2178 4113 5409 6758 8002 9929
1034 2384 4220 5534 6765 8149 9938
1154 2444 4222 5575 6874 8186
1262 2564 4251 5757 6994 8361
1500 2694 4359 5804 7103 8454
1516 2777 4509 5885 7223 8608
1593 2990 4605 5889 7280 8654

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:13/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 527333
2nd Prize Rs.7000/- 62674
3rd Prize Rs.3500/-
16205 16706 27640 38831 49407
62131 73324 73914 84544 95438
4th Prize Rs.200/-
0294 1615 2675 2905 5870 6245 7042
7986 8669 8803
5th Prize Rs.100/-
0392 1143 1745 3349 6926 7382 7780
8832 9217 9992
6th Prize Rs.50/-
0091 1751 3320 4616 6425 7921 9010
0208 2062 3574 4713 6588 8079 9100
0249 2104 3626 4722 6738 8115 9231
0305 2164 3721 4791 6916 8122 9324
0379 2247 3909 4796 6936 8355 9405
0433 2320 3952 5004 7121 8356 9700
0768 2356 3984 5198 7167 8391 9727
0943 2465 4169 5245 7168 8437 9845
1165 2547 4261 5386 7280 8563 9862
1341 2751 4433 5449 7305 8605 9909
1411 2790 4436 5485 7326 8649
1466 2807 4441 5497 7369 8713
1539 2943 4504 5890 7565 8858
1547 3133 4595 6296 7657 8915
1558 3263 4606 6403 7696 8941

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 315140
2nd Prize Rs.7000/- 48845
3rd Prize Rs.3500/-
15604 26380 26819 37379 48514
59775 61416 72211 83924 94266
4th Prize Rs.200/-
0719 1077 1526 3521 4305 4336 5351
6552 6970 9622
5th Prize Rs.100/-
0105 0620 0784 1460 1706 4249 5583
8015 8848 9621
6th Prize Rs.50/-
0013 1220 2890 4208 5732 7646 9067
0027 1306 2919 4335 5816 7942 9238
0089 1355 3038 4496 5888 8067 9259
0106 1581 3102 4574 5926 8105 9297
0140 1682 3186 4714 5948 8154 9358
0160 1770 3232 4861 6008 8462 9464
0169 1794 3332 4935 6066 8532 9492
0233 1882 3466 5099 6268 8588 9511
0245 1965 3478 5115 6325 8736 9709
0347 1978 3535 5139 6413 8764 9757
0489 1982 3571 5188 6570 8787
1041 1987 3576 5189 6653 8911
1049 2128 3705 5191 6667 8929
1158 2451 3749 5348 7068 8949
1208 2833 3843 5504 7087 9041

## దేశంలోనే అత్యధికంగా పెట్టుబడులను

# ఆకర్షిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్



మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ

**సచివాలయం, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామికంగా, ఆర్థికంగా మంచి పురోగతిని సాధిస్తున్నదని రాష్ట్రం సమాచార, పౌర సంబంధాలు, బిసి సంక్షేమం, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పటిష్టమైన పలు ప్రణాళికల వల్లే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సోమవారం వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ గత మూడున్నరేళ్లలో జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో సాధించిన అభివృద్ధి, సంక్షేమం ప్రగతిని వివరించారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఇప్పటివరకు దాదాపు రూ.1.92 లక్షల కోట్లు పైనే సంక్షేమాన్ని అందించడం జరిగిందని ఆయన తెలిపారు.

**దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎపి ఆర్థిక వ్యవస్థ**

2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జిఎస్‌డిపి 11.43 శాతంగా నమోదై దేశంలోనే అత్యంగ వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఎపి గుర్తింపు పొందడం ఇందుకు నిదర్శనం అన్నారు. జాతీయ స్థాయిలో జిడిపి 8.7 శాతం నమోదు అవ్వగా రాష్ట్ర జిఎస్‌డిపి కేంద్ర జిడిపి కంటే 2.73 శాతం అదనంగా నమోదు అయినట్లు ఆయన తెలిపారు. కోవిడ్-19 సమయంలో భాతర దేశ వృద్ధి రేటు -6.60 శాతం నమోదైన సందర్భంలో కూడా రాష్ట్రంలో 0.08 శాతం వృద్ధి రేటు నమోదు అయినట్లు తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం దేశ తలసరి ఆదాయం కంటే 38.5 శాతం ఎక్కువగా సాధించడమే కాకుండా దేశంలోనే రాష్ట్రం ఆరవ స్థానంలో నిలిచిందన్నారు. అయితే గత ప్రభుత్వ పాలనలో 2018-19 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డీపీ కేవలం 5.36 శాతంగా మాత్రమే నమోదు అయిన విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.

**దేశంలోనే అత్యధిక పెట్టుబడులను ఆకర్షిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్**

దేశంలోనే అత్యధిక స్థాయిలో పెట్టుబడులను ఆకర్షిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మంత్రి తెలిపారు. గత నాలుగేళ్ల నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎపి అగ్రగామిగా నిలిచిందన్నారు.

డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ నివేదిక ప్రకారం 2022 జూలై చివరి నాటికి దేశ వ్యాప్తంగా రూ.1,71,285 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అందులో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలతో పోటీపడి రూ.40,361 కోట్ల మేర పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. అదే విధంగా వచ్చే నెల మార్చిలో విశాఖ వేదికగా గ్లోబల్ ఇన్వెస్టెమెంట్ సమ్మిట్‌లో రాష్ట్రానికి అన్ని రంగాల్లో ఇంకా పెట్టుబడులు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.



విశ్వనాథ్ చిత్రపటానికి నివాళిని ఘటిస్తున్న మండలి తదితరులు

## సంప్రదాయక విలువలను వివరించిన ఘనత కళాతపస్విదే

### డాక్టర్ మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన సంప్రదాయక విలువలను సగటు ప్రేక్షకునికి వివరించిన ఘనత కళాతపస్వి డాక్టర్ కె.విశ్వనాథ్‌కే దక్కుతుందని ఎపి అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు డాక్టర్‌మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేసారు. ఆయన చిత్రాల్లో సామాజిక స్పృహ ,చైతన్యం కన్పించేవన్నారు. ఆయనలేని లోటు తీర్చలేనిదన్నారు. విజయవాడ నగరంలో అభిరుచి సాహిత్య,సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కళా తపస్వి,దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత కె.విశ్వనాథ్ సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ సభలో మండలి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విశ్వనాథ్ కళాసేవా దృక్పథాన్ని సన్నుతించారు. నటునిగా విశ్వనాథ్ అత్యంత ప్రతిభావంతమైన నటనతో ప్రేక్షకులను ఆలరించారన్నారు. ఆయన చిత్రాల్లో ఎక్కువగా పల్లె వాతావరణంలోని మానవీయ సంబంధాలను చూపించేవారన్నారు. ఆయన ప్రతి చిత్రం ఒక కళాఖండమన్నారు. ఆయన మరణంతో తెలుగు చలనచిత్ర రంగంలో ఒక శకం ముగిసిందన్నారు. నిజానికి దగ్గరగా విలువలతో కూడిన సినిమాలకు విశ్వనాథ్ ప్రేరణనన్నారు. మంచి కథాంశంతో ఎటువంటి చిత్రం తీసినా అది విజయవంతమవుతుందని నేటి తరం ఆయన గమనించి తెలుసుకోవాలన్నారు. సంస్థ గౌరవాధ్యక్షుడు ఎంసీదాస్‌తో పాటు పలువురు వక్తలు ఈ సభలో మాట్లాడారు. సభా ప్రారంభంలో అతిధులు విశ్వనాథ్ చిత్రానికి పూలమాలలు వేసి నివాళిని అర్పించి దీపాంజలి ఘటించారు.

## వృద్ధులు,దివ్యాంగులకు మరింత సదుపాయం

### నేడు వారంరోజుల దర్శన కోటా విడుదల

**తిరుమల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తుల్లో ప్రత్యేక దర్శనాల కోటాక్రింద వృద్ధులు, దివ్యాంగులకు మరిన్ని సదుపాయాలను తిరుమల తిరుపతి దేవస్థానం కల్పిస్తోంది. ఇందుకోసం ఆలయానికి దక్షిణమాఢవీధిలో ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటుచేశారు. ఈ గ్యాలరీల్లో వేచి ఉండే భక్తులకు సాఫీగా, సంతృప్తికరంగా ఎక్కడా ఎలాంటి తోపులాటలేకుండా స్వామివారి దర్శనం చేయించుకునే వెసలుబాటు కల్పిస్తున్నారు. ఈ టోకెన్లను ప్రతి నెలా ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. రోజుకు వెయ్యిమంది ఈ ప్రత్యేక దర్శన కోటాను విడుదలచేస్తున్నారు. ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు, పలురకాల దీర్ఘకాలిక వ్యాధులతోబాధపడుతున్న వారు అందుకుని ఆయ రోజుల్లో తిరుమలకు వస్తే ఆలయానికి సమీపంలోని గ్యాలరీల్లో వేచిఉండవచ్చు. ఇక్కడ వారికి పాలు,కాఫీ, అల్పాహారం, అన్నప్రసాదాలు అందిస్తారు. ఈనెల 22నుంచి 28వతేదీ వరకు ఈ ప్రత్యేక దర్శనాల కోటా టోకెన్లును మంగళవారం ఉదయం 9గంటలకు టిటిడి విడుదల చేస్తోంది.

## నిత్యకళ్యాణం పచ్చతోరణం శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవం

### ఊరంతా విద్యుత్ అలంకరణలు, మామిడి తోరణాలు




**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతిష్టాత్మకంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించుటకు ప్రణాళికలు రూపొందించారు. రెండు నెలల పాటు ఏర్పాట్లు చేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆహ్వానాలు అందించారు. ఇక ఉభయదారులకు ఎనలేని ప్రాధాన్యత కల్పించి ఆహ్వానాలు అందించారు. సోమవారం శివయ్యకు అత్యంత ప్రాధానమైనది. ఈ నేపథ్యంలో ఉదయం నుంచి ఆలయానికి భక్తులు పోటేత్తారు. సాయంత్రం అంగరంగ వైభవంగా శ్రీకారం చుట్టారు.

**ఊరంతా సంబరాలు:**

శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఊరంతా సంబరాలు చోటు చేసుకున్నాయి. సోమవారం బిక్షాల గాలిగోపురం, దక్షిణ గోపురం, రెండవ గేటు వద్ద పూలతో 'శివరాత్రి బ్రహ్మోత్సవాలు' రూపకల్పన చేసారు. ఇక పట్టణంలోని నాలుగు మాడావీధులతో పాటు తేరువీధి, నెహ్రూవీధి, నగరివీధి, బజారువీధి, బాబూ అగ్రహారంలో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసి పండగ వాతావరణం కల్పించారు. విద్యుత్ దీపాల తోరణాలతో పట్టణం దేదీప్యమానంగా వెలిగిపోతుంది. ముఖ్యంగా సన్నిధివీధిలో ఏర్పాటుచేసిన తోరణాల పందిళ్లు చూపరులను ఇట్టే ఆకట్టుకుటుంది. స్వర్ణముఖినదిపై నిర్మించిన మూడు వంతెనలపై లైటింగ్, భక్తకన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన పార్వతి పరమేశ్వరుల విగ్రహాలు సుమారు 15కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలకు దర్శనమిస్తూ ఆకట్టుకుంటుంది. ఇక నంది సర్కిల్ ప్రత్యేకాకర్షణగా ఉంది.

**ఆకట్టుకుంటున్న విద్యుత్ తోరణాలు:**

దక్షిణకైలాసంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబై భక్తకన్నప్ప ధ్వజారోహణంతో శ్రీకారం చుట్టారు. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా తెప్పించిన బెంగళూరు పూలతో చేసిన అలంకరణలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. స్వామివారి గర్భాలయం, దక్షిణా మూర్తి వద్ద అలంకరణ, ఆలయప్రధాన ద్వారం వద్ద ఉన్న ధ్వజస్తంభానికి పూలసొబగులు ఆకట్టుకోగా, నాలుగుమాడావీధుల్లో అరటితోరణాలతో చక్కగా ముస్తాబుచేశారు. ఇక భక్తకన్నప్ప కొండ, నాలుగు మాడవీధుల్లో ఉన్న చలువ పందిళ్ళు, నవయుగ రాజగోపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఓంకారనాథ జెండాలు రెపరెపలాడుతూ శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు, పట్టణ ప్రజలకు ఆధ్యాత్మిక భావన పెంపొందిస్తున్నాయి.

## ఎస్‌ఆర్‌ఎం అంకుర సంస్థల రూపకల్పనపై సమీక్ష



**మంగళగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో సోమవారం అంకుర సంస్థల రూపకల్పనపై నిపుణులతో కూడిన స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా కమిటీ చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపి ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో అనిల్ తెంటు కీలకవిషాయాలపై పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అంకుర సంస్థల ఏర్పాటుకు అవసరమైన అంశాలు, టెక్నాలజీ వినిమయంపై మాట్లాడారు. అంకుర సంస్థల ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి ఎటువంటి ప్రణాళికలు తయారు చేయాలో చర్చించారు.

ఎపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ హెచ్ ల్యాబ్ రిసెర్చ్ సెంటర్ సీఈవో డాక్టర్ ఉదయన్ భక్షి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెంటర్ ఫర్ ఫోర్ధ్ ఇండస్ట్రీయల్ రివల్యూషన్ హెచ్ పురుషోత్తమ్ కౌశిక్, సిఐఐ నార్త్ ఇండియా చైర్మన్ డాక్టర్ దినేష్ దువా, ఐఐటి కాన్పూర్ ప్రొఫెసర్ యతీంద్రనాథ్ సింగ్, ప్రొఫెసర్ దీపక్ పండిత్ (బిఎంఎల్ వర్సిటీ) తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సరైన టెక్నాలజీతో నూతన అంకుర సంస్థల ఏరాప్టుకు కృషిచేయాలని నిర్ణయించారు.

## శిల్పకళలో నైపుణ్యం ఉంటే మార్కెట్లో డిమాండ్

### శిల్పకళాప్రదర్శన, అమ్మకాలు ప్రారంభోత్సవంలో టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, ఫిబ్రవరి 13ప్రభాతవార్త ప్రతినిధి:** శిల్పకళలో నైపుణ్యం సంపాదించినవారికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, శిల్పకళాశాలలో కళంకారీ కోర్సుల్లో చేరే విద్యార్థులకు ప్రవేశ సమయంలో లక్షరూపాయలు డిపాజిట్ చేయడానికి చర్యలు తీసుకుంటామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. విద్యార్థులు శిల్పకళలో ప్రావీణ్యం సాధించి ,శిల్పకళను బ్రతికించాలని ఉద్బోధించారు. సోమవారం తిరుపతి అలిపిరి వద్ద ఉన్న ఎస్వీ శిల్పకళాశాలలో మూడురోజులు జరిగే శిల్పకళా ప్రదర్శన, అమ్మకాలను ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న శిల్పకళ సాంప్రదాయ సంగీత, నృత్యకళలను పోషించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం కృషి చేస్తోందని అన్నారు.

## నేడు భక్తజన వల్లభుని ధ్వజారోహణం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** మహాశివరాత్రి బ్రహోత్సవాల్లో మొదటి పూజలు శివయ్య భక్తుడు తిన్నడికి ఇస్తారు. ఇది అది నుంచి వస్తున్న ఆచారం. అప్పటితోనే శివరాత్రి బ్రహోత్సవాలకు అంకురార్పణ గావిస్తారు. ఇక్కడి ఆలయంలో వెలసిన స్వయంభువుకు రెండోరోజు పూజలు నిర్వహిస్తారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా ఒకేధ్వజ స్తంభం ఉండటం అనవాయితీ. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆలయప్రధాన ద్వారం వద్ద సుమారు 40 అడుగుల ఎత్తుగల రాతిస్తంభం, దానిపక్కనే గురుదక్షిణామూర్తికి బంగారు ధ్వజస్థంభం, ఆలయంలోపల ప్రవేశించిన తరువాత మరో బంగారు తాపటం ధ్వజస్తంభం కనబడుతుంది. శ్రీకృష్ణదేవరాయులు విజయయాత్ర నిర్వహిస్తు ఇక్కడికి వచ్చినపుడు తన విజయ చిహ్నంగా ఆలయంలో ఏదైనా నిర్మాణం చేపట్టాలని ఇక్కడినిర్వాహాకులను కోరగా అప్పటికే ఆలయ నిర్మాణం పూర్తిఅయ్యింది. మరి ఆయన విజయ యాత్రకు సూచకంగా ఇక్కడ సుమారు 40 అడుగుల ఎత్తుగల ఏకశిల రాతి స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో పైభాగాన నంది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దీన్ని చుట్టూ పెన్సింగ్ వేశారు. కాగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దానికి బంగారుతొడుగు తయారు చేయించి కొత్త అందాలను కల్పించారు. దాంతో ఉత్తరం చూస్తున్న ఏకశిలా విగ్రహంపై నందిని చూడాలనుకునే భక్తులు కోట మండపం వద్దకు వెళ్ళి నందిని దర్శించుకొని దండం పెట్టడం జరుగుతోంది. ఈ విజయస్థంభం వద్దే గతంలో మహిళా భక్తులు నేతి దీపాలు వెలిగించే వారు.

**ఇక్కడిస్వామికి నవగ్రహాకవచం ప్రత్యేకార్షణ**

శ్రీకాళహస్తీశ్వరునికి నవగ్రహాకవచం ప్రత్యేకార్షణ. సాధారణంగా ఏ శివాలయంలో అయినా విగ్రహానికి అభిషేకాలు, పూజలుచేయటం ఆచారం. కాని శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఇందుకు భిన్నంగా ఉంటాయి. ఇక్కడి మూలవిరాట్టును తాకరు. శంఖంతోనే అభిషేకాలు నిర్వహిస్తారు. పూజలు, హారతులు కేవలం మూలవిరాట్టుకు అలంకరించి నవగ్రహ కవచానికే అందిస్తారు. మహాశివరాత్రి బ్రహోత్సవాల్లో మూలవిరాట్టుకు భక్తులు అభిషేకాలు నిర్వహించరు. 13 రోజులపాటు దేవస్థానమే ఉభయదారులుగా పూజలు జరుపుతుంది. ఇక ఇక్కడి ధ్వజస్తంభంలోకూడా నాలుగువైపులా పంచ మూర్తులను చిత్రించటం గమనించదగ్గ విషయం. అలాగే ధ్వజారోహణం సందర్భంగా కూడా పంచమూర్తుల కలశాలను నాలుగుదిక్కులా ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తారు. ఈ ధ్వజస్థంభానికి బంగారు తాపడంను మాజీ చిత్తూరు శాసనసభ్యురాలు జరిపించారు.

**ధ్వజారోహణానికి ప్రత్యేక ఆకర్షణ భక్తుల మొక్కుల చీరలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహోత్సవాల్లోస్వామి ధ్వజారోహణలో ప్రత్యేకం భక్తులు సమర్పించిన చీరలను ధ్వజస్తభంపై అధిరోహించటం. అయితే ఇక్కడ మొక్కులు మొక్కుకున్నవారికి తప్పక భక్తజన వలభుడు తీరుస్తాడని ప్రతీతి. దాంతో ఏడాదికి ఆ ఏడాది భక్తులు సమర్పిస్తున్న చీరల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.

## రాష్ట్రంలో తొలిసారి కాకినాడలో 'తల్లిపాల నిధి'

### నవజాత శిశువులకు ఎంతో మేలు : కలెక్టర్ కృతికా శుక్లా



**కాకినాడ,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తొలిసారిగా కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో తల్లిపాల నిధిని ఏర్పాటును ప్రారంభించుకోవడం చాలా సంతోషమని, ఈ తల్లిపాల నిధి ద్వారా నవజాత శిశువులు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పిల్లల వార్డులో ఏర్పాటు చేసిన తల్లిపాల నిధిని కలెక్టర్ కృతికా శుక్లా, ధరిత్రి, సుషేనా ఫౌండేషన్ల ప్రతినిధులు, జీజీహెచ్ వైద్య అధికారులతో కలిసి సోమవారం ఉదయం ప్రారంభించారు. తొలుత వైద్యులను, ఇంజక్షన్‌లను చూసి భయపడే చిన్నారులకు వారిలోని భయాన్ని తొలగించే నిమిత్తం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్, ఇతర స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో లక్ష రూపాయలతో వార్డుల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించడంతో పాటు, చక్కని వాల్ పైయింటింగ్స్‌ను కలెక్టర్ కృతికా శుక్లా, రెడ్ క్రాస్, స్వచ్ఛంద ప్రతినిధులతో కలిసి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాత్రి లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్ (సీఎల్‌ఎంసీ)ను సుషేనా, ఎన్.సీ.సీ, ఇతర స్వచ్ఛంద సంస్థలతో పాటు, సీఎస్‌ఆర్ నిధులు రూ.50 లక్షలతో తల్లిపాల నిధిని కాకినాడ జీజీహెచ్‌లో ప్రారంబించడం జరిగిందన్నారు. తొమ్మిది నెలల క్రితం ధాత్రి, సుషేనా ఫౌండేషన్ల ప్రతినిధులతో ఎంవోయూ చేసుకోవడం జరిగిందన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శిశువుకి మంచి ఆరోగ్యం, వ్యాధి నిరోదక శక్తిని ఇస్తుందన్నారు. ఇప్పటి వరకు వివిధకారణాల వలన తల్లిపాలు లేని ఎన్‌ఐసీయూ లలో చికిత్సపొందే శిశువులకు డబ్బాపాలు పట్టించేవారమని, ఇటువంటి సమస్యలు అధిగమించేందుకు ఈ తల్లిపాల నిధి ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన తల్లిపాల నిధి ద్వారా ఆరోగ్యవంతమైన తల్లుల నుండి పాలు సేకరించడం జరుగుతుందన్నారు. తల్లుల నుండి సేకరించిన పాలను ల్యాబ్‌కు పంపించి పరీక్షలు జరిపిన తర్వాతే శిశువులు అందివ్వడం జరుగుతుందన్నారు. తల్లిపాల నిధి ఏర్పాటుకు కృషి చేసిన జీజీహెచ్ వైద్య బృందాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ధాత్రి, సుషేనా ఫౌండేషన్ ప్రతినిధులను కలెక్టర్ కృతికా శుక్లా సత్కరించారు. అనంతరం అనాథలకు, జీజీహెచ్‌లో పేదలకు బట్టలు అందించే నిమిత్తం కాకినాడ ఐఎంఐ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బట్టల సేకరణ బాక్స్‌ను కలెక్టర్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో సుషేనా ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దుర్గాప్రసాద్, ధాత్రి ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ సంతోష్‌కుమార్, పద్మశ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ శాంతిప్రభ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.హేమలతాదేవి, రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహారావు, రెడ్‌క్రాస్ చైర్మన్ వైడీ.రామారావు, ఆర్‌ఎంవో డాక్టర్ అనిత, జీజీహెచ్ పిల్లల వార్డు విబాగ అధిపతులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## భక్త కన్నప్ప ధ్వజారోహణంతో శివయ్య బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్త కన్నప్పను ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తూ పూజలందుకున్న దివ్య క్షేత్రం శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు సోమవారం భక్తుడు కన్నప్ప ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఏర్పాట్లకు సంబంధించి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ కార్యనిర్వహాణాధికారి వికె సాగర్‌బాబు గతంలో కన్నా భిన్నంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను సుమారు రూ.4కోట్ల బడ్జెట్‌ను అనుమతించినట్లు ఇఒ తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లును చేపట్టినట్లు తెలిపారు. బడ్జెట్ లోపల భక్తుల మనోభావాలకు అనుగుణంగా మహాశివరాత్రి రోజు భక్తులకు సుదర్శనంతో సంతృప్తి పరచుటకు చర్యలు తీసుకుంటామని వివరించారు. దేవాదాయశాఖ కమిషనర్ అనుమతించిన బడ్జెట్‌తోనే గతంలో ఎన్నడూ నిర్వహించని రీతిలో ఉత్సవాలు నిర్వహించుటకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా బ్రహ్మోత్సవాలు అంటే పది రోజుల పాటు నిర్వహించటం జరుగుతోందని అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో 13రోజుల పాటు నిర్వహించటం సంప్రదాయమని వివరించారు. మొదటి ఉత్సవాన్ని భక్తజన వల్లభుడు భోళాశంకరుడు వాయులింగేశ్వరుడు 'భక్త కన్నప్ప' ధ్వజారోహణానికి ఇవ్వటం గమనించదగ్గ విషయం అన్నారు. స్థానిక నాయకులు, భక్తుల సూచనల మేరకు ఏర్పాట్లు చేసామన్నారు. గత ఏడాది రెండులక్షలమంది భక్తులువచ్చినట్లు అంచనా కట్టారని ఈ ఏడాది మూడు లక్షల మంది వస్తారని అంచనా వేసి ఈ మేరకు ఏర్పాట్లు చేసామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి.

**యాత్రికులకు బస సదుపాయం, ఉచిత భోజన సదుపాయం:**

ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఐదువేల మంది భక్తులకు అన్నదానంలో అవకాశం కల్పించుటకు చర్యలు తీసుకున్నామని శివరాత్రి జనజాగరణ రోజు పదివేల మందికి అన్నదానం నిర్వహించుటకు పాలకుల సూచనలతో ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చే యాత్రికులకు బస సదుపాయం కల్పించామన్నారు. వారికి కనీస సదుపాయాలు చేపట్టామన్నారు. తాత్కాలిక స్నానఘట్టాలను సువర్ణముఖి నదిలో ఏర్పాటు చేసామన్నారు. మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ఏడాది ఉత్సవాల్ని ఎలాంటి వివాదాలు, విమర్శలకు అవకాశం లేకుండా నిర్వహించుటకు అందరు సహాకరించాలన్నారు.

**కన్నుల పండువగా భక్త కన్నప్ప ధ్వజారోహణం:**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. మొదటి పూజలు భోళాశంకరుడు తన భక్తుడు తిన్నడు అనే భక్తకన్నప్పకు ప్రసాదించారు. ఈ నేపథ్యంలో సాయంత్రం భక్తకన్నప్ప కొండపై శాస్త్రోక్తంగా పూజలుజరిపి ధ్వజారోహణ కార్యక్రమాల్ని జరిపారు. భక్తకన్నప్ప విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసి కొండపైకి తీసుకెళ్లారు. అక్కడి ఆలయం వద్ద ప్రతిష్టించి ఆలయప్రధానార్చకులు డాక్టర్ ఎస్‌ఎంకె స్వామినాధన్ గురుకుల్ కలశస్థాపన చేయగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు వేదమంత్రాల్ని పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. అనంతరం కొత్తగా ఏర్పాటు చేసిన పంచలోహ కవచంతో అలంకరించిన ధ్వజస్థంభంపై వస్త్రాన్ని అధిరోహించారు. ఈ కార్యక్రమాల్లో హర హర మహాదేవ శంభోశంకరా అంటూ నినాదాలు చేస్తూ ధ్వజారోహణ జరిపారు. ఈ పూజలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. అనంతరం భక్తకన్నప్పను పట్టణంలో ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యులు వైకాపా నాయకులు ఇఒ వికె సాగర్‌బాబు, డెప్యూటీ ఇఒ ఎన్‌ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒలు సతీష్‌మాలిక్, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, ప్రోటోకాల్ ఇన్‌చార్జి నాగభూషణం, ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ సుదర్శనం తదితరులు హాజరయ్యారు. మంగళ వారం ఉదయం ఆలయంలో శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణ జరుగుతుందని అధికారులు తెలిపారు.

## విదేశీ వైద్యుల పర్యవేక్షణలో నందమూరి తారకరత్న

**కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** సినీ నటుడు నందమూరి తారకరత్నకు విదేశీ వైద్యుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందిస్తున్నారు. బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రిలోనే తారకరత్నకు విదేశాలనుంచి వచ్చిన వైద్య నిపుణులు దగ్గరుండి వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు తెలిసింది. కాగా తారకరత్నకు మెరుగైన వైద్యం కోసం విదేశాలకు తరలిస్తారనే పుకార్లు సైతం చెలరేగాయి. అయితే విదేశాల నుంచే వైద్య బృందాన్ని తారకరత్నకు చికిత్స అందించేనిమిత్తం బెంగళూరుకు రప్పించినట్లు సమాచారం. న్యూరాలజీకి సంబంధించి వైద్య నిపుణులు చికిత్స చేస్తున్నారని తెలిసింది. ఇటీవలి కాలంలో తారకరత్న ఆరోగ్యంపై నారాయణ హృదయాలయ ఆస్పత్రి నుంచి ఎలాంటి హెల్త్ బులెటిన్ అందకపోవడంతో నందమూరి అభిమానులు కొంత ఆందోళనకు గురయ్యారు. అయితే తారకరత్న ప్రస్తుతం బెంగళూరులోనే చికిత్స పొందుతున్నారని ఆయన ఆరోగ్య స్థితిపై మరో రెండు మూడు రోజుల్లో నారాయణ హృదయాలయ వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేస్తారని సమాచారం. కాగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభం సందర్భంగా గతనెల 27వతేది నందమూరి తారకరత్న పాదయాత్రలో తీవ్ర గుండెపోటుకు గురైన విషయం విదితమే. తారకరత్నను బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రికి తరలించిన విషయం విదితమే.

వార్త

మన అదృష్ట, దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు.

-సర్.డబ్ల్యు.ర్యాలీ

# పేదరికంపై ఇదేనా పోరాటం?

ధనిక, పేదల మధ్య వ్యత్యాసంతగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎంతోకృషి చేస్తున్నామని, అందుకోసం లక్షలాది కోట్లు వెచ్చిస్తున్నట్లు పాలకపెద్దలు పదేపదే చెబుతున్నారు. రాజ్యాంగం రూపకర్తలు కూడా ఆ కోణంలోనే రాజ్యాంగాన్ని మనకు అందించారు. పాలకులు చెప్తున్నట్లుగా పేద ప్రజల అభ్యున్నతికి, సంక్షేమానికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు, ఖర్చుపెడుతూనే ఉన్నారు. అయినా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశపు మొత్తం సంపదలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం గుప్పెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ అంతరాయం అంతకంతకు పెరుగుతున్నది. భారతదేశానికి సంబంధించినంతవరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల సంఖ్యలో కొంత మార్పుకన్పిస్తున్నా వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న పథకాల స్థాయిలో పేదల సంఖ్య తగ్గడం లేదనే చెప్పొచ్చు.పేదరికం నిర్మూలన విషయంలో చైనా, ఇండోనేషియా, వియత్నాం తదితర దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడిపోయింది. భారత్ చెప్పుకోదగ్గ ప్రగతిని పేదరిక నిర్మూలనలో సాధించలేదని ఆర్థిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. ప్రభుత్వం గతంలో వెల్లడించిన లెక్కల ప్రకారమే పరిశీలించినా ఈ విషయం స్పష్టమవుతున్నది. 1990లో భారత్‌లో పేదలసంఖ్య 33.8 కోట్లు ఉండగా అది 2013 నాటికి 21.18 కోట్లకు తగ్గింది. అంటే 23ఏళ్లలో కొన్ని లక్షల కోట్లు వెచ్చించిన తర్వాత పేదల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన పిదప 12కోట్లు మాత్రమే తగ్గించగలిగారు. ఇదే సమయంలో పొరుగునున్న చైనాలో నిరుపేదల సంఖ్య 75.6 కోట్ల నుండి రెండున్నర కోట్లకు తగ్గిపోయింది. బ్రెజిల్, ఇండోనేషియా తదితర దేశాల్లో కూడా పేదల సంఖ్య అత్యంత గణనీయంగా తగ్గిపోతున్నది. ప్రపంచం మొత్తం పేదల్లో 30శాతంపైగా భారత్‌లోనే ఉన్నారని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.భారత్, ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్‌గా ఈ పేదరికం తయారవుతున్నది. పేదరికంతోపాటు అసమానత ఆందోళన కలిగించే అంశం. అమెరికా, ఐరోపా, లాటిన్ అమెరికా, ఆసియా దేశాలన్నింటిలోనూ అసమానతలు పెరుగుతున్నట్లు నివేదికల ద్వారా బయటపడుతున్నది. పారిశ్రామిక ఉత్పత్తిరంగంలో చైనా సాధించిన ప్రగతి నుంచే అనేక పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా అతికొద్దిమంది సంపన్నుల్లో అత్యధిక పేదలతో భారత్ తీవ్ర అసమానతల దేశంగా నిలుస్తున్నదని ఇటీవల విడుదల అవుతున్న నివేదిక స్పష్టం చేస్తున్నది. 1980 నుంచి భారత్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు ఈ పరిస్థితికి కారణమనే విమర్శలను తోసిపుచ్చలేం. 1980తో పోలిస్తే భారత్‌లో ప్రైవేట్ వ్యక్తుల సంపద రెట్టింపు అయింది. పేదప్రజల సంపద మాత్రం నానాటికి దిగజారిపోయింది. అలాగే ఇటీవల కాలంలో చైనాలోనూ ప్రైవేట్ వ్యక్తుల సంపద అత్యధికంగా పెరిగింది. దానిని నియంత్రించేందుకు డ్రాగన్ ప్రభుత్వం అవినీతిపై వ్యాపార గుత్తాధిపత్యంపై పోరును ప్రకటించింది. భారత్‌లోనూ 1980లో 290 శాతం ఉన్న ప్రైవేట్‌వ్యక్తుల సంపద 2020 నాటికి 560శాతానికి పెరిగింది. కొవిడ్ కారణంగా ఈ అసమానతలు మరింతపెరిగిపోయాయి.కొవిడ్ మహమ్మారి సృష్టించిన బీభత్సంలో కోట్లాదిమంది జీవనోపాధి కోల్పోయి ఆదాయం లేక అర్థాకలితో అల్లాడిపోతుంటే మరొకపక్క కొందరు సంపన్నులు రోజు వెయ్యికోట్లు ఆదాయం సమకూర్చుకున్నారంటే పరిస్థితి ఎలాఉందో అర్థంచేసుకోవచ్చు. భారత్ ఇప్పటికైనా పేదరిక నిర్మూలనలో పటిష్టమైన విధానానికి శ్రీకారం చుట్టాలి. వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉపాధికల్పన, అన్నింటికంటే ముఖ్యంగా మౌలికవసతులతోపాటు మానవ వనరుల అభివృద్ధికి కృషిజరగాలి.అందరికి ముఖ్యంగాగ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించినట్లు అయితే పేదరికం, ఆదాయ అసమానతలు కొంతమేరకైనా తగ్గించవచ్చు. భారత్‌లో నేటికి 60 శాతం మందికిపైగా వ్యవసాయమే జీవనాధారం కల్పిస్తున్నది. ఈ రంగం అనుబంధ వృత్తి వ్యాపారాల్లోనూ, ఉద్యోగాల్లోనూ పెద్దసంఖ్యలో అందించగలదు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు, లాభసాటిగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పాలకులుచెబుతున్నా ఆచరణలో కన్పించడంలేదు. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తామని కేంద్రం ప్రకటించినా గడువు దాటిపోయినారెట్టింపు సంగతి దేవుడెరుగు నష్టాలు పెరిగిపోయాయి. ఎన్ని సబ్సిడీలు ఇచ్చినా, మరెన్ని పథకాలు చేపట్టినా రైతులకు గిట్టుబాటుధర అనేది రాకపోతే వ్యవసాయమే ప్రయోజనం లేకుండాపోతున్నది.రైతులకు వ్యవసాయంలో ఆదాయం రానంతకాలం పేదరికాన్ని దేశం నుంచి పారద్రోలడం ఆచరణసాధ్యంకాదని వ్యవసాయ రంగ నిపుణులే అంగీకరిస్తున్నారు. మరొకపక్క భారతీయ కార్మికుల్లో తొంభైశాతం పైగా అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత లేదనే చెప్పొచ్చు. పెరుగుతున్నధరలు,జీవన విధానానికి అనుగుణంగా వారి జీతభత్యాలు పెరగడంలేదనేది అందరికి తెలిసిందే. ఉద్యోగాల్లో మహిళలవాటా సైతం మాటల్లో కాకుండా చేతల్లో పెంచి చూపించాలి. అలాగే స్వచ్ఛమైన నీరు అందకపోవడం, పారిశుద్ధ్యలోపాలు కూడా పేదలఆరోగ్యం ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఆర్థికంగా కోలుకోలేకపోతున్నారు. ఏదిఏమైనా పేదరిక నిర్మూలనకు త్రికరణశుద్ధిగా అన్ని కోణాల్లో పోరాటం చేయాల్సిన తరుణమిది.

శత్రువు బాణాన్ని ఎదుర్కోవడం సులభమే, కానీ స్నేహితుని కత్తిపోటు నుండి తప్పించుకోవడం కష్టం.



డార్విన్ థామ్సన్

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాటు.



గౌతమ బుద్ధుడు

# ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్య

**రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 18,84,169 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొన సాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలికవసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు-మ బడి' ప్రణాళికకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యాసంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించనుంది.**



డా.సంగని మల్లేశ్వర్

ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాలు, వైద్యం, విద్యావ్యాప్తి, ఇతర వేటి పరిష్కారానికి ఉమ్మడి రాష్ట్రంలో ప్రయారిటీ కాలేదు. మిలిదశ ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన కేజి టు పిజి హామీకి కట్టుబడి నిర్మించిన 'మన ఊరు-మన బడి' తొలి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 700 పాఠశాలలను ఒకేరోజు ప్రారంభించడం సంతోషకరం. విద్యార్థులు పకలతో వచ్చి పట్టాతో ఇంటికి వెళ్లే విధంగా నాడు మహాత్మాజ్యోతిరావు పూలే బహుజనులకు విద్య లేకపోవడం ప్రధాన కారణం అనే సత్యాన్ని గుర్తించి విద్యాభివృద్ధికి కృషి చేస్తే నేడు ముఖ్యమంత్రి భావితరానికి బతుకునిచ్చే గురుకులాలు స్థాపించి తరతరాలు గుర్తించే బీజమై అక్షరజ్యోతిని వెలిగించేందుకు అధునాతన హంగులతో ఒకే చోట జ్ఞాననిధి ఏర్పాటుచేశారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు- మన బడి' బుడిబుడి అడుగులు వేస్తున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో రూ.11.50 కోట్ల వ్యయంతో నిర్మించారు. గుణాత్మక మార్పుకు ఒడిగట్టి భావిభారత సరస్వతి పుత్రులకు వెలుతురునిచ్చే విధంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, బాలికల గురుకులాలు తీర్చిదిద్ది, జీవితగమ్యానికి దారిచూపిన కేజీ టు పిజి సత్ఫలితాలు ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విద్యాప్రమాణాలకు ప్రభుత్వం పెద్దపీట వేయడం వల్ల సర్కారు బడి వద్దు అనే రోజులు పోయి సర్కారు బడి ముద్దు అనే రోజులొచ్చాయి. విద్యారంగంలో కేసిఆర్ సమూల మార్పులు తెచ్చారు. ఒకతరం చదివితే ఇక ఆ సమాజానికి తిరుగులేదని నమ్మి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను పెంచేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనితో తెలంగాణ సర్కారు బడులకు ప్రాధాన్యం పెరిగింది. ప్రభుత్వ గురుకులాల్లో అడ్మిషన్ల కోసం పెరుగుతున్న పోటీ ఇందుకు నిదర్శనం. మన ఊరు- మన బడి కోసం తొలివిడతలో భాగంగా ఎంపికచేసిన పాఠశాలలు 2023 ఫిబ్రవరి 1న ప్రారంభించబడ్డాయి. అందులో భాగంగా ఇటీవల ఆరెకరాల విస్తీర్ణంలో ప్రారంభించిన గంభీరావు పేట కేజి టు పీజి క్యాంపస్ కార్పొరేట్ విద్యాసంస్థలను అధిగమించింది. మొత్తం 70 తరగతి గదుల్లో 3500 మంది తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో అభ్యసించేందుకు ఆధునిక హంగులతో



ఎడ్యుకేషన్ హబ్‌లా ఈ సముదాయం నిర్మించబడింది. 'మన ఊరు- మనబడి' అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం లాగా కాకుండా ప్రజలు కూడా భాగస్వాములై ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కెటిఆర్ 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా పిలుపునిచ్చారు. భాగస్వాములను చేసేందుకు ఆకర్షితమైన ఆఫర్ ఇచ్చింది. ఒక ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు రూ. ఒక కోటి, అంతకుమించి ఆర్థిక సహాయంచేస్తే దాతలు సూచించిన పేరును ఆ పాఠశాలకు, రూ.10 లక్షలకుపైగా సహాయం అందిస్తే దాతలు సూచించిన పేరును ఒక తరగతి గదికి పెట్టుకొని సార్థకం చేసుకోవాలని తెలంగాణప్రభుత్వం ఆహ్వానించింది. నిన్న,మొన్నటి దాకా శిథిలావస్థలో కునారిల్లిన పాఠశాలలు సైతం నేడు అధునాతన హంగులతో కొత్త సొగసును సంతరించుకుంటూ, రాష్ట్రం అంతటా అసలు, సిసలైన సరస్వతీ నిలయాలుగా మారుతున్నాయి. విద్యాప్రమాణాలు పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం తొలిగా గురుకులాలకు శ్రీకారం చుట్టింది. మన ఊరు- మన బడి అనేది తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన అద్భుతమైన పథకం. వచ్చిన ఆదరణతో కొత్త ఒరవడి 'మన ఊరు-మనబడి' కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలను ఆధునీకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయడమే సర్కారు ఉద్దేశం. మానవ జన్మకు ఇంకేం కావాలి. తనకు జన్మనిచ్చిన ఊరుకు ఏమైనా చేద్దామనే ఆలోచన అందరికి రాదు. ఒకవేళ జన్మసార్థకత చేసుకోవడానికి కొన్నిసార్లు ప్రయత్నం చేసినా అవకాశం దొరకదు. బతుకు తెరువు కోసం విదేశాలకు వెళ్లి నాలుగు పైసలు కూడపెట్టుకున్నాకా తనకు ఓనమాలు నేర్పిన బడి అనే దేవాలయంలో పూజలు చేద్దామంటే సమయం కుదరదు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 2021 బడ్జెట్ సమావేశాల్లో కొత్త పథకాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 18,84,169 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొన సాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలికవసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు-మ బడి' ప్రణాళికకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యాసంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించనుంది. ఇందుకోసం మొదటి దశలో దాదాపు రూ.3,497.62 కోట్లుఖర్చు చేయనున్నారు. పిల్లల చదువులకు సరికొత్త భరోసాను కెసిఆర్ ప్రభుత్వం కల్పించింది. 2023-24 వార్షిక బడ్జెట్ మొత్తంలో విద్యారంగానికి 10.2 శాతం నిధులు, 29,616 కోట్లు కేటాయించి కెసిఆర్ చిత్తశుద్ధిని చాటుకున్నారు. ●

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ప్రజానుకూలమేనా?




శ్రీనివాస్ గుండోజు

ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులు మాత్రమే. రాజులు కారనే అక్షర సత్యాలను నేటి పాలకులు మరచిపోతున్నట్టు కనిపిస్తోంది. కేంద్రంలోని సర్కార్ తీరు చూస్తుంటే ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ, వాటాల అమ్మకాలు, ఒకరిద్దరు కార్పొరేట్ బడాబాబుల అర్హతలేని కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టులు అప్పగింత, అంబానీ, అదానీలకు అప్పనంగా జాతి సంపదను దోచిపెట్టడాలు, కార్పొరేట్ శక్తులకు లబ్ధిచేకూరేలా వ్యవసాయ సాగుచట్టాల రూపకల్పన, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, ఆహార పదార్థాలపై అంత్యక్రియలపై జిఎస్టీ వడ్డింపులు లాంటి నిర్ణయాలపై ఎన్నో విమర్శలు, ఆరోపణలు కేంద్ర ప్రభుత్వంపై గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్నప్పటికీ ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పాలకులు ఆయా ప్రభుత్వ నిర్ణయాలపై, చట్టాలపై ఆరోపణలకు, విమర్శలకు స్పందించకపోవడం నిజంగా శోచనీయం. ఈ తీరుతో కేంద్రప్రభుత్వానికి సామాన్య ప్రజలు, విద్యావంతులు, మేధావులు దూరం అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇక అదానీ షేర్లపై హిండెన్‌బర్గ్ సంస్థ వెల్లడించిన సంచలన నివేదిక ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నప్పటికీ,అదానీ నష్టపోతే దేశంలోని ప్రజలు ఇన్వెస్ట్ చేసిన ఎల్ఐసి, ఎసిబిఐ లాంటి సంస్థలు నష్టపోవాల్సిన విధంగా పరిస్థితులు తయారయ్యాయనే విషయాలపై సైతం కేంద్రం ఇప్పటివరకు స్పందించకపోవడం, అదానీ చేస్తున్న ఆర్థిక కుంభకోణాలకు కేంద్రం ఫుల్ సపోర్టు ఉందనే ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. 2009 నాటి సత్యం కుంభకోణాన్ని ఓసారి పరిశీలిస్తే లేని లాభాలు ఉన్నట్లు చూపించి 8వేల కోట్ల మోసానికి పాల్పడ్డ సత్యం రామలింగరాజుకు కోర్టు ఏడుయేళ్లు జైలు శిక్ష వేసి 14 ఏళ్లపాటు సెక్యూరిటీస్ మార్కెట్‌లోకి అడుగు పెట్టకుండా రామలింగరాజుపై నిషేధాజ్ఞలు విధించింది. అప్పట్లో సత్యం స్కాం మాత్రమే దేశంలో అతిపెద్ద ఆర్థిక కుంభకోణం. కానీ ఇప్పుడు ప్రపంచ కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక కుంభకోణంగా హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ స్కామ్‌ను బయటపెట్టింది. సమన్యాయం పాటించి కోర్టులు శిక్షవేస్తే అదానీకి 700 ఏళ్లు శిక్ష పడుతుందని ఆర్థిక విశ్లేషకుల అంచనా. మరి కేంద్ర ప్రభుత్వం అదానీ చేసిన అతిపెద్ద ఆర్థిక కుంభకోణంపై విచారణ చేపట్టి శిక్షించగలదా? అంటే ఖచ్చితంగా 'నో' అనే చెప్పాలి. ఎందుకంటే కేంద్రప్రభుత్వం అదానీకి ఎలా సహకరిస్తూ వస్తోందో అదానీ కోసం చట్టాలను, నిబంధనలను మారుస్తూ జాతి సంపదను అదానీకి దోచిపెడుతోందో పలువురు ఆర్థిక నిపుణులు పలు సందర్భాల్లో చేసిన విమర్శలకు కేంద్రం జవాబు ఇవ్వని పరిస్థితులను పరిశీలిస్తే అర్థమవుతుంది. అదానీ వ్యవహారానికి సంబంధించి అదానీకి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఫలితంగా అదానీ అక్రమంగా ప్రభుత్వ కాంట్రాక్టులు, ప్రభుత్వ రంగ సంస్థలు పొందడం,కేవలం గడచిన మూడేళ్లలోనే ప్రపంచ కుబేరుల పంచన అదానీ చేరడం జరిగిందని పలువురు మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు ఆయా మేధావులు, విశ్లేషకులు వెలువరుస్తున్న విషయాలను చూస్తే వారి ఆరోపణల్లో నిజాలు ఉన్నాయనే భావన కలుగుతుంది. 2018లో అహ్మదాబాద్, మంగుళూరు, లక్నో, జైపూర్, గౌహతి, తిరువనంతపురం లాంటి ఆరు విమానాశ్రయాలను కేంద్రం ప్రైవేట్‌పరం చేయాలని నిర్ణయించినప్పుడు ఇందులో నాలుగు విమానాశ్రయాలు మంచి లాభాల్లో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం జరిగింది. ఆయా నిబంధనలతో ముఖ్యంగా విమానాశ్రయం బిడ్డింగ్‌లో పాల్గొనే సంస్థ గతంలో విమానాశ్రయాలను నిర్వహించిన అనుభవం కలిగి ఉండాలి. ఒకే సంస్థకు రెండు విమానాశ్రయాలను కేటాయించకూడదు. అలాగే 30 ఏళ్లకు మించి విమానాశ్రయాలను లీజుకు ఇవ్వకూడదు. కేంద్రం నీతి ఆయోగ్ నిబంధనలను పాటించినట్లయితే అదానీ కంపెనీకి ఒక్క విమానాశ్రయాన్ని సైతం కట్టబెట్టే అవకాశమే లేదని విశ్లేషకులు తెలుపుతున్నారు. కానీ 2019లో ఒకటికాదు, రెండు కాదు ఏకంగా ఆరు విమానాశ్రయాలను, 30 ఏళ్లు కాదు ఏకంగా 50 ఏళ్లపాటు నిర్వహించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అప్పచెప్పేసింది. గత విమానాశ్రయాల బిడ్డింగ్‌ల విషయాలను తరచిచూస్తే, విమానాశ్రయాలను నిర్వహించడంలో విశేష అనుభవం కలిగిన జిఎంఆర్ కంపెనీ తాము ఢిల్లీ, ముంబై రెండు ఎయిర్‌పోర్ట్‌లను నిర్వహిస్తామని అడిగినప్పటికీ ఒకే కంపెనీకి రెండు ఎయిర్‌పోర్టులు ఇవ్వరాదనే డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ నిబంధనలను అనుసరించి జిఎంఆర్ ప్రపోజల్‌ను తిరస్కరించిన సందర్భాలున్నాయి.ఒక్క విమానాశ్రయాలే కాదు అదానీ సొంతం చేసుకున్న ఏ ప్రభుత్వరంగ సంస్థ అమ్మకం, కొనుగోలు తీరును పరిశీలించినా అదానీ కోసం కేంద్రం చట్టాలను, నిబంధనలను సవరించి, తుంగలోతొక్కేసి ఏవిధంగా జాతి సంపదను అదానీకి కట్టబెడుతూ వెళుతున్నాదో అర్థమవుతుంది. సామాన్యులపై పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను భారం వేస్తూ, దేశంకోసం దేశభక్తి పేరుతో తన తప్పిదాలను ఏవిధంగా సమర్థించుకోగలదో కేంద్రం దేశ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ●

# ఆర్థిక సవాళ్లతో సతమతమవుతున్న పాకిస్థాన్

డా.ఎ.కుమారస్వామి

పాకిస్థాన్‌లో రోజురోజుకు దిగజారిపోతున్న ఆర్థిక వ్యవస్థ ఒకవైపు, వరదల కారణంగా మూడోవంతు భూభాగం తీవ్రంగా దెబ్బతిని పంట ఉత్పత్తి చేసే భూ కమతాలు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మతతత్వ, ఉగ్రవాదంతో ప్రపంచ దేశాలను భయభ్రాంతులకు గురిచేసిన పాకిస్థాన్ నేడు అదే ఉగ్రవాద చర్యలతో ఆర్థికవ్యవస్థ క్షీణించి అస్థిరపాలన పర్యవసానంగా కనీసం ప్రజలకు తినడానికి తిండి కూడా అందించలేని దౌర్భాగ్యమైన స్థితి. మరోవైపు బెలూచిస్థాన్ ప్రాంత ప్రజలు భారత్‌లో చేరతామని పాక్‌కి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ పరిస్థితి శ్రీలంకలో ఉన్న సంక్షోభాన్ని తలపిస్తుంది. వీటన్నింటికితోడుగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుండి రుణం పొందే అవకాశం కష్టతరంగా మారింది. అణ్వస్త్ర దేశంగా విర్రవీగే పాకిస్థాన్ నేడు అప్పులకోసం విదేశాల ముందు మోకరిల్లాల్సిన పరిస్థితి దాపురించింది అంటూ ఏకంగా పాకిస్థాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలు పాక్ దుస్థితికి తార్కాణం. దక్షిణాసియా దేశమైన పాకిస్థాన్ భారతదేశం కంటే ఒక రోజు ముందు స్వాతంత్ర్యం సాధించింది. పాకిస్థాన్ సారవంతమైన నేలను కలిగిన దేశం. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగాన్ని, పాలన వ్యవస్థను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ వచ్చింది. పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో బియ్యం,గోధుమలు, వంట గ్యాస్ వంటి కనీస అవసరాల కోసం ప్రజలు ఘర్షణ పడుతున్న సంఘటనలు ప్రసార మాధ్యమాల్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాకిస్థాన్‌లో 2022తో పోలిస్తే 2023 జనవరి నాటికి విపరీతంగా ధరలపెరుగుదలతో ప్రజలకు పూటగడవడమే కష్టంగా మారి,నిత్యావసరాల సరుకుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. గత సంవత్సరం గ్యాస్ సిలిండర్ ధర రూ. 2373 ఉండగా, ఈ సంవత్సరం జనవరి నాటికి రూ.2680కి చేరింది. పెసరపప్పు కిలో రూ.172 ఉండగా నేడు రూ.260, కిలో చికెన్ రూ.203 ఉండగా, నేడు రూ.366కు పెరిగింది. గత సంవత్సరం డజన్ అరటిపండ్లు రూ.83 డగా ఈ సంవత్సరం రూ.120కి పెరిగింది. 20కిలోల గోధుమపిండి ధర రూ.1112 ఉండగా ఈ ఏడాదికి రూ.1812కు చేరింది. ప్రస్తుతం విదేశీ మారక నిల్వలు 10.19 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరడంతో మూడు వారాలకు సరిపడా దిగుమతులను మాత్రమే కొనుగోలు చేసే అవకాశం ఉంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 50 శాతానికిపైగా క్షీణించాయి. పాకిస్థాన్ ప్రభుత్వం తన ఆదాయంలో ఎక్కువ శాతం రక్షణ రంగానికి ఖర్చు చేస్తోంది. దీంతో ప్రస్తుతం పాకిస్థాన్ ద్రవ్యోల్బణం రేటు 28.7 శాతంగా ఉంది. దీంతో పాకిస్థాన్ ఆర్థిక సహాయం కోసం యూఏఈ, సౌదీ అరేబియా లాంటి దేశాల వైపు చూస్తోంది. పాకిస్థాన్‌లో 2010నుంచి 2020 వరకు ఎకనామిక్ గ్రోత్ కేవలం 1.5శాతం మాత్రమేఉంది.పాకిస్థాన్‌కు అప్పులు కూడా పుట్టడం లేదు. తమది చెప్పుకోవడానికి అణ్వస్త్ర దేశమైనా అప్పుల కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్వయంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వాపోయారు.దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో మిత్రదేశాల నుంచి మరిన్ని రుణాలను అడగాల్సి రావడం ఇబ్బందికరంగా మారింది. గత 70ఏళ్ల కాలంలో ప్రభుత్వాలు ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కోలేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. విదేశాల



నుంచి అప్పులు తీసుకోవడం పరిష్కారం కాదన్న షహబాజ్ షరీఫ్ ఆ తర్వాత రుణాలు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం సౌదీ అరేబియా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్,పాకిస్థాన్‌కు రుణాలను మంజూరు చేస్తూ ఆదుకుంటున్నాయి. పాకిస్థాన్ పెంచి పోషించిన తెహ్రీక్ ఇ తాలిబాన్ పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పిగా మారారు. తాలిబన్లు పాకిస్థాన్‌కు అత్యంత కీలక ప్రాంతాలైన ఖైబర్ ఫఖ్తున్‌ఖ్వా, బెలూచిస్తాన్, పంజాబ్ లాంటి ప్రదేశాల్లో సైన్యం, పోలీసు టార్గెట్‌గా పనిచేస్తూ అనేక ఉగ్రవాద సంస్థలను తమలో కలుపుకుని పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. ఇక్కడ చెప్పుకోవలసిన మరో అంశం ఏంటంటే పాకిస్థాన్‌లో బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీలను తాలిబన్లు తమ సంస్థలో విలీనం చేసుకున్నట్లు కూడా పాకిస్థాన్ నిఘావర్గాలు పేర్కొన్నాయి. పాకిస్థాన్ స్థానిక యువకులను తాలిబన్లు సైన్యంలో చేర్చుకుంటూ, ఆయుధ శిక్షణ కూడా అందిస్తుంది. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం తాలిబన్లు తమను కఠినంగా అణచివేస్తారని భయాందోళనకు గురి అవుతుంది. ఒకవేళ తాలిబన్ల మీద పాకిస్థాన్ యుద్ధం చేయాల్సి వస్తే ఎదుర్కోలేని దుస్థితి నెలకొంది. అఫ్ఘనిస్థాన్ దగ్గర నాటో దళాలకు చెందిన సుమారుగా 22వేల వాహనాలు, వీటితోపాటుగా అమెరికా సైన్యం దాదాపు 64వేల మిషన్ గన్స్‌ను అఫ్ఘాన్‌లోనే వదిలివెళ్లారు.ఎం16,ఏ47 రకానికి చెందిన ఆయుధాలు సమారుగా మూడు లక్షలకుపైగా అఫ్ఘాన్‌లో ఉన్నట్లుగా సమాచారం. కాబట్టి ఇంత ఆధునికమైన ఆయుధాలు, కమ్యూనికేషన్ వ్యవస్థ కలిగిన తాలిబన్ల మీద పాకిస్థాన్ సైన్యం ఏవిధంగా విజయం సాధించగలదు? తినడానికి తిండి లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎదిరించగలరా? అనే ప్రశ్న తలెత్తుతోంది. గణాంకాల ప్రకారం కేవలం 68శాతం మంది పిల్లలుమాత్రమే ప్రాథమిక విద్యను పూర్తి చేసినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. వీటితోపాటుగా ప్రపంచంలోనే అతి తక్కువగా అక్షరాస్యత కలిగినదేశం.అక్కడ 34.8శాతం మిలిటెంట్లవైపు ఆకర్షిస్తున్న హక్కానీ యూనివర్సిటీలు కాకుండా పూర్వవైభవం తీసుకొచ్చి యువతను దేశాభివృద్ధికి పాల్పడేవారిలా విద్యావ్యవస్థను తీసుకొచ్చి అందరికీ విద్యను అందించాలి. విద్య వైపు మళ్లించి వారిని అత్యున్నత పౌరులుగా తీర్చిదిద్ది ఆ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడినట్లయితే ప్రపంచమంతా కూడా సంతోషిస్తుంది. భారత్‌తో సత్సంబంధాలు ఏర్పరచుకోవటమే పాక్‌కి మేలు అంటూ పాకిస్థాన్ రక్షణనిపుణులు ప్రభుత్వానికి సలహాఇస్తున్నారు. దీంతోనే పాకిస్థాన్ శ్రేయస్సు ముడిపడి ఉంది అంటున్నారు. స్వాతంత్ర్య కాలం నుంచి కాశ్మీర్ విషయంలో కాశ్మీర్ పాకిస్థాన్‌దే అంటూ నానా యాగి చేసిన పాకిస్థాన్ కాశ్మీర్ అంశంపైనా సామరస్యపూర్వకంగా ఒక నిర్ణయానికి రావాలి. తద్వారా రెండుదేశాలు అభివృద్ధి సాధిస్తాయని పాక్ ఉపదేశించే వచనం అందుకుంది. భారత్‌తో మూడుయుద్ధాల్లో తలపడ్డ వాటివల్ల కష్టాలు, పేదరికం, నిరుద్యోగం మిగిలాయి. మూడు యుద్ధాలతో ఇప్పుడు తాము పాఠాలు నేర్చుకున్నాం అన్నారు.ఇప్పుడు శాంతియుతంగా జీవించాలని అనుకుంటున్నామని కాశ్మీర్‌వంటి సమస్యలపై భారత ప్రధాని మోడీ నిజాయితీగా చర్చలు జరపాలని పాక్ ప్రధాని పిలుపునిచ్చారు. పాకిస్థాన్‌లోని ఆర్థిక సంక్షోభానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా రాజకీయ అనిశ్చితి కారణంగా ఏ ప్రభుత్వం కూడా సంవత్సరాలు కొనసాగే పరిస్థితి లేదు. పైగా ఆర్మీ జనరల్స్ పాలనలో జోక్యం పాకిస్థాన్ పాలనా వైఫల్యానికి ఒక కారణంగా భావించవచ్చు. ఇమ్రాన్‌ఖాన్ పాలన కాలంలోనే ఆర్థిక వ్యవస్థ కట్టడి కోసం ప్రభుత్వం అనేక చర్యలను ప్రారంభించింది. ఏకంగా ప్రభుత్వం వాహనాలను, అమెరికాలోని పాకిస్థాన్‌కు చెందిన విలువైన భవనాన్ని అమ్ముకోవడం ఈపరిస్థితికి పరాకాష్ఠగా చెప్పవచ్చు. 1971 సంవత్సరంలో ఏకంగా బంగ్లాదేశ్ స్వాతంత్ర కోసమే కృషి చేసిన దేశం మనది. భారతదేశం సర్వేజనా సుఖినోభవంతు కోరుకుంటోంది. ప్రపంచ శాంతికి కృషి చేస్తోంది. కాబట్టి ఇప్పటికైనా పాకిస్థాన్ గుణపాఠం నేర్చుకుని నిజంగా నేర్చుకున్నట్లయితే కాశ్మీర్ విషయాన్ని ముందుకు వచ్చి ఖచ్చితంగా అది భారత భూభాగానికి అందించాల్సిన అవసరం ఉంది. ●

# ప్రజావాక్కు



### అడ్డంకులు, ఆంక్షలు ఎందుకు?

లోకేష్ పాదయాత్రకు జనం స్పందన లేదంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంమొదలెట్టారు.అదే నిజమైతే పోలీసుల ఆంక్షలు ఎందుకు? పాదయాత్ర, సభలు, సమావేశాలు ప్రజాస్వామ్యంలో భాగం. అది రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కు. ప్రసంగం అయిదు నిమిషాల్లో ముగించాలని మైకు లాక్కోవడం ఎందుకు? విధి నిర్వహణలో ఉన్న పోలీసు కానిస్టేబుల్ గుండెపోటుతో మరణిస్తే తొక్కిసలాటలో మరణించినట్లు సొంత మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తారు? నిజానికి అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. పాలక పక్షం ప్రజాసమస్యలపై దృష్టి పెట్టకుండా అసత్యప్రచారం చేస్తే మరింత నష్టం జరుగుతుందన్న వాస్తవాన్ని గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రభుత్వవైద్యం అందని ద్రాక్షేనా?

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా అయిదు వైద్య కళాశాలలు, జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తామని నూతన ఆరోగ్య ప్రణాళికా పత్రంలో పేర్కొంది. ఆ ప్రస్తావనను క్రితం వార్షిక బడ్జెట్‌లో చేసి రెండువేల కోట్ల రూపాయల కేటాయింపులనుజరిపింది. అయితే గ్రామీణస్థాయిలో పేదలకు అందించే వైద్యంనానాటికీ విస్మరణకు గురవుతుండడంబాధాకరం. నేటికీ ఇక్కడిప్రజలు సాధారణ రోగాలకు కూడా 50-60మైళ్లు వెళ్లాల్సిన దుస్థితి నేడు నెలకొంది. ఇక అత్యవసర పరిస్థితులలో వైద్యం అనేది అందని ద్రాక్షగానే ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా అంబులెన్స్ సౌకర్యం లేని ప్రాంతాలు, ఇంజెక్షన్లు, మందులు లేని ఆస్పత్రులు 60 శాతం దాకా ఉన్నాయన్న జాతీయ ఆరోగ్య మిషన్ వారి వార్షిక నివేదిక బట్టి తెలుస్తోంది. దీనిని బట్టి మన ప్రజారోగ్య వ్యవస్థ ఎలాంటి దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నదో విదితమవుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇ-రేస్‌తో పెరిగిన హైదరాబాద్ కీర్తి

హుస్సేన్‌సాగర్ తీరాన రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ కో సంయుక్తంగా వరల్డ్ ఛాంపియన్ షిప్ ఇ-రేస్ పోటీలను విజయవంతంగా నిర్వహించడంతో హైదరాబాద్ కీర్తి అంతర్జాతీయంగా మరింత పెరిగింది. ప్రపంచస్థాయికి ఏమాత్రం తీసిపోకుండా నిర్వహించిన ఇ-రేస్ పోటీలకు దేశంలోనే తొలిసారిగా భాగ్యనగరం అతిథ్యం ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణం.ఎలక్ట్రిక్ కార్లతో ఈ పోటీలను చూసేందుకు సినీతారలు, ఇతర సెలబ్రేటీలు తరలివచ్చి పోటీలకు వన్నె తెచ్చారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### న్యాయవ్యవస్థ బలోపేతం కావాలి

ఎట్టకేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఖాళీలు పూర్తిగా భర్తీ కావడం సంతోషదాయకం.ఇందుకు గతకొంత కాలంగా సుప్రీం కోర్టు కొలీజియం చూపిస్తున్న చొరవ ఫలితమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇందుకు వారిని అభినందించాలి. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల హైకోర్టులు, ఆ కింది కోర్టులలో న్యాయమూర్తులు, ఇతర సిబ్బంది ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. కేంద్రంలోని వివిధ ట్రిబ్యునళ్లు, నేరపరిశోధన విభాగాల్లోని ఖాళీలను కూడా భర్తీ చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా గట్టి కృషి జరగాలి. దశాబ్దాల తరబడి లక్షల సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం లేదు. నేరగాళ్లకు శిక్షపడటం లేదు.దీంతో ఘరానాపెద్దలు, మోసగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు.న్యాయవ్యవస్థకు సవాళ్లు విసురుతున్నారు. కేంద్రంలో పూర్తిమెజారిటీతో అధికారంలో ఉన్న పాలకులు ఎటువంటి సంకుచిత ఆలోచనలకు,అనుమానాలకు తావివ్వకుండాన్యాయవ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ధాన్యం డబ్బులేవి?

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు నిలిచిపోయాయి. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే సగం ధాన్యం ఉండిపోయింది. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో ఇంకా నూర్చవలసిన కుప్పలు కూడా రైతులు అలాగే ఉంచేశారు. రోజులు గడచిన కొద్దీ ధాన్యమంతా ఎలుకలపాలు అవుతోంది.మరోవైపు అమ్మిన ధాన్యానికి నెలలు గడుస్తున్నా డబ్బురాని దుస్థితి నెలకొంది. తీసుకువచ్చిన రుణాలకు రోజురోజుకువడ్డీ భారం పెరిగిపోతున్నాయి. ఈ పాలకుల అసమర్థ పాలనతో రైతులపరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

-ఉప్పలపాటి రాజా, గంగన్నపాడెం, ఏలూరుజిల్లా

### భాషా పండితుల సమస్యలు తీర్చండి!

దశాబ్దాల నుండి ద్వితీయశ్రేణి భాషాపండితులుగా పనిచేస్తున్న పండితులను స్కూల్ అసిస్టెంట్ స్థాయికి పెంచాలనే సంకల్పంతో,వారి సమస్యలను అర్థంచేసుకున్న మాతృభాషాభిమాని, కవి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2018 ప్రపంచతెలుగు మహాసభల సందర్భంగా హామీ ఇవ్వడం భాషా పండితులకు సంతోషాన్నిచ్చింది.అందుకు అనుగుణంగా చర్యలకు పూనుకున్నది.జీవో2,3లను కూడా జారీచేసింది. ఎలాంటి పదోన్నతులు లేక పదవీవిరమణ చేస్తున్న భాషాపండితుల కలను సాకారంచేసేదిశగా తెలంగాణప్రభుత్వంచర్యలు చేపట్టాలి.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



## జిఎస్‌టి పరిహారం జాప్యంలో రాష్ట్ర ప్రభుత్వాలదే లోపం

### ఎజి సర్టిఫికెట్ ఇస్తే..బకాయిలు చెల్లిస్తాం

### 2017-18 నుంచి కేరళ ఆ సర్టిఫికెట్లు ఇవ్వలేదు

### ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** జిఎస్‌టి పరిహారం చెల్లింపుల్లో కేంద్రం జాప్యం చేస్తోందంటూ ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న పలు రాష్ట్రాల నుంచి విమర్శలు వచ్చిన నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వివరణ ఇచ్చారు. సోమవారం ఈ అంశంపై లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. ఆయా రాష్ట్రాలు అకౌంటెంట్ జనరల్ (ఎజి) సర్టిఫికెట్ సమర్పించకపోవడం వల్లే జిఎస్‌టి పరిహారం చెల్లింపు ఆలస్యమవుతోందని ఆమె వెల్లడించారు. 2017..18 నుంచి కేరళ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కసారి కూడా అలాంటి సర్టిఫికెట్ సమర్పించలేదని ఆమె గుర్తు చేశారు. గతేడాది మే 31 వరకు అన్ని రాష్ట్రాలకు రూ.86,912 కోట్లమేర జిఎస్‌టి పరిహారం విడుదల చేశామని ఆమె తెలిపారు. జిఎస్‌టి పరిహారాన్ని ఎవరికి విడుదల చేయాలనేది చట్టప్రకారం జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయిస్తుంది తప్ప..కేంద్ర ప్రభుత్వం కాదని ఆమె అన్నారు. జిఎస్‌టి చెల్లింపులకు ఎజి ధ్రువీకరణ పత్రం తప్పనిసరని ఆమె తెలిపారు. ఒకవేళ ఆ సర్టిఫికెట్ పొందడంలో ఆలస్యం జరిగితే..అది ఎజికీ, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని, అది వారే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. సర్టిఫికెట్ కేంద్రానికి చేరడంలో ఆలస్యం జరగడం వల్ల జిఎస్‌టి పరిహారం బకాయి పడుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ అంశంలో కేరళకు చెందిన ఎన్‌కె ప్రేమచంద్రన్ అనుబంధ ప్రశ్న సంధించగా, రాష్ట్ర ప్రభుత్వంతో ఓసారి కూర్చొని ఎజి సర్టిఫికెట్ పంపించాలని కోరాలని ఆమె సూచించారు. ఆ సర్టిఫికెట్లను స్వీకరించాక బకాయిలను క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. తమిళనాడు ప్రభుత్వం 2017-18కి ఎజి సర్టిఫికెట్ ఇచ్చాక నిధులు విడుదల చేశామని ఆమెగుర్తుచేశారు. తమిళనాడువిషయంలోనే 2020-21కి రూ.4223 కోట్ల పరిహారానికి ఎజి సర్టిఫికెట్లు రాగా, కొన్ని వివాదాలు ఉన్నప్పటికీ ప్రాసెస్ చేశామని, బకాయిలను క్లియర్ చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 82, మృతులు ముగ్గురు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,84,200

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 82 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,200కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,610మంది కోలుకోగా 1837మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,753 కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగామరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,37,294కిచేరగా,79,88,788మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,30,136కిచేరింది.అందులో 67,57,314మంది కోలుకున్నారు.71,579మందిమరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్‌కేసుల సంఖ్య 40,73.197చేరింది.అందులో40,32,751మందికోలుకున్నారు.40,309 మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,94,728కి చేరింది. అందులో 35,56,632మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

## జమ్మూకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్ కొట్టివేత



**శ్రీనగర్, ఫిబ్రవరి 13:** జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు చెల్లుబాటును సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం పరిధిలో శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ కమిషన్, సంబంధిత ప్రక్రియ చెల్లుబాటులను ప్రశ్నిస్తూ శ్రీనగర్ వాసులు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ ఎఎస్ ఓకాతో కూడిన ధర్మాసనం విచారించింది. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్విభజన చేయడంపై పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల విచారణపై తాజా తీర్పు ప్రభావం ఉండదని పేర్కొంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ బిజెపికి అనుకూలంగా చేశారన్నది ప్రతిపక్షాల ఆరోపణగా ఉంది. 2026కి ముందు దేశంలో ఎక్కడా కూడా నియోజకవర్గాల పునర్విభజన చేయడం కుదరదని, కనుక ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగం కింద చెల్లుబాటు కాదని పిటిషనర్లు హాజి అబ్దుల్ ఘని, మహమ్మద్ అయూబ్ మట్టో పేర్కొన్నారు. దేశంలో నియోజకవర్గాలను 1971 జనాభా లెక్కల ప్రకారం చేశారని, 2026 వరకు దీన్ని మార్చడానికి లేదని వాదించారు. 2019లో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన జమ్మూకశ్మీర్ పునర్విభజన చట్టం కింద డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. జమ్మూకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ గతేడాది మేలోనే పూర్తికావడం విశేషం. నూతన జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో 114 సీట్లు ఉంటాయి. ఇందులో పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు 24 స్థానాలు కేటాయించారు. ఇవి పోను 90 స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుఓల జమ్మూ ప్రాంతానికి 43 ఇవ్వగా, కశ్మీర్ ప్రాంతానికి 47 కేటాయించారు.

## మార్చి 13కు రాజ్యసభ వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలైనప్పటి నుంచి పలు అంశాలపై చర్చ జరపాలంటూ విపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేయడంతో పాటు కాంగ్రెస్ ఎంపీ రజనీ పాటిల్ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ విపక్షపార్టీలు ఆందోళన చేపట్టాయి. ఈ నిరసనల సరవనం సోమవారం కూడా కొనసాగింది. ఈ నేపథ్యంలో సభను మార్చి 13 వరకు వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభ కార్యకలాపాలు ప్రారంభమైనప్పటి నుంచి విపక్ష ఎంపీల నిరసనలు కొనసాగాయి. రాజ్యసభలో విపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడేందుకు చైర్మన్ అనుమతి ఇవ్వాలంటూ ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టడంతో చైర్మన్ అందుకు అంగీకరించారు. దీన్ని వ్యతిరేకిస్తూ అధికార పార్టీ సభ్యులు కూడా నినాదాలు చేయడం మొదలుపెట్టారు. దీంతో ఖర్గే చేసిన వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ఇలా అధికార, విపక్ష ఎంపీల నినాదాలు చేయడంతో పాటు పలువులు ఎంపీలు పోడియం ముందు నిరసన చేపట్టారు. ఇలాసభ్యుల ఆందోళనల నడుమ సభను వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ, సభా కార్యకలాపాలను అడ్డుకున్నందుకు విపక్షనేతలు ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రకారం బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగను న్నాయి తొలి విడతలో భాగంగా జనవరి 31న మొదలైన ఈ సమావేశాలు నేటి వరకు కొనసాగాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ 2023- 24ను ప్రవేశపెట్టాయి. అయితే కొంత విరామం తర్వాత రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 13న తిరిగి ప్రారంభమవుతాయి.

# 35 వేలు దాటిన భూకంప మృతులు

### 90 వేలమందికిపైగా గాయాలు, 4.7 తీవ్రతతో మరోసారి టర్కీలో ప్రకంపనలు





**ఇస్తాంబుల్, ఫిబ్రవరి 13:** టర్కీ, సిరియాల్లో 7 రోజుల క్రితం సంభవించిన భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య ఈ నెల 13 వరకెల్లా 35 వేలు దాటింది. టర్కీలో 31,643మంది, సిరియాలో 3581 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు దేశాల్లో కలిపి మొత్తం 35,224మంది మరణించారు. మరో 90 వేలమందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఒక్క టర్కీలోనే గాయపడినవారి సంఖ్య 80 వేలు దాటింది. శవాలను ఖననం చేయడానికి టర్కీలోని భూకంపప్రాంతాల్లోని శ్మశానాల్లో బుల్డోజర్లు, పొక్లెయిన్లు నిరంతరం పని చేస్తున్నాయి. భూకంపం సంభవించి ఆదివారానికి 6 రోజులు గడిచినా..శిథిలాల నుంచి ఇంకా కొందరు ప్రాణాలతో బయటపడ్డారు. హతాయ్ ప్రావిన్స్‌లో ఓ గర్భిణీని గుర్తించిన సహాయక సిబ్బంది ఆమెను ఆస్పత్రికి తరలించారు. అదియామన్ నగరంలో ఇద్దరు చిన్నారులను శిథిలాల నుంచి సజీవంగా కాపాడారు. వీరిలో ఒకరు ఆరేళ్ల బాలుడు కాగా, మరొకరు బాలిక. కిరిఖాన్ నగరంలో 88 యేళ్ల వృద్ధురాలిని రక్షించినట్లు టర్కీ, జర్మనీ సహాయక బృందాలు తెలిపాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించేందుకు థర్మల్ కెమెరాలులాంటి ఆధునిక పరికరాలను వినియోగిస్తున్నారు. భారీ భూకంపం వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం నుంచి కోలుకోవడానికి ఈ రెండు దేశాలకు ఎంత సమయం పడుతుందన్నది చెప్పలేని పరిస్థితి. భూకంపం ధాటికి కుప్పకూలిన వేలాది భవనాల శిథిలాల కింద ఇంకా ఎవరైనా సజీవంగా ఉన్నారా? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. శిథిలాల తొలగింపు పూర్తయినపుడే ప్రాణ నష్టం గురించిన స్పష్టత వస్తుంది. ఈ భూకంపం నుంచి బతికి బయటపడినవారిలోనూ లక్షలాదిమంది నిరాశ్రయులుగా మారారు. వారందరికీ పునరావాసం కల్పించాల్సి ఉంది. తక్షణం వారికి కనీస వసతులు కల్పించే పనిలో టర్కీ ప్రభుత్వంతోపాటు ప్రపంచ దాతృత్వ సంస్థలు నిమగ్నమయ్యాయి. మరోవైపు సిరియా పరిస్థితి కాస్త భిన్నమైందన్నది గమనార్హం. టర్కీతో పోలిస్తే భూకంపం వల్ల జరిగిన ప్రాణ నష్టం తక్కువే అయినా..ఆ దేశంలో స్థిరమైన ప్రభుత్వం లేకపోవడం మరో సమస్య. కొన్ని ప్రాంతాలు ఇంకా తీవ్రవాదుల ఆధీనంలోనే ఉన్నాయి.

**టర్కీలో మళ్లీ భూకంపం, తీవ్రత 4.7:** టర్కీలో మొదటి ప్రకంపనలు వారం రోజుల క్రితం(గత సోమవారం) రాగా, తాజాగా ఆదివారం అర్ధరాత్రివేళ పలు చోట్ల భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై 4.7గా ప్రకంపనలు నమోదయ్యాయని అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. దక్షిణ టర్కీ నగరం కహ్రామన్మరాస్ సమీపంలో 15.7 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ భూకంపం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు.

## రాహుల్‌గాంధీకి లోక్‌సభ సెక్రటేరియట్ నోటీసు

### రేపటిలోగా పార్లమెంట్‌కు వివరణ ఇవ్వాలి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్‌కు తప్పనిసరిగా క్షమాపణలు చెప్పాలని బిజెపి ఎంపి నిశికాంత్‌దూబే సోమవారం అన్నారు. లేదంటే లోక్‌సభలో ప్రధాని నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్‌గాంధీ తన సీటు కోల్పోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఇద్దరు బిజెపి ఎంపిలు దూబే, ప్రహ్లాద్‌జోషి అధికార ఉల్లంఘన నోటీసు దాఖలు చేశారని, దానికి సమాధానం పార్లమెంట్‌కు నివేదించాలని ఆదివారం లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్‌గాంధీని అడిగింది. దీనిపై బుధ వారం కల్లా సభలో స్పందించాలని లోక్‌సభ సెక్రటేరియట్ కోరింది. బిజెపి ఎంపి దూబే మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ స్పీకర్‌కు నోటీసు ఇవ్వ కుండా ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ అటువంటి ఆరోపణలు చేయకూ డదన్నారు. లోక్‌సభ సెక్రటేరియట్‌కు తాము ఇచ్చిన నోటీసులో ప్రధానిపై రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణలకు బుధవారం నాటికల్లా స్పీకర్‌కు ఆధా రాలు సమర్పించాలని తాము కోరామని, లేదంటే పార్లమెంట్‌కు ఆయన తప్పనిసరిగా క్షమాపణ చెప్పాలని తాము ఆ నోటీసులో కోరామని ఆయన అన్నారు. అలా రుజువులు దాఖలు చేయని పక్షంలో ఆయన సభలో సభ్య త్వం కోల్పోవాల్సి వస్తుందన్నారు. దేశ ప్రధాని, పార్లమెంట్ గౌరవాన్ని భంగపరిచేలా, సభను తప్పుదోవ పట్టించేలా, అవమానకరంగా ఉన్న ఎంపి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి దూబే ఈ నెల 8న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు లేఖ రాశారు. ప్రధానిపై సభలో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలతో కూడిన సాక్ష్యాలను సమర్పించలేదని స్పీకర్‌కు రాసిన లేఖలో దూబే పేర్కొన్నారు.ఆయన వ్యాఖ్యలు పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దూబేఅన్నారు. సభాహక్కులను ఉల్లంఘించిన ఎంపి రాహుల్ గాంధీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దూబే ఆ లేఖలో కోరారు.



## ఉత్తరకొరియా అధినేత కిమ్ కుమార్తె పేరు పౌరులెవరూ పెట్టుకోకుండా నిషేధం!

**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 13:** ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ తన పదేళ్ల కుమార్తె జుయేను తన వారసురాలిగా ప్రకటించనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆ బాలిక పేరును ఇతరులెవరూ కలిగి ఉండకూడదన్న ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆ బాలికను బాహ్య ప్రపంచంలోకి పదే పదే తీసుకురావడం, ఆమెను గౌరవనీయమైన కుమార్తె అంటూ ఆ దేశ అధికారిక మీడియా అభివర్ణించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో జుయే పేరున్న వారంతా తమ పేరు మార్చుకోవాలని ఆ దేశ పౌరులకు అధికారులు అంతర్గత ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కిమ్ కుమార్తె పేరు జుయేను ఎవరూ వాడకుండా నిషేధం విధించినట్లుగా భావిస్తున్నారు.

దాంతో, జుయే పేరున్న మహిళల కోసం అధికారులు జల్లెడ పడుతున్నారు. పేరు మార్చుకోవాలని వారిపై ఒత్తిడి తెస్తున్నారని రేడియో ఫ్రీ ఏషియా వార్తా సంస్థ తెలిపింది. తమ నాయకులను గౌరవించేలా..వారి పేర్లను ప్రజలు ఉపయోగించకుండా ఉత్తరకొరియా చట్టాలున్నాయి. కిమ్ ఉల్ సంగ్ కాలం నుంచే ఇలాంటి చట్టాలున్నాయని చెబుతున్నారు. కిమ్‌జోంగ్ ఉన్ అధికారం చేపట్టిన తర్వాత ఆయన పేరుతోపాటు ఆయన భార్య సోల్‌జు పేరును పౌరులు కలిగి ఉండకుండా నిషేధం విధించారు. కిమ్ మొదటిసారి గతేడాది తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేశారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగస్థలం వద్దకు ఆమెను వెంట తీసుకెళ్లారు. తాజాగా మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజధాని ప్యాంగ్యాంగ్‌లో ఆ దేశంలోని కీలక ఆయుధాలను ప్రదర్శించారు. ఆ కార్యక్రమానికి కిమ్ తన కుమార్తెను తీసుకెళ్లడం గమనార్హం. దాంతో,ఆ బాలికను మూడుసెలల వ్యవధిలో ఐదుసార్లు బయటకు తీసుకు వచ్చినట్లయింది.

## ఎల్టీటీఇ ప్రభాకరన్ జీవించే ఉన్నాడు!

### ప్రపంచ తమిళ సమాఖ్య అధ్యక్షుడు నెడుమారన్



**చెన్నై, ఫిబ్రవరి 13:** ఎల్టీటీఇ అధినేత ప్రభాకరన్ ఇంకా బతికే ఉన్నారంటూ ప్రపంచ తమిళ సమాఖ్య అధ్యక్షుడు, కాంగ్రెస్ మాజీ నేత నెడుమారన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే ఆయన బయటకు వస్తారని ఈలం తమిళుల మెరుగైన జీవనం కోసం ఒక ప్రకటన చేయబోతున్నారని తెలిపారు. తంజావూరులో ముల్లివైక్కల్ మెమోరియల్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీలంకలో ప్రభుత్వంపై ఇటీవల చోటుచేస్తున్న ప్రజా తిరుగుబాటు, రాజపక్ష దేశాధ్యక్ష పదవికి రాజీనామా చేసి, విదేశాలకు పారిపోవడం వంటి పరిణామాల నేపథ్యంలో ప్రభాకరన్ మళ్లీ బయటకు రావడానికి ఇదే సరైన సమయమని ఆయన చెప్పారు. ప్రభాకర్‌కు ఈలం తమిళులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులు సంపూర్ణ మద్దతును పలకాలని కోరారు. ప్రభాకర్‌కు తోడుగా తమిళనాడు ప్రభుత్వం, తమిళ రాజకీయ పార్టీలు, తమిళనాడు ప్రజలు నిలవాలని అన్నారు. కుటుంబసభ్యులతో ప్రభాకరన్ టచ్‌లో ఉన్నారని చెప్పారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని తెలిపారు. అయితే ప్రభాకరన్ ఎక్కడ ఉన్నారనే ప్రశ్నకు బదులుగా ఆ వివ రాలను తాను ఇప్పుడు వెల్ల డించలేనని చెప్పారు. మరోవైపు ప్రభాకరన్ చనిపోయారంటూ 2009 మే 18న శ్రీలంక ఆర్మీ ప్రకటించింది. ప్రభాకరన్ మృతదేహం ఫోటోలను కూడా విడుదల చేసింది. ప్రభాకరన్ కుమారుడు కూడా చనిపో యాడని తెలిపింది. ముల్లైతీవు ప్రాంతంలో శ్రీలంక సైన్యంతో జరిగిన పోరులో ప్రభాకరన్ చనిపోయారని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇన్నేళ్ల తర్వాత ప్రభాకరన్ బతికే ఉన్నారంటూ నెడుమారన్ చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో కలకలం రేపుతున్నాయి.

# అమెరికా గగనతలంలోకి వస్తున్నవి గ్రహాంతర జీవులేనా?



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** గగనతలంలో అనుమానాస్పద వస్తువుల కదలికలు అమెరికాను కలవరపెడుతున్నాయి. వరుసగా మూడో రోజు నింగిలో ఎగురుతున్న గుర్తుతెలియని వస్తువులను అగ్రరాజ్యం కూల్చేసింది. మిచిగాన్ రాష్ట్రంలోని హ్యూరన్ సరస్సుపై ఆదివారం 20వేల అడుగుల ఎత్తులో కల్పించిన ఆ వస్తువును ఎఫ్-16 యుద్ధ విమానంతో కూల్చేసినట్లు పెంటగాన్ మీడియా కార్యదర్శి వెల్లడించారు. చైనాకుచెందిన ఓ అనుమానిత బెలూన్‌ను ఇటీవల అమెరికా ధ్వంసం చేసిన విషయం విదితమే. ఆ తర్వాత కొద్ది రోజులు నుంచి ఇలాంటి అనుమానాస్పద వస్తువుల కదలికలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయి. గత శుక్రవారం అలస్కాలో, శనివారం కెనడాలోని యూకాన్ ప్రాంతంలో ఈ గుర్తుతెలియని వస్తువులు కల్పించగా, అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశాలతో యుఎస్ మిలిటరీ వాటిని కూల్చేసింది. తాజాగా మిచిగాన్ రాష్ట్రంలో కూల్చివేత జరిగింది. పౌర విమానాల రాకపోకలకు ముప్పుగా భావించి ఆ వస్తువును కూల్చేసినట్లు పెంటగాన్ తెలిపింది. అయితే ఆ శకలాల నుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపింది. అయితే ఆ శకలాలనుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపింది.

అయితే ఈ మూడు వస్తువులు ఏంటీ? అవిఎక్కడి నుంచి వచ్చాయి అనే దానిపై ఇంత వరకూ ఎలాంటి సమాచారంలేదు. ప్రస్తుతం అమెరికా మిలిటరీ ఆవస్తువుల శకలాలను స్వాధీనం చేసుకునే పనిలో ఉంది. అయితే వరుసగా ఇలాంటి వస్తువులు కనిపిస్తుండడంతో అవన్నీ గ్రహాంతరవాసుల సంబంధించినవి అయి ఉండొచ్చని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిషయం గురించి ఉత్తర అమెరికా గగనతలాన్ని పర్యవేక్షించే యుఎస్ ఎయిర్‌ఫోర్స్ జనరల్ గ్లెన్ వాన్‌హెర్క్‌ను ప్రశ్నించగా, ఆ అనుమానాలను కొట్టి పారేయలేమని ఆయన సమాధానమివ్వడం విశేషం. ఆ వస్తువులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? వాటి లక్ష్యమేంటనేది మేం ఇప్పుడే కచ్చితంగా చెప్పలేం. ప్రస్తుత పరిస్థితుల్లో మేం అన్ని కోణాల్లో ముప్పును అంచనా వేస్తున్నాం. అయితే అవి బెలూన్లు అని కాకుండా వస్తువులనే చెప్పగలం. దానికి కొన్ని కార ణాలు న్నాయి. ఆ వస్తు వులు ఏంటీ అనేది గుర్తించేందుకు ప్రయత్ని స్తున్నాం. ఇంటెలిజెన్స్ నిపుణులు వాటిని గుర్తిస్తారు. అయితే వీటి వెనుక ఎలాంటి అనుమానాలనూ ప్రస్తుతానికి కొట్టి పారేయలేం అని వాన్‌హెర్క్ తెలిపారు.


## గూగుల్‌కు బాంబు బెదిరింపు కలకలం

**ముంబై, ఫిబ్రవరి 13:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. మహారాష్ట్ర పుణెలోని గూగుల్ కార్యాల యంలో బాంబు పెట్టినట్లు ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లో ఉన్న గూగుల్ ఆఫీస్‌కు కాల్ రావడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది పోలీసులు ఫిర్యాదు చేశారు. అయితే సంఘటనా స్థలంలో ఎలాంటి బాంబు లేకపోవడంతో గందరగోళం సద్దుమణిగింది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న గూగుల్ కార్యాలయానికి ఆదివారం రాత్రి కాల్ వచ్చిందని, దీనిపై సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారని తెలిపారు. ఇక ఈ ఫోన్ కాల్ హైదరాబాద్ నుంచి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా కాల్ చేసిన వ్యక్తిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పుణె జోన్ 5 డిప్యూటీ పోలీస్ కమిషన్ విక్రాంత్ దేశ్ ముఖ్ మాట్లాడుతూ, పుణెలోని మంధ్వా ప్రాంతంలోని ఒక బహుళ అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ 11వ ఫ్లోర్‌లో గూగుల్ కార్యాలయం ఉందని, ఆఫీస్ ప్రాంగణంలో బాంబ్ పెట్టినట్లు ఆదివారం రాత్రి ఫోన్ వచ్చిందని చెప్పారు. వెంటనే పోలీస్ శాఖ అలర్ట్ అయిందని, బాంబ్ స్క్వాడ్‌తో గూగుల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిందని, కానీ ఎలాంటి బాబు దొరకలేదని తెలిపారు. హైదరాబాద్ నుంచి ఫేక్ బెదిరింపు కాల్ వచ్చినట్లు గుర్తించామని చెప్పారు.తాగిన మైకంలోఅతడు ఈ కాల్ చేశాడని తెలిపారు. అతన్ని హైదరాబాద్‌లో అరెస్ట్ చేయడం జరిగిందని, ఘటనకు సంబంధించి విచారణ జరు గుతోందని చెప్పారు.



## మా గగనతలంలోనూ అమెరికా బెలూన్లు

### ఆరోపించిన డ్రాగన్ దేశం



**బీజింగ్, ఫిబ్రవరి 13:** అమెరికా గగన తలంలోకి ప్రవేశించిన చైనా నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేయడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెం చింది. ఈ పరిణామాలపై తాజాగా డ్రా గన్ స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యా ఖ్యలు చేసింది. అగ్రరాజ్యం కూడా తమ దేశ గగనతలంలోకి బెలూన్లను పంపిం దని ఆరోపించింది. ఇతరదేశాల గగనతలాల్లోకి అమెరికా కూడా అక్రమంగా ప్రవేశిం చడం అసాధారణమేమీ కాదు. 2022 జనవరి నుంచి పదిసార్లకు పైగా అమెరికా బెలూన్లు మా అనుమతులు తీసుకోకుండా మా గగనతలంలో ప్రయాణించాయి అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆరోపించారు. అయితే ఆ చొర బాట్లపై చైనా ఎలా స్పందించిందని అడగ్గా ఆ ఘటనల్లో మేం చాలా బాధ్యతగా, ప్రొఫెషనల్‌గా ప్రవర్తించాం అని చెప్పడం గమనార్హం. అయితే ఆ బెలూన్లు ఏంటి? ఎందుకు పంపించారన్న వివరాలను మాత్రం వాంగ్ వెల్లడించలేదు. అమెరికాలో కనిపించిన భారీ నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేసిన విషయం తెలిసిందే. క్షిపణి స్థావరాలపై గూఢచర్యం కోసమే ఆ ఎయిర్‌షిప్‌ను తమ దేశంపైకి చైనా ప్రయోగించిందని ఆరోపించిన అగ్రరాజ్యం దాన్ని కూల్చేసింది. అయితే ఈ చర్యను డ్రాగన్ తీవ్రంగా ఖండించింది. అది వాతావరణ పరిశోధనలకు ఉద్దేశించిన బెలూన్ అని, గాలుల ప్రభావం వల్ల దారి తప్పి, అమెరికాకు వెళ్లిందని వాదించింది. ఈ విషయంలో అమెరికా అతిగా స్పందించిందని విమర్శించింది. అయితే ఈ బెలూన్‌ను కూల్చివేసిన తర్వాత ఆ శకలాలను డ్రాగన్‌కు ఇచ్చేందుకు అగ్రరాజ్యం నిరాకరించింది. ఆ బెలూన్‌లో కమ్యూనికేషన్ సంకేతా లను సేకరించగలిగే పరికరాలు ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం వాటిపై అమెరికా దర్యాప్తు సాగిస్తోంది.

## పసిఫిక్ మహాసముద్రంలో పెను తుఫాన్

### విమానాలు రద్దు, స్కూళ్లకు సెలవులు



**అక్లాండ్, ఫిబ్రవరి 13:** దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన పెను తుఫాన్ ధాటికి న్యూజిలాండ్ అల్లకల్లోలానికి గురవుతోంది. అతలాకుతలమవుతోంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ద్వీప దేశాన్ని ముంచెత్తు తున్నాయి. బలమైన ఈదురుగాలులల ప్రభావానికి చివురుటాకులా వణికిపోతోంది. అక్లాండ్ సహా పలు నగరాలు తుఫాన్ బారి నపడ్డాయి. ఈ పరిస్థితుతలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించింది. ముందు జాగ్రత్త చర్యగా పలు చర్యలు తీసుకుంది. ఈ తుఫాన్ పేరు గాబ్రియెల్లె. పసిఫిక్ మహాసముద్రం దక్షిణ ప్రాంతంలో ఏర్పడింది. నార్త్ ఐలండ్‌లోని అతి పెద్ద నగరం అక్లాండ్ వద్ద తీరాన్ని తాకింది. ఈ తుఫాన్ తీరానికి తాకిన సమయంలో 140 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచినట్లు రేడియో న్యూజిలాండ్ తెలిపింది. సౌత్ ఐలండ్‌పైనా దీని ప్రభావం కనిపించింది. వెల్లింగ్టన్, క్రైస్ట్ చర్చ్ సహా పలు నగరాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు పలుకీలక నిర్ణయాలను తీసుకున్నారు. అక్లాండ్‌కు విమాన సర్వీసులను రద్దుచేశారు. అక్లాండ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. షెడ్యూల్ ప్రకారం, ఈ విమానాశ్రయంనుంచి టేకాఫ్ తీసుకోవాల్సిన విమానాలు రద్ద య్యాయి. న్యూజిలాండ్ నార్త్ ఐలండ్‌లోని తీరప్రాంత నగరాలు కోరమాండల్, గిస్ బోర్నె, విటియంగా, కువాటును, వైటై బే, ఒపిటో బే అల్లకల్లోలానికి గురయ్యాయి. ఆయా నగరాల్లో బీచ్‌లను అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఖాళీ చేయించారు. విటియంగా, కోరమాండల్, గిస్ బోర్నె నగరాలు అంధకారంలో చిక్కుకున్నాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ స్తంభిం చిపోయింది. అత్యవసర సేవలను మాత్రమే అందుబాటులో ఉంచిన అక్లాండ్ కౌన్సిల్‌మిగిలిన వాటన్నింటినీ మూసివేసింది. అక్లాండ్‌లో గల అన్ని పాఠశాలలు, యూనివర్శిటీలకు కౌన్సిల్ అధికారులు సెలవు ప్రకటించారు. నార్త్ అక్లాండ్‌లో 15వేల సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు వెక్టార్ కంపెనీ తెలిపింది.

## ఉపాధిహామీ వేతనదారులు ఆధార్ సీడింగ్ చేసుకోవాలి

### డ్వామా పిడి రమేష్ రామన్

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో 70 వేల మంది ఉపాధిహామీ వేతనదారులు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని జిల్లా పిడి రమేష్ రామన్ అన్నారు. రాజవొమ్మంగి మండలంలో 17 మందిలో 3వేల మందికి బ్యాంకుల్లో ఎన్‌పిసిఐ ( నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) చేయించుకున్న తరువాత పనికి రమ్మని చెప్పామని రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏపిఓ సురేష్ కుమార్ సోమవారం ప్రభాతవార్త అడుగగా తెలిపారు. ఈవిషయంపై జిల్లా పిడి రమేష్ రామన్ ను పోన్ లో వివరణ కోరగా అంతమంది ఉండరని తప్పుడు సమాచారం మన్నారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షలు మంది వేతనదారులు పనికి రావడానికి వీలుగా ఎన్‌పిసిఐ పూర్తి అయ్యిందన్నారు.70 వేల మందికి ఆధార్ సీడింగ్, అప్‌డేషన్ అయిన తరువాత ఎన్‌పిసిఐ చేసుకోవాలని వెల్లడించారు. వీరిలో వలస పోయిన వారు, చనిపోయినవారు, రెండు ఆధార్‌కార్డులు ఉన్నవారిని గుర్తిస్తున్నట్లు వివరించారు. రంపచోడవరం డివిజన్ దేవీపట్నంలో పోలవరం ముంపుకు గురౌతున్న 30 గ్రామాలకు చెందిన 35 వేల మంది గోకవరం మండల ప్రాంతానికి వెళ్ళిపోయారు న్నారు. వారు పనులకు వచ్చే అవకాశం లేదన్నారు. జిల్లాలో ఉపాధిహామీ పనులకు వచ్చి చేసుకోవడానికి 98 శాతం మంది అర్హత కలిగేలా చేసామన్నారు.


క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

## క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని,సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి

### ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** క్రీడలు యువతకు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసి డిపో క్రీడామైదానంలో సోమవారం రామిశెట్టి సాయి సంగమేష్ మెమో రియల్ క్రికెట్ టోర్నమెంట్స్‌ను విప్ ఉదయభాను ప్రారంభించారు. కోవిడ్ మహమ్మారిగా విస్తరించిన సమయంలో వైఎస్ఆర్‌సిపి కార్యకర్త రామిశెట్టి సాయి కోవిడ్ బారినపడి మరణించటంతో స్నేహితులు రామలక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈటోర్నమెంట్స్‌ను ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకరరావు, పఠాన్ హఫీజున్నీసా, కౌన్సిలర్లు, నాయకులు వట్టెం మనోహర్, కొలగాని రాము, ఆవాల భవానీప్రసాదు, షేక్ మొహిద్దీన్, బద్దునాయక్, చారుగుండ్ల కొండ, గోగుల వెంకయ్య, శేషం ప్రసాదు, దువ్వల రామకృష్ణ, మారిశెట్టి కోటేశ్వరరావు, చిరంజీవి, డిపో మేనేజర్ ప్రసాదు, పట్టణ ఎస్ఐ బివి రామారావు, క్రికెట్‌కోచ్ రాజేంద్ర, రామిశెట్టి సాయి సంగమేష్ మెమోరియల్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్న ఎస్సీ,ఎస్టీలు!

### రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి

### ఆర్‌పిఐ దక్షిణ భారత అధ్యక్షుడు పి.అంజయ్య

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతావనిలో నాటి నుండి నేటి వరకు ఎస్సీ ఎస్టీలు అన్ని రంగాలలో అణగదొక్కబడుతున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పిఐ) దక్షిణ భారత అధ్యక్షుడు పి.అంజయ్య ఆవేదన వ్యక్తంచేశారు.సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ మన దేశంలో రాజ్యాంగబద్ధ పాలన,అణగారిన కులాల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాల్సి రావడం వారన్నారు.ఆ పథకం ఇప్పుడు లేదని,ఆ విధంగా 27 సంక్షేమ పథకాలను దూరం చేయడం ద్వారా విద్య,ఉద్యోగాలకు దళిత,గిరిజనులు దూరమవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.ఎస్సీ ఎస్టీలను పాలకులు కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్ప వారికి రాజ్యాంగబద్ధంగా వచ్చిన హక్కులను అమలు చేయడంలేదని దుయ్యబట్టారు.అందుకే రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని, ఎస్సీ ఎస్టీల హక్కులు,చట్టాలను



అత్యంత బాధాకరమన్నారు.షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు సంబంధించి రాష్ట్రంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్య,అభివృద్ధి,ఎస్సీ కార్పొరేషన్ నిధులు, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను బడ్జెట్‌లో కేటాయించే విషయంలో కానీ,ఖర్చు చేసే విషయంలో కానీ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు.పాలకుల అనాలోచిత నిర్ణయాలు,నిర్లక్ష్యం వలన దళితులు,ఆదివాసీలు,బడుగు బలహీనవర్గాలు అణచివేతకు గురవుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 27 ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దు చేసిందని మండిపడ్డారు.గత ప్రభుత్వంలో విదేశీ విద్యకు దళిత, గిరిజనులకు 15 లక్షల నుండి 25 లక్షల వరకు ఒక్కో విద్యార్థికి కేటాయించే రాజ్యాంగబద్ధంగా అమలు చేయాలని, 41ఏ సిఆర్‌పిసి నోటీసు ద్వారా స్టేషన్ బెయిల్ ఇచ్చి ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రక్రియను నిలుపుదల చేసి దోషులను శిక్షించాలనే డిమాండ్లతో ఈనెల 17న స్థానిక బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్యభవన్ నందు దళిత గిరిజన జేఏసి రాయలసీమ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఏసి చైర్మన్,విశ్రాంత ఐఏఎస్ అధి కారి టి.గోపాలరావు హాజరవుతున్నట్లు అంజయ్య తెలియచేశారు. ఈ సమావేశంలో నేతలు గిరి, కృష్ణవేణి, చందమామల కోటయ్య,గొడుగుచింత గోవిందయ్య, సుబ్రహ్మణ్యం, రామచంద్రయ్య, అమర్నాథ్,డా॥ఎం. ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.


శ్రీశైల మల్లన్నకు పట్టువస్త్రాల సమర్పణలో ఇంద్రకీలాద్రి ఆలయ పాలకమండలి చైర్మన్, ఆలయ ఈవో, పాలకమండలి, వేదపండితులు, వైదిక కమిటీ

## శ్రీశైల మల్లన్నకు ఇంద్రకీలాద్రి నుండి పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ ఇంద్రకీలాద్రి, దుర్గామల్లేశ్వర దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగాశ్రీశైలం మల్లిఖార్జున స్వామివారికి ఇంద్రకీలాద్రి తరపున సోమవారం ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు, అర్చక బృందముతో శ్రీశైల దేవస్థానమునకు విచ్చేయగా వారికి ఆలయ ఈవో లవన్న ఆలయ మర్యాదలతో స్వాగతించగా, ఇంద్రకీలాద్రి తరపున శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామివార్లకు పట్టు వస్త్రాలు అందచేశారు. వీరికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా శ్రీశైలం ఆలయ ఈవో లవన్న స్వామి అమ్మవార్ల చిత్రపటము, శేషవస్త్రము, ప్రసాదము అందచేశారు. ఈ పట్టు వస్త్ర సమర్పణలో పాలక మండలి సభ్యులు కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, దేవిశెట్టి బాలకృష్ణ, బచ్చు మాధవీకృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, నిడమానూరి కళ్యాణి, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, అల్లూరి కృష్ణవేణి, తొట్టడి వేదకుమారి, ఆలయ వైదిక కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస శాస్త్రి, ఈఈ ఎల్. రమాదేవి, వేదపండితులు, అర్చకులు, తదితర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన గుడిపాటిగోపాలరావు కుటుంబసభ్యులు రూ. 1,00,116/-లు విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు.వారికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు.



# రాష్ట్రస్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీల విజేత ప్రకాశం

**కోవూరు(నెల్లూరు),ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరులోని గాదిరాజు గార్డెన్స్ గత మూడు రోజుల నుంచి జరిగిన రాష్ట్రస్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీల్లో ప్రకాశం జట్టు ప్రథమస్థానాన్ని కైవసం చేసుకుని 80 వేల రూపాయల నగదు, వెండి కప్పును కైవసం చేసుకుంది. ఆదేవిధంగా రెండవ స్థానాన్ని నెల్లూరు జట్టు 50 వేల నగదు, వెండికప్పును గెలుచుకున్నారు. ఫైనల్ పోటీలో ప్రకాశం జట్టు 25 పాయింట్లు సాధించగా.. నెల్లూరు జట్టు 20 పాయింట్లు సాధించి ఓటమి పాలైంది. ఆదేవిధంగా కృష్ణా-తూర్పు గోదావరి జిల్లాల మధ్య జరిగిన పోటీల్లో కృష్ణా జిల్లా 27 పాయింట్లు, తూర్పు గోదావరి జిల్లా 19 పాయింట్లు సాధించింది. మూడవ స్థానాన్ని తూర్పు గోదావరి జిల్లా కైవసం చేసుకుని 30 వేల రూపాయల నగదు, వెండికప్పును కైవసం చేసుకున్నారు. నాల్గవ బహుమతి కృష్ణా జట్టు 20 వేల రూపాయలు, వెండికప్పును కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ వీరిచలపతి రావు, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి వీర్ల అంకయ్య, ఉపాధ్యక్షుడు రంగారావు, రాష్ట్ర కబడ్డీ రెఫరీస్ బోర్డు చైర్మన్ బాల స్వామి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లవకుమార్, ఉపాధ్యక్షుడు దేవేష్ జాన్సన్, సంయుక్త కార్యదర్శి జె. విజయానంద్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి దారా విజయబాబు, తదితరులు ఉన్నారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సౌజన్యంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా అనంతపూర్, కర్నూల్, తదితర ప్రాంతాల నుంచి వచ్చినఅంపైర్లుగా ఆర్. రమణయ్య, బి. రామ కృష్ణ, ఎన్. మంగరాజు, పి. బసవయ్య, కె.గోపిరాజు, పి. నరేంద్ర, ఎస్.గంగాధర్, ఏ.హరికృష్ణలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.


రాష్ట్రస్థాయి మొదటి బహుమతి సాధించిన విజేత ప్రకాశం జట్టుకు, రెండవ బహుమతి సాధించిన నెల్లూరు జట్టుకు బహుమతి పంపిణీ చేస్తున్న దృశ్యం

# మహిళా సాధికారత అందరి బాధ్యత

### జాతీయ సదస్సులో విసి ఆచార్య పట్టేటి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** సమాజంలో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా సాధికారత పొందుతున్నా హింసలు కూడా జరుగుతుండటం బాధాకరమని ఏఎన్‌యు


సదస్సు సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్, రెక్టార్ వరప్రసాదమూర్తి తదితరులు

వీసి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ఆర్థిక సహకారంతో వైలెన్స్ యాన్ ఇంపిడిమెంట్ టు ఉమెన్ ఎంపవర్‌మెంట్ అనేఅంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు సోమవారం వర్సిటీలోని బాలమోహన్ దాస్ సెమినార్ హాల్‌లో ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసి రాజశేఖర్ మాట్లాడుతూ మహిళలపై హింస అనేది అనాదిగా వస్తున్నదేనన్నారు. పురుషుల దృష్టిలో మహిళలపై ఎప్పటికీ చులకనభావం ఉందని వారిని ఒక ఉత్పత్తి కేంద్రంగా పరిగణి స్తున్నారని వాపోయారు. ఇది ఎంత వరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. ఇటువంటి ఆలోచ నలతో మహిళలను కించపరుస్తు న్నారని పేర్కొన్నారు. చాలా మంది హింసలోకి బలవంతంగా నెట్టబ డుతున్నారన్నారు. ఇందుకు రేసిజం, క్యాస్టిజం ప్రధాన భూమి కపోషిస్తున్నట్లు పలు సర్వేలు చెప్తున్నాయని అన్నారు. దీంతో మహిళా సాధికారత దూరమౌతుం దన్నారు. అయితే మహిళలను గౌరవించేవారు కూడా ఉన్నారన్నారు. ఫ్రెంచ్, బ్రిటీష్, ఆసియా దేశాలకు చెందిన ప్రముఖ రచయితలు కూడా మహిళా సమస్యలపై వారి రచనల ద్వారా సమాజంలో మార్పులకు శ్రీకారం చుడుతున్నారన్నారు. ఇటువంటి సదస్సుల ద్వారా మహిళలపై జరుగుతున్న హింసలకు కారణాలను అంతర్జాతీయ స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. అప్పుడు వారు పూర్తిస్థాయిలో సాధికారత సాధించేందుకు అవకాశాలుంటాయన్నారు. కీలకోపన్యా సకులుగా పాల్గొన్న హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ ఆచార్య సీలా నారాయణన్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఎంతోమంది మహిళలు హింసకు గురౌతున్నారన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగాలలో రాణించినప్పుడు సాధికారత సాధ్యమౌతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది నీరూ మిశ్రా మాట్లాడుతూ మహిళా చట్టాలపై మాట్లాడారు. ప్రతీ మహిళా వారికి ఉన్న చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళల రక్షణకు ఎన్నో చట్టాలున్నాయని గుర్తు చేశారు. ఎన్‌జి రంగా వర్సిటీ నుంచి పాల్గొన్న ఆచార్య చైతన్య కుమారి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసలపై జరిగిన అధ్యయనాలను విశదీకరించారు. కుటుంబం నుంచే మహిళలను గౌరవించే సాంప్రదాయం రావాలని సూచించారు. డా॥ప్రభాకరరావు మాటా్లడుతూ మహిళలు శారీరకంగా, మానసికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. సదస్సు డైరెక్టర్ డా॥కె.శాంతిశ్రీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసలపై, వారి సాధికారతపై ఎదురౌతున్న ఆటంకాలపై సదస్సు నిర్వహిస్తున్నామని సదస్సును అర్థవంతమైన లక్ష్యాల సాధనకు కృషిచేస్తామన్నారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.రవిశేఖర్, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డా॥ బట్టు నాగరాజు, పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు, డా॥ బ్రహ్మాజీరావు, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ, బిజెపి హయాంలో అభివృద్ధికి నోచుకోని సాగునీటి ప్రాజెక్టులు

### పోలవరానికి నిధులివ్వకుండా మొండికేసిన కేంద్రం

### ఎన్నికల లబ్ధికోసమే అప్పర్‌భద్రకు 5,300 కోట్లు

### అప్పర్‌భద్రనిర్మిస్తే రాయలసీమ ఎడారికాక తప్పదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో:** గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఒక్క నీటి ప్రాజెక్టు కూడా అభివృద్ధికి నోచుకోలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఏపి సాగునీటి ప్రాజెక్టులపై 8 రోజుల పర్యటనలో భాగంగా సోమవారం రామకృష్ణ నేతృత్వంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం కర్ణాటక రాష్ట్రం తుంగభద్ర రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు సక్రమంగా నిధులు కేటాయించడం లేదని తద్వారా ఏ ఒక్క ప్రాజెక్టు పనులు పూర్తి కావడం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించేదేకానీ నిధులు కేటాయించకుండా జాప్యం చేస్తోందని మండి పడ్డారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్కడికక్కడ పనులు ఆగిపోయి నర్వాసితులకు సైతం పరిహారం అందలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇది చాలదన్నట్లుగా గోరుచుట్టు మీద రోకలి పోటులా కేంద్ర ప్రభుత్వం అప్పర్ భద్రా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.5,300 కోట్లు నిధులు కేటాయించి ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తోందని ఏకరువు పెట్టారు. అప్పర్‌భద్ర నిర్మాణం జరిగితే ఏపిలో త్రాగునీరే కాకుండా లక్షల ఎకరాలకు సాగునీరు అందకుండా ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అప్పర్ భద్రకు నిధులు కేటాయించి ఎపికి అన్యాయం చేశారని బిజెపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇప్పటికే రాష్ట్రానికి కేటాయించిన నీరు సక్రమంగా రావడం లేదని విచారం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజక్టుకు న్యాయం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వ కుండా కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశ్యంతోనే అప్పర్ భద్రాకు నిధులు కేటాయించిందని తూర్పా రబట్టారు. కనీసం ఇప్పటి వరకు పోలవరానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు సైతం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం.. అటు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తాగునీరు, సాగునీరు ప్రాజెక్టులపై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర నాయకత్వ బృందం తుంగభద్ర డ్యాం నుంచి శ్రీకాకుళం పలాస నీటి ప్రాజెక్టు వరకు అన్ని ప్రాజెక్టులను 8 రోజులపాటు పరిశీలిస్తామన్నారు. అనంతరం ప్రాజెక్టుల వారీగా నివేదికలు తయారు చేసి అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో చర్చిస్తామన్నారు. అనంతరం నీటి ప్రాజెక్టులన్నీ పునరుద్దరించే విధంగాకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. అనేక సందర్భాల్లో వేలాది టిఎంసిల నీరు వృథా సముద్రంలో కలిసి పోతుందని ఇంతజరుగుతున్నా రాష్ట్రప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, ఓబులేసు, ఈశ్వరయ్య, జంగాల


మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అజయ్‌కుమార్, అక్కినేని వనజ, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు, చేతివృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, కర్నూలు జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, సంజీవప్ప, కేశవరెడ్డి, శ్రీరాములు, లింగమయ్య, రామకృష్ణ, రమ, రాజేష్‌గౌడ్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య, నాయకులు రాధాకృష్ణ, సుంకయ్య, రంగన్న, రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారు

### గత ఎన్నికల్లో ఓడింది టిడిపి కాదు, ఆంధ్రరాష్ట్రం: వైఎస్సార్సీపై నారా లోకేష్ ధ్వజం

**పుత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను ప్రాధేయపడి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. గత మూడున్నర ఏళ్లలో ముఖ్యమంత్రి విపరీత విధానాలు, పరిపాలన వల్ల గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోలేదని, ఆంధ్రరాష్ట్రం ఓడిపోయిందని అర్థమవుతోందని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా తిరుపతి జిల్లా నగరి నియోజకవర్గంలోని పుత్తూరు మునిసిపాలిటీ పరిధిలోని చినరాజు కుప్పం వద్ద సోమవారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తన పాదయాత్రకు వచ్చే వేలాది మంది జనాని న్ చూసి విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, ఐపిఎస్ అధికారి రఘురామిరెడ్డి గడగడ వణుకుతున్నారన్నారు. లండన్ నుంచి తెప్పించుకున్న మందులు కూడా జగన్‌కు పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. వందల మంది పోలీసులతో తన పాదయాత్రకు ఆటంకాలు సృష్టిస్తున్నారని మూడున్నర ఏళ్ల పాలనలో జగన్ ఏం పీకాడో తెలియదుకాని, తాను బహిరంగ సభలో మాట్లాడకుండా మైక్ మాత్రం పీకాడని తెలిపారు. పదో తరగతి ఫెయిలైన జగన్‌కే అంత తెలివి వుంటే


పుత్తూరులో పాదయాత్ర చేస్తున్న లోకేష్

అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్న తనకు ఇంకెంత తెలివి వుండాలన్నారు. జగన్ తన మైకు మాత్రమే పీక్కున్నాడని, పేదల కోసం, న్యాయం కోసం మాట్లాడే తన గొంతును మాత్రం కాదని తెలిపారు. పాదయాత్రలో ఇప్పటికే తనపై 20 కేసులు పెట్టారని, 400 రోజుల పాదయాత్రలో తనపై 400 కేసులు పెట్టుకోవాల్సిందిగా జగన్‌కు బంపర్ ఆఫర్ ఇస్తున్నానని సవాల్ విసిరారు. అవినీతి కేసుల్లో జైలుకెళ్లిన జగన్ పాదయాత్రలో 9 మంది మృతి చెందినా తమ ప్రభుత్వంలో ఇబ్బంది పెట్టలేదని, తన యాత్రకు మాత్రం జిఓ నెంబరు 1 రిలీజ్ చేసి రూల్స్ పేరిట ఇబ్బంది పెడుతున్నారన్నారు. జగన్‌ది రాజారెడ్డి రాజ్యాంగం అయితే తనది మాత్రం అంబేద్కర్ రాజ్యాంగమని పేర్కొన్నారు. పోలీసులకు చాలా నెలలుగా టిఎ, డిఎ, మెడికల్ బిల్లులు ఇవ్వలేదని దీని వల్ల ఒకొక్క కానిస్టేబుల్ రూ. 75,000 వేలు నష్టపోతున్నారని తెలిపారు. కడపలో వున్న అన్నమయ్య సాగు నీటి ప్రాజెక్ట్ తెగిపోయి 60 మంది మృతి చెందితే ఇప్పటికీ వారికి పరిహారం పూర్తి స్థాయిలో అందలేదని తెలిపారు. వంద కోట్లు ఖర్చు పెడితే పూర్తయ్యే హంద్రీ-నీవా ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయన్నారు. ఆ మేరకు తెలుగుదేశం పార్టీని ఆదరించి ప్రజలంతా ఓట్లేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. సమావేశంలో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ ఇంకా పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.


## నేటి నుంచి పలు రైళ్లకు అదనపు బోగీలు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** పేద, మధ్య తరగతి ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే సోమవారం నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు రైలు సర్వీసులకు అదనంగా సెకండ్ క్లాస్ జనరల్ తరగతి బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి-మన్నార్‌గుడి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 17407/08పామని త్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్ తోపాటు, గుంటూరు-విశాఖపట్నం-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17239/40 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనంగ మరోమూడు సెండ్‌క్లాస్ జనరల్ తరగతి బోగీలను ఏర్పాటుచేశారు. అలాగే గుంటూరు- వికారాబాద్- గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 12747/48పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు, తిరుపతి-కదిరిదేవర పల్లి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు అదనంగా మరో సెండర్ క్లాస్ జనరల్ బోగీలను ఏర్పాటు చేశారు. తిరుపతి-గుంతకల్లు-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07656/55 ప్రత్యేక పాసింజర్ రైళ్లతోపాటు, గుంతకల్లు-చిక్‌బజార్-గుంతకల్లుల మధ్య తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు అదనంగా మరో రెండు సెకండ్‌క్లాస్ జనరల్ తరగతి బోగీలను ఏర్పాటు చేస్తామన్నారు.

## గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గం పనులతో మరికొన్ని రైళ్ల నిర్వహణకు బ్రేక్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో మునుమాక, శావళ్యపురం, సంతమంగళూరు రైల్వే స్టేషన్ల మధ్య యుద్ధం ప్రాతి పదికన జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం, ప్రి-నాన్ ఇంటర్‌లాకింగ్, నాన్ ఇంటర్‌లాకింగ్ సాంకేతిక పనులకారణంగా ఈ మార్గంలో తిరిగే మరికొన్ని రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్07067 త్రై వీక్లి ఎక్స్‌ప్రెస్‌ను, ఈనెల 14 ,16, 18, 21, 23, 25, 28 తేదీల్లో రద్దు చేశారు. అలాగే కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 15, 17, 19, 22, 24, 26మార్చి 01 తేదీలలో, గుంటూరు నుంచి కాచి గూడ వెళ్లే నెంబర్ 17251రోజు వారి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 28 వరకు, కాచిగూడ నుంచి గుం టూరు వెళ్లే నెంబర్ 17252 రోజు వారి ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 1 వరకు, కాచిగూడ నుంచి మెదక్ వెళ్లే నెంబర్07577 రోజువారి ఎక్స్‌ప్రెస్ రైలును, మార్చి 1 వరకు, మెదక్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07578 రోజువారి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 1 వరకు రద్దుచేశారు. అలాగే గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17253 రోజువారి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 19 నుంచి 28 వరకు, సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 రోజు వారి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 18 నుంచి 27 వరకు గుంటూరు-దొనకొండలమధ్య పాక్షికంగా రద్దు చేశారు.గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెం బర్ 17261రోజు వారి ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 19 నుంచి 28 వరకు, తిరుపతి నుంచి గుంటూరు వెళ్లేనెంబర్ 17262 డైలీఎక్స్‌ప్రెస్ రైలుసర్వీసులను ఈనెల 18నుంచి27వరకు గుంటూరు-మార్కాపురం మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# తాడేపల్లి అంధయువతి హత్య శాంతి భద్రతల వైఫల్యం: పవన్



**విజయవాడ, ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తాడేపల్లి అంధయువతి హత్య పూర్తి శాంతి భద్రతల వైఫల్యమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే రాష్ట్రంలో పదే,పదే ఆడపిల్లల హత్యలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంఓ ఆడబిడ్డలకు అసలు రక్షణ ఉందా అని ఆయన ట్వీటరు వేదికగా ప్రశ్నించారు.తాడేపల్లి అసాం ఘిక శక్తులకు,గంజాయికి అడ్డాగా మారిం దన్నారు.తాడేపల్లిలోనే గతంలో జరిగిన రేప్ కేసులో ఇప్పటికి నిందితున్ని పోలీసులు పట్టుకోలేక పోయారన్నారు.తన నివాసం పరిసరాల పరిస్థితులనే సీఎం జగన్ సమీక్షిం చుకోలేకపోతే ఎలా? అన్నారు.తల్లి పెంపకంలో లోపం ఉందని చెప్పే ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో ఉందానన్నారు.ఈ విషయంలో మహిళా కమీషన్ ఏమీ చేస్తుందని ప్రశ్నించారు. గంజాయికి కేరాఫ్ అడ్రసుగా ఆంధ్రప్రదేశ్‌ని మార్చారు.ఇన్ని జరుగుతన్నా మనంగా ఉండే నాయకుడు కోటలో ఉన్నా,పేటలో ఉన్నా ఒక్కటే అన్నారు.యువతిని కిరాతకంగా చంపిన మృగాడిని కఠినంగా శిక్షించాలన్నారు.ఇలాంటా దారుణ సంఘటనలపై అన్ని వర్గాల ప్రజలు స్పందించాలన్నారు.

# ఆడపిల్లల జోలికి వస్తే తాట తీస్తాం

## మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ

### టిడిపి నాయకుల దాడిలో గాయపడిన కుటుంబాన్ని పరామర్శించిన చైర్‌పర్సన్

### నిరంతర గస్తీ,పోలీస్ పికెట్ ఏర్పాటు చేయమని సిపికి ఆదేశాలు

### వినోద్‌జైన్ విషయంలో చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదు?

**విజయవాడ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** ఓ వివాహితను ఈవ్‌టీజింగ్ చేయడమే కాకుండా ఆమెపై చాకుతో ఇష్టానుసారంగా టిడిపికి చెందిన అన్నదమ్ములు దాడి చేసిన ఘటన విజయవాడ, వించిపేటలో జరిగింది. సోమవారం ఉదయం మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ భాధితురాలి ఇంటికి చేరుకుని ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇక్కడ నిరంతర గస్తీని ఏర్పాటు చేయాలని నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణాటాటాను ఆమె ఆదేశించారు. నరేష్ అనే వ్యక్తి పట్టపగలు ఒక వివాహితను ప్రతి రోజు రోడ్డు మీద నువ్వు నాకు లొంగిపోతావా?లేదా? అని వేధిస్తుంటే ఆమె భరించలేక చివరికి ఒక రోజు పోలీస్ ఇంట్లో వాళ్ళకు చెప్పుకుందని, భర్తకు,అత్తమామలకు ఈ వేధింపుల గురించి చెబితే టిడిపి పార్టీ నాయకుడని చెబుతున్న రమణ తమ్ముడు నరేష్ ఇంటికి వెళ్ళి ఇది సరైనదేనా అని ప్రశ్నించినందుకు వాళ్ళందరూ కలిసి రాత్రి భాధితురాలి ఇంటిపై దాడి చేశారని, రాళ్ళతోటి,లైట్లు పగులగొట్టి, కత్తులతో సదరు మహిళను చంపబోయారని,అడ్డు వెళ్ళిన ఆమె అత్త చెయ్యి నరికారని ఆమె తెలిపారు. ఇంకా ఇద్దరు,ముగ్గురికి కూడ చేతులు కాళ్ళు నరికారని, వాళ్ళంతా ప్రాణాపాయస్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. కాల్‌మనీ,సెక్స్ రాకెట్ విషయంలో చాలా ఆగడాలు జరుగుతున్నాయని,చాలా పెద్ద ఎత్తున ఆ రోజుల్లో టిడిపి పార్టీ నాయకులు ఉండి ఈ దందాని నడిపిస్తున్నారని తెలియవచ్చిందన్నారు.

విజయవాడ నగరంలో ఇంకా ప్రక్షాళన జరగాల్సి ఉందని,రౌడీయిజం ముసుగులో కుటుంబాలతో ఆడుకుంటున్నారని ఆమె విమర్శించారు. ఈ గూం డాయిజానికి పుల్‌స్టాప్ పడాల్సిన అవసరం ఉందన్నారు. విజయ వాడలో కాల్‌మనీ,సెక్స్ రాకెట్‌ల నుండైన గుణపాఠాలు నేర్చుకో లేదన్నారు. ఒక ప్రత్యేకమైన పోలీస్ పికెట్‌ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని తాను కమీషనర్‌కు సూచించానన్నారు.ఈ కుటుంబానికి తాము అండగా ఉంటా మని,ఏదో కేసే కదా మళ్ళా బయటకు వస్తాం,మీ అంతు చూస్తాం అని బెదిరింపులకు దిగితే తాట తీస్తామన్నారు. బాధ్యులందరినీ అరెస్ట్ చేశారని, కఠినమైన హత్యాయ త్నంతో పాటు అనేక సెక్షన్ల క్రింఆద కేసు నమోదు అవుతుందని, కఠిన శిక్ష పడటానికి పూర్తి చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా ఒక నిరంతర గస్తీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

పోలీసు వైఫల్యం ఉంటే దాని పైన కూడ చర్యలు తీసుకుంటామన్నారు. దీనికి టిడిపి పార్టీనే భాధ్యత వహించాలని, విజయవాడ నగరంలో ఒక 14 సంవత్సరాల అమ్మాయి ప్రాణాలను బలిగొన్న నాయకుడిపై మాట్లాడకపోవడంతో ఇవ్వాల అట్లాంటి వారు అనేక మంది చెలరేగిపోతున్నారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా అందరం కలిసి ఉమ్మడిగా చర్యలు తీసుకోవాలన్నారు. ఘటనపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు తదితరులు ఆమెతో పాటు వెళ్లి బాధితులను పరామర్శించారు.



బాధితులను పరామర్శిస్తున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ

# 20 నుంచి జగనన్నే మా భవిష్యత్తు పేరిట వైఎస్సార్సీ ఇంటింటి ప్రచారం





కె కె రాజు, ముత్తంశెట్ట శ్రీనివాసరావు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు అంతా సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను. చేపట్టిన అభివృద్ధి పనులను ఇంటింటికి తీసుకెళ్లేందుకు అధికార పార్టీ ప్రచార కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో ఈనెల 20 నుంచి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో జగనన్నే మా భవిష్యత్తు పేరుతో ప్రచారం చేపట్టనున్నట్లు వైసీపీ నేతలు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం సాయంత్రం తాడేపల్లిలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, కోఆర్డినేటర్ల సమావేశంలో ప్రధానంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. గతంలో నిర్వహించిన సమావేశాల్లో శాసనసభ్యులు, సమన్వయకర్తల పనితీరును కొలబద్దగా తీసుకొని రా ్యంకులు ఇవ్వడం జరిగేది ఈ సమావేశంలో కూడా శాసనసభ్యులు సమన్వయకర్తలు రా ్యంకులు ఇచ్చారు. మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మొదటి 10 ర్యాంకుల్లో ఉండడం విశేషం, ఈ విషయానిన సీఎం స్వయంగా ప్రకటించడంతో వారిద్దరి ఆనందానికి అవధులు లేవు.ఇదే తరహాలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయడు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందించారు. ఈ నేపథ్యంలో జగన్మోహన్‌రెడ్డి ప్రసంగిస్తు ఉత్తరాంధ్ర జిల్లాల సొత్ వెనుకబడి వుందని అసంతృప్తిని వ్యక్ ్ం చేశారు. కె కె రాజుకు విశాఖపట్నం ఉత్తర నియోజవకర్గం టికెట్ ను ఇప్పటికే ఖరారు చేయగా ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు టికెట్ ఖరారు చేయాల్సి ఉంది, గత మూడు నెలలుగా వీరిద్దరూ నిత్యం నియోజకవర్గం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంతో విజయవంతం అయ్యారు. పార్టీ శ్రేణులు ఇతర నేతలతో సమన్వయం చేసుకుంటూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి కొత్తదనాన్ని తీసుకొ చ్చారు. ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకర్షిం చడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఇద్దరికీ ముఖ్యమంత్రి వద్ద మంచి మార్కులు వచ్చాయి. దీంతో ఆయా నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తప రుస్తున్నాయి. ఈ సందర్భంగా ఇతర నాయ కులకు కూడా పార్టీని ప్రజలలో మరింత బలోపేతం చేయడానికి పార్టీ నాయకులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి మరింత ఉత్సాహాన్ని నింపారు.

# జిఓ 317 ఉపాధ్యాయుల నుంచి 6,982 దరఖాస్తులు

## నేటి వరకు బదలీలకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 317 జీవో మూలంగా బదలీలు కాబడిన ఉపాధ్యాయుల నుంచి కూడా ప్రస్తుతం జరుగుతున్న బదలీలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆదివారం నుంచే స్వీకరిస్తున్నారు. సోమవారం మధ్యాహ్న 2.30 గంటల వరకు 6982 దరఖాస్తులు వచ్చినట్లు పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన తెలిపారు. జీవో 317లో వేరే జిల్లాకు బదలీ అయిన ఉపాధ్యాయులకు పూర్వ జిల్లా సర్వీసును పరిగణనలోకి తీసుకొని బదలీలకు దరఖాస్తు చేసుకోవడానికి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మొదటి రోజైన ఆదివారం 2866 దరఖాస్తులు రాగా.. సోమవారం మధ్యాహ్నం వరకు 6982 దరఖాస్తులు వచ్చాయి. నేడు(మంగళవారం) కూడా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఈ దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకున్న అనంతరం 16, 17 తేదిల్లో వారి సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 18 నుంచి 20 వరకు సీనియారిటీ లిస్టుపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. 21, 22 తేదిలోన తుది సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 23న హెడ్మాష్టర్స్‌కు ఎడిట్ ఆప్షన్ అవకాశం కల్పించారు. 24న హెడ్మాష్టర్స్ బదలీలు చేస్తారు. 25న హెడ్మాష్టర్స్ బదలీల అనంతరం ఖాళీలను ప్రకటిస్తారు. 26 నుంచి 28 వరకు స్కూల్ అసిస్టెంట్స్‌కు హెడ్మాష్టర్స్‌గా పదోన్నతులు కల్పిస్తారు. మార్చి 1, 2 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టు ప్రకటించడం.. స్కూల్ అసిస్టెంట్స్ బదలీలకు వెబ్ ఆప్షన్లు కల్పిస్తారు. మార్చి 3న ఎడిట్ ఆప్షన్ కల్పించారు. మార్చి 4, 5 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ బదలీలను చేపడతారు. మార్చి 6న స్కూల్ అసిస్టెంట్స్ ఖాళీల వివరాలను ప్రకటిస్తారు. మార్చి 7 నుంచి 9 వరకు ఎస్‌జీటీల నుంచి ఎస్ఏలుగా ప్రమోషన్లను చేపడతారు. మార్చి 10 నుంచి 12 ఎస్‌జీటీల వెకెన్సీల లిస్టును ప్రకటించి.. బదలీలకు వెబ్ ఆప్షన్లను ఇస్తారు. మార్చి 13న ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు. మార్చి 14న ఎస్‌జీటీల బదలీలను చేపడతారు. మార్చి 16 నుంచి 30 వరకు అన్ని రకాల అభ్యంతరాలను స్వీకరిస్తారు. మార్చి 14తో బదలీలు, పదోన్నతుల మొత్తం పక్రియ ముగియనుంది.

# విద్యార్థి ఆత్మహత్యపై విచారణ జరిపించాలి

## నిబంధనలు పాటించని కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి: పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలోని ఒక కార్పొరేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవానలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పరుశురాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కన్నా డిమాండ్ చేశారు. ఆత్మహత్యలకు నిలయాలుగా మారుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించి.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి కళాశాలలో సైకాలజిస్టులను, డాక్టర్స్‌ను అందుబాటులో ఉండే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ర్యాంకుల వేటలో ప్రాణాలను వదులుతున్న విద్యార్థులను ప్రభుత్వం కాపాడి.. వారికి మనోస్థైర్యంనింపే విధంగా తగు కార్యాచరణ తీసుకోవాలన్నారు. నిబంధనలను పాటించని కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని గతంలో కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఆత్మహత్యలపై వేసిన ప్రొఫెసర్ నీరదారెడ్డి కమిటీ సిఫారసులను బహిర్గతం చేసి కొర్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలను అరి కట్టాలని డిమాండ్ చేశారు.విద్యార్థి ఆత్మహత్యపై విచారణ జరిపి కుటుం బానికి న్యాయం చేయాలని పరుశురాం, విజయ్ కన్నా డిమాండ్ చేశారు.

# మేకలు, గొర్రెలకు కేంద్రం 50 శాతం సబ్సిడీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మాంసం ఉత్పత్తులను పెంచేందుకుగాను కేంద్రం 50 శాతం సబ్సిడీని ఇస్తోంది. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారాఈ పథకం కింద యూనిట్ విలువ 12 లక్షల రూపా యల నుండి కోటి రూపాయల వరకూ మం జూరు చేయ నున్నట్లు కేంద్ర పశుసంవర్ధక మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ మొత్తంలో 50 శాతం సబ్సిడీని కూడా అం దిస్తోంది. యూనిట్లను 5 విభాగాలుగా కేటాయిం చారు. 105 గొర్రెలకు 12 లక్షల రూపాయలు, 210 గొర్రెలకు 40 లక్షల రూపాయలు, 315 గొర్రెలకు 60 లక్షల రూపాయలు, 420 గొర్రెలకు 80 లక్షల రూపాయలు, 525 గొర్రెలకు కోటి రూపాయల వరకూ విభజించారు.

# అదానీ కుంభకోణంపై జెపిసి వేయాలి

## తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని డిమాండ్



రిజర్వు బ్యాంక్ ఎదుట ఆందోళన చేస్తున్న సిపిఐ నేతలు

**హైదరాబాద్(సైఫాబాద్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అదానీ కుంబకోణంపై జాయింట్ పార్ల మెంటరీ కమిటీ వేయడానికి ప్రధాని నరేంద్రమోదీకి భయ మెందుకని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. జెపిసిలో అధికార బిజెపికి సంబంధించిన పార్లమెంట్ సభ్యులు కూడా ఆ కమిటీలో ఉంటారని, మోదీ ఎలాంటి తప్పులు చేయకుంటే జెపిసిని వేయ దానికి ఎందుకు వెనుకాడుతున్నారని ఆయన నీలదీశారు. ఆదానీ కుంబకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయాలని, తక్షణమే అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సైఫాబాద్‌లోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట సిపిఐ ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అదాని ఆర్థిక సామ్రాజ్యం గాలిబుడగ లాంటిదన ఆది అవినీతి పునాదులపై నిర్మించిందని ఆరోపించారు. హిండెన్‌బెర్గ విడుదల చేసిన నివేదిక తదుపరి అదాని అవినీతి సంపాదన గుట్టు రట్టైయిందన్నారు. మోదీ కనుసన్నల్లోనే ఎల్ఐసి నుంచి 80 వేల కోట్లు, ఎస్‌బిఐ నుంచి 25 వేల కోట్లు పెట్టుబడులు అదానీ కంపెనీలలో పెట్టారన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రి కానప్పుడు ఆదానీ అనేవారు ఎవరో సమాజానికి తెలియదన్నారు.అదానీ నరేంద్రమోదీ అండదండలతో ప్రపంచంలోని కుబేరుల జాబితాలో స్థానం పొందారని ఆరోపించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.శ్రీనివాసరావు, ఎన్.బాలమల్లేష్, వి.ఎస్.బోస్, ఇటి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ రెండూ బిసి వ్యతిరేక పార్టీలే

## వైఖరి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం

## కలెక్టరేట్ల ముట్టడిలో బిసి సంఘాల నేతల హెచ్చరిక



హైదరాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న వివిధ బిసి సంఘాల నేతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అటు కేంద్ర బడ్జెట్, ఇటు రాష్ట్ర బడ్జెట్‌లో బిసిలకు జనాభా దమాషా ప్రకారం నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని, బిసిలంటే బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు లెక్క లేకుండా పోతుందని బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కలెక్టరేట్ ముందు వందలాది మంది బిసిసంఘాల కార్యకర్తలు ముట్టడించారు. ఈ సందర్భంగా బిసి బడ్జెట్ పెంచాలని, బిసిల కులగణన చేపట్టాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బైరి రవికృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం 2లక్షల 90వేల 396కోట్ల బడ్జెట్ ఉంటే బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50శాతం నిధులు కేటాయించాలని అలా కేటాయించకుండా కేవలం రాష్ట్రబడ్జెట్‌లో 2శాతమే నిధులు కేటాయించి, బిసిలను అవమానపరిచిందని ఆరోపించారు. అలాగే కేంద్ర పెట్టిన 45లక్షల కోట్ల బడ్జెట్‌లో దేశంలోని 70కోట్లమంది బిసిల సంక్షేమానికి కేవలం 2వేల కోట్లు కేటాయించిందని వారు అన్నారు. బిసి ప్రధాని ఉన్నప్పటికీ కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు.అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కులాల లెక్కలు తీయకుండా బిసిల సమగ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వారు మండిపడ్డారు. ఇదేవిధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బిసిల వ్యతిరేక వైఖరి అవలభిస్తే వచ్చే ఎన్నికల్లో బిసిల ఓటుపోటుతో తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. లేనిపక్షంలో జాతీయ రహదారులు, రైల్వేదారులను లక్షలాదిమంది బిసిలతో ముట్టడించి తమ సత్తా చూపిస్తామన్నారు. ఈ ఆందోళనలో యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు విక్రంగౌడ్, మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మనిమంజరి, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, జాజుల లింగంగౌడ్, గూడూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది దామోదర్‌రావును అరెస్టు చేయాలి

## డిజిపి అంజనీకుమార్‌కు సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వినతి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు గడ్డం జలపతిరెడ్డి బలవన్మరణానికి కారణమైన న్యాయవాది కె.దామోదర్‌రావుపై చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క,ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి సోమవారం డిజిపి అంజనీకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రైతు బలవన్మరణంపై జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో తేదీ 2023 ఫిబ్రవరి 4 రోజున ఎఫ్ఐఆర్ 34/2023 కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటివరకు నింది తుడిని అరెస్టు చేయకుండా, విచారణ జాప్యం చేస్తున్న విషయమై డిజిపికి వారు ఫిర్యాదు చేశారు. న్యాయవాది కె.దామోదర్‌రావు మానసిక హింస వల్లనే రైతు జలపతిరెడ్డి సూసైడ్ చేసుకున్నట్లు లేఖ రాయడంతోపాటు సెల్ఫ్ విడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని డిజిపికి వివరించారు. రైతు జలపతిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడానికి ముందు తనకున్న ఇద్దరు ఆడపిల్లలను వ్యవసాయ బావిలో పడవేసిన సంగతి హృదయవిదారకరమని చెప్పారు. ఇంతటి సీరియస్ కేసులో అక్కడి పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సూసైడ్ నోట్, విడియో క్లిప్పింగ్‌ను డిజిపికి వారు అందజేశారు.

కాంగ్రెస్ శాసన సభాపక్షం ఇచ్చిన ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారు. రైతు కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని డిజిపి అంజనీకుమార్ భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు.

# విద్యార్థులతో తెలుగు సంక్షేమభవన్ ముట్టడి

- బిసి విద్యార్థులపై వివక్ష తగదు: ఎంపి ఆర్.కృష్ణయ్య
- ఖైదీలకు నెలకు రూ.2,100.. హాస్టల్ విద్యార్థులకు రూ.950!



మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్‌ను ముట్టడించిన ఆర్.కృష్ణయ్య, విద్యార్థులు.

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బిసి విద్యార్థుల పట్ల వివక్ష చూపు తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని, రానున్న ఎన్నికల్లో బిసిల సత్తా ఏమిటో చూపిస్తామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. సిఎం కెసిఆర్ బిసిలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నా బిసి మంత్రులు మాత్రం నోరుమెదపకపోవడం సిగ్గుచేటని, రాష్ట్రంలో బిసి మంత్రులను అడ్డుకొని తీరుతామన్నారు. పెరిగిన ధరల ప్రకారం రాష్ట్రంలోని 8 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి హాస్టల్, గురుకుల పాఠశాల, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలని కోరుతూ బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు జి.అంజి, నాయకులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం వేలాదిమంది విద్యార్థినీవిద్యార్థులతో మాసబ్‌ట్యాంక్‌లోని తెలుగు సంక్షేమ భవన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా 'ముఖ్యమంత్రి కెసిఆర్ మా హాస్టల్ పిల్లలను చూడండి.. మా బతుకులు బాగుపరచండి' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. ఆరు సంవత్సరాల క్రితం నిర్ణయించిన ధరల ప్రకారం మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లను కొనసాగిస్తున్నారని అవి ఏమూలకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉద్యోగుల జీతాలు పెంచుతారు కానీ.. హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచరా అంటూ ప్రశ్నించారు. ఇటీవల నిత్యావసర వస్తువులైన నూనె, పప్పులు, కూరగాయలు అన్ని ఆహార వస్తువుల ధరలు మూడు రెట్లు పెరిగాయని, హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు మాత్రం పెరగలేదన్నారు. నిత్యావసర ధరలు పెరగడంతో హాస్టల్ విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని, హాస్టల్ మెనూ పాటించడానికి సరిపడా డబ్బులు సరిపోవడం లేదన్నారు. ఇదే సాకుగా చూపిస్తూ గుడ్లు, పండ్లు అసలే పెట్టడం లేదన్నారు. భవిష్యత్తు తరాల విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచించకపోవడం దుర్మార్గమన్నారు.

హత్యలు, దోపిడీలు, నేరాలకు పాల్పడిన ఖైదీలకు నెలకు రూ.2100 ఇస్తూ, హాస్టల్ విద్యార్థులకు మాత్రం రూ.950 ఇవ్వడం న్యాయంగా లేదన్నారు. రాష్ట్రంలో ఇతర కులాల విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ కేవలం బిసి విద్యార్థులకు మంత్రం మంజూరు చేయకపోవడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. బిసిలు ఏం పాపం చేశారని, బిసిలుగా పుట్టడమే పాపమా.. బిసిలు పన్నులు కట్టడం లేదా.. దేశ సంపదను సృష్టించడం లేదా అంటూ ధ్వజమెత్తారు.

పెరిగిన ధరల ప్రకారం హాస్టల్ విద్యా ర్థుల మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచడంతోపాటు హాస్టల్స్‌కు సొంతభవనాలను నిర్మిం చాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని, బిసి మంత్రులను రాష్ట్రంలో తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ ముట్టడిలో బిసి సంఘం నాయకులు తిరుపతి, భాస్కర్ ప్రజాపతి, అనిల్, సంతోష్, రాజు, నిఖిల్, నిరంజన్ విద్యార్థినీవిద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# రవితేజ...రావణాసుర. లిరికల్ వీడియో ...



వరుస బ్లాక్‌బస్టర్లతో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై రూపొందుతున్న ఎంగేజింగ్ యాక్షన్‌థ్రిల్లర్ రావణాసుర.తో ఈ సారి థ్రిల్ చేయటానికి సిద్ధంఅ ఉన్నారు. అభిషేక్ నామా, రవితేజ ఈచిత్రానికి నిర్మాతలు. రవితేజ పుట్టినరోజున రావణాసుర అనే డిఫరెంట్ షేడ్స్ చూపించే ఒక గ్లింప్స్ విడుదల చేయటం ద్వారా ప్రమోషన్లను ప్రారంభించారు. ఇటీవల హర్షవర్ధనన రామేశ్వర్ స్వరపరిచిన టీం సాంగ్‌ను విడుదల చేయటం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు. హర్షవర్ధన్‌రామేశ్వర్‌తోపాటు భీమ్స్ సిసిరోలియో ఈచిత్రానికి సంగీతం అందించారు. సోమవారం మేకర్స్ రెండో సింగిల్ ప్యార్‌లోన పాగల్ లిరికల్ వీడియోను ఫిబ్రవరి 18న విడుదల చేయనున్నట్టు అనౌన్స్‌చేశారు. షేడ్స్‌తో బ్లాక్ అవుడ్ ఫిట్ ధరించిన రవితేజ పోస్టర్‌లో అల్ట్రా స్టైలిష్‌గా కన్పిస్తే గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్‌తో ఆకట్టుకున్నారు.. సుధీర్‌వర్మ ఈ సినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హైయాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథను అందించారు. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. అనుఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగర్కర్, పూజిత పొన్నాడ, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదలకానుంది.



న్యూఫొటోలుక్ : ఆషికా రంగనాథ్

# కథ వినగానే చేయాలని అనుకున్నా

**ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం సార్ (తెలుగు), వాతి (తమిళం)'.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు.. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో థియేట్లలో విడుదల కానుంది. ధనుష్ నటించిన తొలి తెలుగు సినిమా కావటంతో తెలుగులో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా హీరోయిన్ సంయుక్త మీనన్ మీడియాతో మాట్లాడారు.**



**మీ సినీ ప్రయాణం గురించి చెప్పండి?**

2015లో మొదటి సినిమా చేశాను. అప్పటికి సినిమానే కెరీర్‌గా ఎంచుకోవాలి అనుకోలేదు. నేను కేరళలోని ఒక గ్రామానికి చెందిన అమ్మాయిని., చుట్టు పక్కల వాళ్లకి ఏదో ఒక సినిమా చేశానని చెప్పుకోవాలి అనుకున్నాను. మొదటి సినిమా తర్వాత చదువు కోసం ఒక ఏడాది విరామం తీసుకున్నాను. కానీ విధి మళ్లీ సినిమాల్లోకి తీసుకొచ్చింది.. నటిగా సంతృప్తినిచ్చే ఒక్క సినిమా చేస్తే చాలు అనుకుని సినిమాలు చేయటం మొదలుపెట్టాను. ఈక్రమంలో సినిమాతోప్రేమలో పడ్డాను.. ఇపుడు సినిమానే జీవితం అయిపోయింది.నటగా విభిన్న పాత్రలు పోషించి మెప్పించాలని అనుకుంటున్నారు. తెలుగులో సినిమాలు చేయటం మొదలుపెట్టాక ఇది నా కెరీర్‌లోఉత్తమ దశ అన్పించింది..

**సార్ గురించి చెప్పండి?**

నేను తెలుగులో మొదట బింబిసార ఆ తర్వాత విరూపాక్ష సినిమా అంగీకరించాను. ఈసినిమాలు విడుదలయ్యాక కొత్త సినిమాల గురించి ఆలోచించాలని అనుకున్నాను. కానీ ఇంతలో సితార బ్యానర్‌లో బీమ్లా నాయక్‌లో నటించే అవకాశం వచ్చింది.. ఒరిజినల్‌తో పోలిస్తే తెలుగులో నేను పోషించిన పాత్రలో చేసిన మార్పులు నచ్చి. వెంటనే ఆ సినిమా అంగీకరించటం జరిగింది.. బీమ్లా నాయక్ షూటింగ్ సమయంలోనే నా నటన నచ్చి సితారలో మరో సినిమా అవకాశమిచ్చారు.. అదేసార్ చిత్రం డైరెక్టర్ వెంకీ గారు కథ చెప్పగానే ఈసినిమాకచ్చితంగా చేయాలి అనుకున్నాను.. కథ చాలా బాగుంది.. అందులో నా పాత్ర కూడ నచ్చటంతో వెంటనే అంగీకరించాను.. ఈ తర్వాత లుక్ టెసన్ట చేసి ఫైనల్ చేశారు.

**ధనుష్‌తో కలిసి నటించే అవకాశం రావటం ఎలా అన్పించింది?**

చాలా సంతోషంగా అన్పించింది.. ఎప్పటి నుంచో ఆయన సినిమాలు చూస్తున్నాను. ఆయనకు అభిమానిని ఆయన మంచి నటుడు, అలాగే పెద్ద స్టార్ కూడ అలాంటి నటుడితో కలిసి నటించటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**కెరీర్‌ప్రారంభంలోనే పెద్ద హీరోలతో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**

ముందుగా కథ ఎలా ఉంది? పాత్ర ఎలా ఉంది? అని చూస్తాను. కథ బాగుంటే చిన్న సినిమాలు కూడ పెద్ద విజయాలు సాధిస్తాయి.. ఇంకా దానికి స్టార్ తోడైతే ఎక్కువ మందికి రీచ్ అవుతుంది.. అలాగే ఆ హీరో అభిమానుల ప్రేమ కూడ దక్కుతుంది.. బీమ్లానాయక్ సమయంలో పవన్‌కల్యాణ్ గారి అభిమానులు ఎంతో ప్రేమ చూపించారు.

**ఈ చిత్రంలో మీపాత్ర ఎలా ఉండబోతుంది?**

డైరెక్టర్ వెంకీగారి గత సినిమాల్లో మాదిరిగానే ఇందులో కూడ హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది. ఇందులో నేను మీనాక్షి అనే బయాలజీ టీజర్ పాత్రలో కన్పిస్తాను. ఈ సినిమాలో కథానాయకుడి పాత్రతో పాటు నా పాత్రకూడ బలంగా ఉంటుంది. సినిమా ప్రధాన కథలోకి వెళ్లినపుడు హీరో పాత్రతోపాటు నా పాత్ర ప్రయాణం సాగుతుంది.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

ఇందులో విద్యావ్యవస్థ గురించి సందేశం ఇవ్వటమే కాదు. ఎంటర్‌టైన్‌మెంట్ కూడ ఉంటుంది. అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలు ఉన్నాయి..

**డైరెక్టర్ వెంకీ అట్లూరి గురించి చెప్పండి?**

ఆయనలో మంచి రచయిత, దర్శకుడు ఇద్దరూ ఉన్నారు. నటీనటుల నుంచి ఎమోషన్స్ రాబట్టుకుంటారు .ఆయన సెట్‌లోచాలా సరదాగా ఉంటారు. దర్శకుడిగా తన పనిని వందశాతం చేస్తారు

**డబ్బిర్ మీరే చెప్పారా?**

ఈసినిమాకు డబ్బింగన చెప్పలేకపోయాను. అదే సమయంలో ఇతర సినిమాల షూటింగ్‌లు ఉండటం వల్ల ఎక్కువ టైం కేటాయించలేకపోయాను.. ఈసినిమాకు డబ్బింగ్ చెప్పలేకపోయాననే బాధ ఇప్పటికీ ఉంది.

**ధనుష్ నుంచి ఏం నేర్చుకున్నారు?**

ఆయన అద్భుతమైన నటుడు. ఎక్కువ తక్కువ కాకుండా పాత్రకు ఏం కావాలో అది చేస్తారు.. ఆయన నుంచి నటనలో మెలకువలు నేర్చుకున్నాను.

**మీ తెలుగు గురువు ఎవరు?**

నా తెలుగు ట్యూటర్ ఆశ.. నాకు తెలుగు బాగా నేర్పించారు. షూటింగ్ సమయంలో నేను తెలుగు బాగా మాట్లాడటం చూసి అందరూ ఎంతో సంతోషించారు.

**ఇతర సినిమాలు?**

విరూపాక్ష షూటింగ్ చివరి దశలో ఉంది. బింబిసార2 ప్లాన్‌చేస్తున్నాం.

# తిరుపతిలో ఆడియో ఆవిష్కరణ



మెగాప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యార్‌పై తెరకెక్కతున్న సినిమా వినరోభాగ్యము విష్ణు కథ.. సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీవాసు, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమానుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ అన్ని మంచి అంచనాలను క్రియేట్ చేశాయి.. అలాగే డీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్ ఈ సినిమాపై మరింత అంచనాలను పెంచింది.. నెంబర్ నైబరింగ్ కాన్సప్ట్‌తో

# నాని 'దసరా' నుంచి సాంగ్

నాచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. ఈసినిమాతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మాస్ అపీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది.. నాని మాసియెస్ట్ ఫస్ట్‌లుక్‌తో పాటు ఫస్ట్‌సాంగ్‌ప ధూమ్ దామ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇటీవలే విడుదలైన దసరా టీజర్ నేషనల్ సెన్సేషనల్‌గా నిలిచింది.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరింఇచ అన్ని భాషల్లో టాప్‌ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.. తాజాగా మేకర్స్ దసరా నుంచి సెకండ్ సింగిల్ ఓరి వారి.. పాటను విడుదల



చేశారు. మళ్లీ మళ్లీ వినాలనిపించేలా ఉంది.. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో నాచురల్‌స్టార్ నాని మాట్లాడారు.. దసరాలో నాకు చాలా ఇష్టమైన పాట ఓరి వారి అన్నారు. నా పర్సనల్ ఫిలాసఫీకి దగ్గర ఉన్న పాటిది అన్నారు ఒకసారి అమ్మాయి మనది కాదన్న తర్వాత కాసేపు బాధపడాలి.. ఇలాంటి పాటలు వినాలు.. ఇంటికెళ్లి అవ్వ ఒడిలో దూరి చంటి బిడ్డలా పడుకోవాలి (నవ్వుతూ) అదే ఈ పాట లిరిక్స్.. శ్రీమణి చాలా అద్భుతంగా రాశారన్నారు. సంతోష్ నారాయణ్ బ్రిలియంట్ మ్యూజిక్ ఇచ్చారన్నారు.. విజువల్‌గా ఈపాట నా కెరీర్‌లోనే బెస్ట్‌సాంగ్ అన్నారు. మార్చి 30న స్క్రీన్‌మీద చూస్తున్నపుడు స్టన్ అయిపోతారన్నారు. వినే కొద్దీ నచ్చేపాట అన్నారు. నెలల తరబడి నా చెవిలో మ్రోగుతూనే ఉందన్నారు. దసరా అందరం సెలబ్రేట్ చేసుకునే సినిమా అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, ఇది నాచురల్‌గా ఉండే కథ అన్నారు. మా ఊర్లో జరిగిన కొన్ని పాత్రల నుంచి తీసుకుని రాసుకున్న డ్రామా అన్నారు. నానిగారు చాలా హార్డ్‌వర్క్ చేశారని అన్నారు. దీక్షిత్‌శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. దసరా చిత్రాన్ని మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేస్తున్నారు.

# షారూఖ్ 'జవాన్'లో బన్నీ





బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ ప్రస్తుతం సిద్దార్థ్ ఆనంద్ డైరెక్షన్ వహించిన తాజా చిత్రం 'పఠాన్' భారీ విజయంతో దూసుకుపోతున్నారు.. ఈచిత్రంలో దీపికా పడుకొనే హీరోయిన్‌గా నటించారు.. ఈచిత్రంలో జాన్ అబ్రహం ప్రతినాయకుడిగా నటించారు.. అట్లీ దర్శకత్వంలో కింగ్ ఖాన్ తన తదుపరి భారీ చిత్రం జవాన్ షూటింగ్‌ను తాజాగా పునఃప్రారంభించారు.. తాజాగా ఈచిత్రంలో అతిథి పాత్రలో నటించటానికి దర్శకుడు అట్లీ టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్‌ను సంప్రదించినట్టు సోషల్‌మీడియాలో రూమర్స్ విన్పిస్తున్నాయి అయితే పాన్‌ఇండియన్ మూవీలో

# 10 రోజుల్లో రూ.10కోట్లు

యంగ్ టాలెంటెడ్ నుటడు సుహాస్ నటించిన తాజా చిత్రం 'రైటర్ పద్మభూఫణ్'.. ఈనెల 3న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చంది. ఈచిత్రానికి షణ్ముఖ ప్రశాంత్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం అన్ని కేంద్రాల్లో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.. ఈ మూవీలో సుహాస్‌కు జోడీగా టీనా శిల్పరాజ్ నటించింది.. విడుదలైన మొదటివారంలో మంచి వసూళ్లను రాబట్టుకుంది.. ఈసినిమా రెండో వారంలో కూడ అదే విధంగా మంచి వసూళ్ల సాధించింది.. మంచి కంటెంట్‌తో తెరకెక్కిన ఈమూవీ ప్రపంచ వ్యాప్తంగా 10 రోజుల్లో రూ.10.01 కోట్ల వసూళ్ల సాధించినట్టు మేకర్స్ ప్రకటించారు.. చిన్న బడ్జెట్‌తో తీసిన చిత్రానికి ఇదిచాలా పెద్దమొత్తం అని చెప్పాలి.. ఇప్పటి వరకు విడుదలన ఏ సుహాస్ సినిమాకు అయినా ఇది అత్యధికంగా చెబుతున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ డేట్స్ ద్వారా నిర్మాతలు భారీ లాభాలను అర్జించినట్టు తెలుస్తోంది. ఈచిత్రం లో రోహిణి మొల్లేటి, ఆశిష్ విద్యార్థి, శ్రీ గౌరి ప్రియారెడ్డి, గోపరాజు, ప్రవీణ్ కటారియా కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని లహరి ఫిలిమ్స్‌తో కలిసి ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నిర్మించింది.. శేఖర్‌చంద్ర సంగీతం సమకూర్చారు.



# వారితో నటిస్తానని ఊహించలేదు: తమన్నా



టాప్ హీరోలతో నటిస్తున్నానని తాను ఎన్నడూ ఊహించలేదని సీనియర్ హీరోయిన్ తమన్నా సంచలన వ్యాఖ్యలు చేశారు.. తాజాగా ఆమె మాటల్లోనే.. చిరంజీవి, రజనీకాంత్ వంటి స్టార్ హీరోలతో నటిస్తానని ఎపుడూ ఊహించలేదన్నారు. చిరంజీవితో తాను 'సైరా నరసింహారెడ్డి' లో నటించానని అన్నారు. అలాగే ఇపుడు 'జైలర్' చిత్రంలో రజనీసార్‌తోచేస్తున్నానని పేర్కొన్నారు.. రజనీసార్‌తో నటించటంతో నా జీవిత కల నిజమైందన్నారు. ఇదిలా ఉండగా తమన్నా పెళ్లిపై రూమర్స్ వస్తున్న సంగతి తెలిసిందే..

# ప్రేమలో ప్రశ్నలుండాలి..

**ఇరువురిమధ్య ప్రేమ చిగురించడమే కాదు, అది శాశ్వత బంధంగా మారాలంటే వారిమధ్య ప్రశ్నలు కూడా ఉండాలంటున్నారు నిపుణులు. అప్పుడే ఒకరి మనసు మరొకరికి బాగా తెలిసే వీలుంటుంది అంటున్నారు.**

- రోజులో ఏ సమయమంటే ఇష్టం. తమ మనసుకు నచ్చిన పనిని ఎప్పుడు చేయాలనిపిస్తుంది అని భాగస్వామని అడగాలట. అప్పుడే వారి మనసుకు నచ్చినట్లుగా నడుచుకోవడానికి లేదా వారికిష్టమైనది చేయడానికి ఆ సమయాన్ని వినియోగించుకొనేలా చేయడానికి వీలుంటుందట. అలా చేస్తే అవతలివారి మనసులో సుస్థిరస్థానాన్ని సంపాదించుకోవచ్చుట.




- ఎప్పటికప్పుడు వారి లక్ష్యాలేంటో అడిగి తెలుసుకోవడం మరవకూడదు. వారికంటూ కొన్ని సాధించాల్సిన కలలు ఉండొచ్చు. అవేంటో తెలుసుకుంటేనే కదా. కావాల్సినంత చేయూతనివ్వొచ్చు. వారి ఆశయానికి తోడుగానూ నిలవొచ్చు.
- భాగస్వామికి మీలో మార్చుకోవాల్సినవి ఏవైనా ఉన్నాయేమో అడగడం మంచిదంటున్నారు నిపుణులు. కోపం, కంగారు, ఆందోళనపడటం లేదా సమయానికి సరైన నిర్ణయం తీసుకోవడంలో వెనుకబడటం వంటివి ఏవైనా మీ లోపాలు కావొచ్చు. వాటిని ఇరువురు గుర్తించలేకపోయినా అవతలివారికి అర్థమవుతుంది. అదేంటో ప్రశ్నిస్తే వారే చెబుతారు. వాటిని మార్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉంటేనే ఇరువురి మధ్య బంధం బలపడుతుంది.
- ఇష్టమైన ఆహారం, పర్యాటకం, ఆహారం వంటివన్నీ భాగస్వామిని ప్రశ్నిస్తేనే తెలుసుకోగలరు. మనసుకు నచ్చిన వారికిష్టమైన వంటకం మీరు చేసివ్వడానికి వీలుంటుంది. తనకిష్టమైన ప్రాంతానికి తీసుకెళ్లి సర్‌ప్రైజ్ ఇచ్చి చూడండి. వారి ముఖంలో కనిపించే ఆనందం, అనుభూతిని జీవితాంతం మరవలేరు.
- బకెట్ లిస్ట్ గురించి ప్రశ్నించడంలో తప్పులేదు. ప్రతి ఒక్కరికీ ఎప్పటికైనా చేసి తీరాలనే లిస్ట్ తప్పనిసరిగా ఉంటుంది. అవి తెలిస్తే వాటిని నెరవేర్చుకోవడంలో మీ వంతు కృషి చేయొచ్చు. ఆ విషయంలో మీది చిన్న సాయమే అయినా.. వారు కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో మీ చేయూత భాగస్వామికి కొండంత బలాన్నిస్తుంది.
- కెరియర్‌ను మార్చుకోవాలి అనుకున్నారనుకోండి. కారణాన్ని ప్రశ్నించాలి. దానిపై మీ అభిప్రాయాన్ని చెప్పడానికి అప్పుడే అవకాశం ఉంటుంది. దానివల్ల ప్రయోజనాలున్నాయో లేదో మీకు తెలిసుండొచ్చు. వాటిని మీరు చెప్పాలంటే ఎదుటివారి కారణం తెలుసుండాలి. దాన్ని బట్టి వారు ఎంచుకున్న మార్గానికి మీ చేయూతనిస్తే చాలు. ❑

# ప్రేమే జగతికి మూలం




**ఫిబ్రవరి 14న ప్రతి సంవత్సరం ప్రపంచమంతటా అత్యంత ఆనందోత్సాహాలతో ప్రేమికుల దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీగా మారింది.** కేలండర్లో ఎన్నో దినోత్సవాలు ఉన్నప్పటికీ దీనికి ఉన్నంత క్రేజ్ ఫాలోయింగ్ ఇక ఏ దినోత్సవాలకు ఉండదనటంలో అతిశయోక్తి కాదు. రోమ్ నివాసి అయిన వాలెంటైన్ జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని జరుపుకోవడంలో ఒక ఆసక్తికరమైన కథను ప్రేమికులందరూ విశ్వసిస్తారు. క్రీస్తుపూర్వం 270లో రోమ్‌చక్రవర్తి క్లాడియస్ కుమార్తె వాలెంటైన్ పట్ల ఆకర్షితులవటం, వలెంటైన్ ప్రేమ ఉపన్యాసాలు యువతలో జీర్ణించుకుపోవడం మొదలై కారణాలతో కాడియస్‌యువతను తప్పుడు మార్గం చూపిస్తున్నాడని నేరంమోపి ఫిబ్రవరి 14న వాలెంటైన్‌ను ఉరితీయడం జరిగింది. ఈ సంఘటన రోమ్ చరిత్రలో ఒక ఆధ్యాయంగా మిగిలింది. సరిగా 20 సంవత్సరాల తర్వాత అప్పటికి పోప్ గెలాసియన్స్ వాలెంటైన్ మరణించిన రోజును ప్రేమికుల అత్యంత విలువైన, ఆనందకరమైన రోజుగా భావిస్తారు. తమ మనసులోని, భావాలు ప్రతిబింబించేలా ఒకరికొకరు ఎంతో విలువైన కానుకలను ఇచ్చిపుచ్చుకుంటారు. కొన్ని చోట్ల ఈ దినోత్సవాన్ని వివిధ వారోత్సవాలుగా జరుపుకోవడం కూడా ప్రేమికులకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. ఫిబ్రవరి 7 రోజ్‌డే, 8 ప్రపోజ్ డే, 9 చాక్లెట్ డే, 10 టెడ్డీ డే, 11 ప్రామిస్ డే, 12హగ్ డే, 13 కిస్‌డే మరియు 14 వాలెంటైన్స్ డే గా జరుపుతారు. సృష్టికి మూలం ప్రేమే అని, ప్రేమకు మేమే వారసులం, ప్రేమే మాకు మూలధనం అంటూ ప్రేమికలు లోకాన్ని మరిచి ఆనందపు అంచులు చూసే మధురమైన రోజు, మరపురాని రోజుగా జరుపుకునే ప్రేమ పండుగ ఇది. ప్రేమలో గొప్పతనం ప్రేమించే వారికే తెలుస్తుంది అంటూ ప్రేమికులు పవిత్రంగా భావించే పండుగగా దీనిని పేర్కొనవచ్చు. గుండెల్లో నిక్షిప్తం చేసుకున్న అనంతమైన ప్రేమను కుల, మత, జాతి భాష మతాలకు అతీతీగా ఒకరికొకరు పంచుకునే పండుగ ప్రేమికుల దినోత్సవం. ఐతే ఇది పాశ్చాత్యుల దినోత్సవం అని దీనిని నిషేధించాలని కొన్ని దేశాలలో అక్కడక్కడా వివాదాలు చెలరేగడం కూడా జరుగుతుంది. అమెరికా ఫ్రాన్స్, ఇటలీ, ఆస్ట్రేలియా వంటి దేశాలలో క్రిస్మస్ గ్రీటింగ్స్ కంటె వాలెంటైన్ గ్రీటింగ్స్ ఎక్కువగా పంచుకుంటారు. ప్రేమికుల దినోత్సవం రోజు ప్రేమికులు ధరించే దుస్తులు కూడా వివిధ భావాలను వ్యక్తం చేయడానికి సాధనాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ- ప్రపోజ్‌కు వెలిసాయి. నీలం-వ్యక్తీకరణకు స్వాగతం, నారింజ అప్పటికే ప్రేమతో పడటం, నలుపు-ప్రేమపై ఆసక్తి లేకపోవడం. పసుపు-ప్రేమలో ఫెయిల్ అవడం, ఆకుపచ్చ-ప్రేమను అంగీకరించడం, తెలుపు-ఇరువైపులా అంగీకారంగా భావించడం జరుగుతుంది. మాతృ, పితృ పూజాదినోత్సవం, నిరసన దినత్సవం క్రమ శిక్షణ దినోత్సవం అక్కచెల్లెళ్ల దినోత్సవంలాంటివి. భారతదేశంలో ప్రేమికుల రోజు విషయం పక్కన పెడితే ఆ రోజుకి శత్రువులు పాకిస్థాన్‌లో చాలా ఎక్కువగా ఉన్నారు. ఆ దేశంలో ప్రేమికుల దినోత్సవాన్ని సిస్టర్స్‌డేగా జరుపుతారు. ఏది ఏమైనా ప్రేమికుల దినోత్సవాన్ని ఎంతో వేడుకగా జరుపుకునే వారి సంఖ్య ఏ ఏడాదికాఏడాది పెరుగుతూనే ఉంది. పాశ్చాత్య సంస్కృతి అయినప్పటికి యువతలో జోష్ నింపే పండుగగా దీన్ని అభివర్ణించవచ్చు. అత్యంత ఎదురుచూపులు చూసే పండుగ కూడా ప్రపంచ వ్యాప్తంగా ఇదే అనటంలో అనుమానం లేదు. తమ మనస్సులోని ప్రేమను వ్యక్తికరించడానికి ప్రేమికుల రోజును శుభదినంగా కూడ యువత భావిస్తుంది. అలాగే ఇచ్చిపుచ్చుకునే బహుమతుల విషయంలో కూడా ప్రేమికులు వెరైటీని ఆశ్రయస్తున్నారు. సృజనాత్మకంగాను ఆలోచనాత్మకంగాను, మనస్సులోని ప్రేమను వ్యక్తపరిచేదిగాను ఉండేవాటిని ఎంత ఖరీదైనా సరే కొనుగోలు చేయడానికి వెనుకాడటం లేదు. ప్రియమైన వారిని వేడుక చేసే అత్యంత విలువైన రోజు ఈరోజు. వారిని జీవితాంతం ప్రేమను, సంరక్షణను శ్వాశ్వతంగా అందించి తోడునీడగా ఉన్నామని భరోసా ఇచ్చే రోజుగా కూడా ఇదేనని ప్రేమకులు భావించాలి. అప్పుడే స్వచ్ఛమైన ప్రేమ ఇరుజీవితాలలో సాకారం అవుతుంది. జీవితాంతం ప్రేమ శ్వాశతమై నిలుస్తుంది.








- రేపాక రఘునందన్

# ప్రేమ, అందం పెంచే గులాబీ

ప్రేమలో మునిగి తేలుతున్న ప్రేమికులంతా వేలంటైన్స్‌డే కోసం ఎన్నో రోజుల ముందు నుంచే రెడీ అయిపోతూ ఉంటారు. మామూలు సందర్భాల్లోనే మనసుకి నచ్చిన వారికి ప్రత్యేకంగా, అందాల బొమ్మలా కనిపించాలనుకొనే క్రమంలో.. ఈ ప్రత్యేకమైన సందర్భంలో మరింత అందంగా మెరిసిపోవాలని కోరుకోవడం సహజం. అయితే ప్రేమికుల రోజున ఇచ్చిపుచ్చుకునే రోజా పూలతో ప్రేమనే కాదు.. అందాన్ని కూడా పెంచుకోవచ్చు. అదెలాగో తెలుసుకుందాం..

**గులాబీ పూల రేకలతో...** గుప్పెడు గులాబీ పూరేకులు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. ముఖం బాగా శుభ్రం చేసుకున్న తర్వాత ఈ మిశ్రమాన్ని ప్యాక్‌లా వేసుకోవాలి. తర్వాత 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి సబ్బు ఉపయోగించకుండా నీటితో కడిగేసుకోవాలి. ఫలితంగా చర్మం మృదువుగా మారడమే కాకుండా కాంతిని సంతరించుకొని, పరిమళాన్ని వెదజల్లుతుంది.





ఈ మిశ్రమానికి తాజా ఫేస్ క్రీం కొద్దిగా కలిపి ముఖానికి మాస్క్‌లా కూడా వేసుకోవచ్చు. ఫలితంగా చర్మాన్ని నిగారించేలా చేయడమే కాకుండా పెదవులు కూడా పగిలిపోకుండా సంరక్షించుకోవచ్చు.

**చర్మం ప్రకాశించడానికి....** తాజా గులాబీ పూరేకలు కొద్దిగా తీసుకుని చిక్కగా ఉన్న పెరుగులో వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకి ప్యాక్‌లా అప్లై చేసుకుని 15 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా చర్మం కొత్త మెరుపును సంత రించుకుంటుంది. అయితే ఇందుకు ఉపయోగించే గులాబీ రేకలు బాగా శుభ్రం చేసినవై ఉండాలి. అప్పుడే ఈ ప్యాక్ వల్ల సత్ఫలితాలు ఆశించవచ్చు.

**మచ్చలేని చందమామలా....** గులాబీ రేకలతో తయారుచేసి పొడి ప్రత్యేకంగా మార్కెట్లో లభ్యమవుతుంది. లేదంటే కొన్ని గులాబీ పూల రేకల్ని ఎండబెట్టి కూడా పొడి చేసుకోవచ్చు. ఇలా తయారుచేసుకున్న పొడి కొద్దిగా తీసుకుని, అందులో చెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్‌ను క్రమం తప్పకుండా వేసుకోవడం వల్ల చర్మం నిగారింపును కోల్పోకుండా ఉండటమే కాకుండా మెరుస్తూ తాజాగా కనిపిస్తుంది.

**నవయవ్వనంతో.....** రెండు చెంచాల సహజసిద్ధమైన గంధం, పావుకప్పు పాలు, గుప్పెడు గులాబీ రేకలు తీసుకుని బాగా మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకుని ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వల్ల చర్మం మెరుపుని సంతరించుకోవడంతోపాటు యవ్వనంగా కూడ ఆకనిపిస్తుంది.

**గులాబీలతో.....**
- గులాబీ రేకలను మరగబెట్టిన నీళ్లను ఫేస్ ప్యాక్‌లు కలపడానికి ఉపయోగించడం వల్ల చక్కని ఫలితాలు కనిపిస్తాయి.
- రోజ్‌వాటర్‌లో ముంచిన దూదితో ముఖాన్ని రోజూ తుడుచుకోవడం వల్ల చర్మం నిగారిస్తుంది.
- గులాబీ రేకల్ని మెత్తని ముద్దలా చేసి వారానికి ఒకటి లేదా రెండుసార్లు చొప్పున ప్యాక్‌లా వేసుకోవడం వల్ల చర్మం మృదువుగా మారడమే కాదు. పరిమళాలను ఊడా వెదజల్లుతుంది.
- స్నానానికి ఉపయోగించే నీటిలో గులాబీ రేకల్ని వేసుకోవడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం కూడా లభిస్తుంది. ❑

## చెలి చిట్కా

దుస్తుల మీద చెమట మరకలు పోవాలంటే ముందుగా వెనిగర్‌తో రుద్ది తర్వాత సబ్బుతో ఉతకాలి.




# మహిళలకు డబ్బు నిర్వహణ..

**డబ్బు సంపాదించడమే కాదు.. డబ్బు నిర్వహణ గురించి కూడా మహిళలకు తెలుసుండాలంటున్నారు ఆర్థిక రంగ నిపుణులు. అప్పుడే కుటుంబం ఆర్థికంగా దృఢంగా ఉంటుందంటున్నారు. అంతేకాదు. మహిళలు ప్రతి దశలోనూ కొన్ని పొదుపు సూత్రాలు పాటించాలని సూచిస్తున్నారు.**

**ప్రతి రూపాయి లెక్కే!** పెళ్లయ్యాక అందరు మహిళలు ఉద్యోగం చేయాలని లేదు. ఒక్కోసారి కుటుంబ బాధ్యతలు, ఇతర కారణాలు రీత్యా వివాహం తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి గృహిణిగా కొనసాగాల్సి రావచ్చు. అలాంటప్పుడు సైతం ఇంట్లో ఉన్నా డబ్బు నిర్వహణపై దృష్టి పెట్టి ప్రతి రూపాయి వృథా కాకుండా బడ్జెంట్ వేసుకోవడం ఎంతో ముఖ్యంటున్నారు. ఈ క్రమంలో నెలనెలా ఇంటి అవసరాలు, ఖర్చులకు సంబంధించి భార్యాభర్తలిద్దరూ చర్చించుకొని కొంత బడ్జెట్‌ను నిర్దేశించుకోవాలి. అందులో అత్యవసరమైన వాటికే ఖర్చు పెట్టి మిగిలిన మొత్తాన్ని వివిధ పొదుపు పథకాల్లో పెడితే నష్టభయం ఉండదు. దీర్ఘకాలంలో వీటిని ఉపయోగించు కోవచ్చు. అలాగే గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్/ ఈటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టచ్చు.

**వాళ్ల అవసరాలే ముఖ్యం..** అనుకోకుండా భర్తను కోల్పోవడం లేదంటే భర్త నుంచి విడిపోవడం.. ఈ రెండు సందర్భాల్లో సింగిల్ మదర్‌గానే మహిళలు తమ పిల్లల బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఇలాంటప్పుడు పిల్లల చదువు, పెళ్లి.. వంటి దీర్ఘకాలిక లక్ష్యాల పైనే ఎక్కువ దృష్టి పెట్టాలంటున్నారు నిపుణులు. ఈ క్రమలో అప్పటికే వీటికి సంబంధించిన పొదుపు పథకాల్లో డబ్బు జమ చేస్తుంటే వాటిని కొనసాగించడం.. అలాగే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ వంటివి తీసు కోవడం. అవసరమంటున్నారు. దీనివల్ల పిల్లల భవిష్యత్తు అవసరాలను తీర్చచ్చంటున్నారు. దీంతో పాటు కనీసం ఆరు నెలలకు సరిపడా అత్యవసర నిధిని జమ చేసుకోవ డమూ ముఖ్యమేనంటున్నారు. అలాగే మీ పెట్టుబడులు, వాటిలోని లాభ-నష్టాల గురించి కూడా ఏ నెలకానెల చెక్ చేసుకోవడమూ మర్చిపోవద్దు.




**రిటైర్మెంట్ తర్వాతా....** సాధారణంగా చాలామంది విషయంలో.. రిటైర్మెంట్ వయసొచ్చే నాటికే పిల్లల చదువులు-పెళ్లిళ్లు, ఇంటి రుణం.. వంటి పెద్ద లక్ష్యాలన్నీ తీరిపోయి ఉంటాయి. ఈ క్రమంలో మిగిలిన సొమ్మును సీనియర్ సిటిజన్స్ సేవింగ్ స్కీమ్,పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్, ఎఫ్‌డి, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టచ్చు. అలాగే పన్ను రహిత బాండ్లలోనూ పెట్టుబడి పెట్టడం లవ్ల ఎక్కువ రాబడి పొందడంతో పాటు. రాబడిపై ఎలాంటి పన్ను ఉండదు. ఇలా మీరు పొదుపు చేసిన డబ్బును ఇటు మీ అలవసరాలకు ఉపయోగించుకోవచ్చు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో మీ పిల్లలకూ అందించి సాయపడచ్చు. ❑

# ఇవి తింటేే.. తాజా శ్వాస !

ఇంట్లోంచి బయట కొచ్చామంటే కాలుష్యం బారిన పడుతున్నట్టే. ఈ ప్రభావానికి ముందుగా లోనయ్యేవి ఊపిరితిత్తులే. అందుకే వాటి ఆరోగ్యాన్ని కాపాడే ఆహారం గురించి తెలుసుకుందాం.

**బీట్‌రూట్ :** ఈ దుంపలో నైట్రేట్‌లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి ఎక్కువ ఆక్సిజన్ తీసుకొనేలా చేస్తాయి.




**యాపిల్:** ధూమపానం చేసి ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గినవారిలోనూ.. ఇవి తిరిగి పుంజుకోవడానికి యాపిల్స్‌ఐ సహకరిస్తాయని అధ్యయనాలు చబుతున్నాయి. వారినికి ఐదు నుంచి ఆరు యాపిల్స్ తినడం వల్ల ఊపిరితిత్తు లసామర్థ్యం గణనీయంగా పెరుగుతుందట.

**పసుపు:** దీనిలోని కర్‌క్యుమిన్ అనే ప్రత్యేక మూలకం ఉండటంతోపాటు.. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉండటం వల్ల ఊపిరితిత్తులకు మేలు జరిగి వాటి సామర్థ్యం పెరుగుతుంది.

**పెరుగు :** శ్వాస సంబంధ సమస్యలకు కారణమయ్యే సి ఒపిడిని పెరుగులోని క్యాల్షియం అడ్డుకుంటుందని జపాన్‌లో తాజాగా జరిగిన అధ్యయనాలు చెబుతున్నాయి. ❑

# అర్ధనారీశ్వరుడు

సృష్టి ఆదిలో నారాయణుని నాభికమలం నుంచి ఆవతరించిన చతుర్ముఖ బ్రహ్మ పరమాత్మఆదేశానుసారం సృష్టకార్యానికి పూనుకొని వాక్కు విని, బ్రహ్మ ఆ శక్తి తనకు కలగాలని తపస్సు చేయడం ప్రారంభించాడు. చాలాకాలం తర్వాత పరమేశ్వరుడు అర్ధనారీశ్వరుడి రూపంలో బ్రహ్మముందు ప్రత్యక్షమయ్యాడు. బ్రహ్మ మనోగతం తెలుసుకొని, తన శరీరంలోని అర్ధభాగంలో అమరిఉన్న పార్వతీదేవిని పరాశక్తిగా వేరుచేసి బ్రహ్మ సృష్టకి సహకరించమన్నాడు. ఆమె 'అలాగే' అని తన కనుబొమ్మల నుంచి తనతో సమానమైన కాంతిమతి అయిన ఒక నారీశక్తిని ప్రకాశింపజేసింది. ఆ పరాశక్తే బ్రహ్మదేవుని సృష్టికార్యాన్ని అవిఘ్నంగా జరిగేలా చేసింది. సృష్టి తర్వాత, ఆమె తిరిగి పరమేశ్వరుని శరీరంలో ప్రవేశించి, అర్ధనారీశ్వరి అయింది. ఆనాటి నుంచి శివుడు అర్ధనారీశ్వరుడు అయ్యాడు. కాళిదాసు మహాకవి పార్వతీపరమేశ్వరులను ఇలా స్తుతించడానికి కారణం శివుడి అర్ధనారీశ్వరతత్వమే! వాగర్థా వివసంపృక్తౌ.. వాగర్థ ప్రతిపత్తయే! జగతః పితరౌవందే, పారవతీ పరమేశ్వర్!! మనందరిలనూ అర్ధనారీశ్వర స్వభావం ఉంటుందని తెలుసుకోవాలి అని అర్థం.



అర్థించాడు. 'ముందు స్త్రీ జాతిని సృష్టించు నీ కార్యం సఫలం అవుతుంది' అని ఆకాశవాణి ❑

ఆధ్యాత్మికం

# నూనె పుక్కిలిస్తారా ?

అందంలో చిరునవ్వుదీ ప్రధాన పాత్రే. కాబట్టే దంతసిరికీ ప్రాధాన్యమివ్వాలి. మన హీరోయిన్లూ ఇందులో భాగంగానే తప్పనిసరిగా 'ఆయిల్ పుల్లింగ్' చేస్తామని చెబుతుంటారు. మీకూ ఆ అలవాటుందా? అయ్యో దాని గురించే తెలియదా.. అయితే చదివేయండి. నోట్లో 600 రకాల సూక్ష్మజీవులుంటాయట. కొన్ని ఆరోగ్యాన్ని కలిగించేవైతే మరికొన్ని పళ్ల పుచ్చుడ, నోటి దుర్వాసన, చిగుళ్ల నుంచి రక్తం మొదలైన సమస్యలకీ దారి తీస్తాయి. ఆయిల్ పుల్లింగ్‌తో ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. ఆయుర్వేదంలో దీన్ని 'గంధుష క్రియ' అంటారు.



**ఎలా చేయాలంటే.....** ఉదయాన్నే బ్రష్ చేశాక.. రెండు టేబుల్ స్పూన్ల నూనెను నోట్లో వేసుకొని 5-10 నిమిషాలు బాగా పుక్కిలించి ఊసేయాలి. పొట్టలోకి పోకుండా చూసుకోవాలి. కొద్దిసేపు అలానే ఉండి, ఆపై గోరువెచ్చని నీటితో మరో సారి పుక్కిలించేస్తే సరి. ఇది చేశాక కనీసం పావుగంట సేపు ఏదీ తినకూడదు. నూనెతో పుక్కిలించి నప్పుడు నోటిలోపల చర్మానికి గట్టిగా అతుక్కొని ఉండే సూక్ష్మ జీవుల నూనెలోకి వచ్చేస్తాయి. దుస్తుల నుంచి దుమ్ము కణాలు డిటర్జెంట్‌తో ఉతికేప్పుడు ఎలా వదులు తాయో అలాగన్నమాట! అన్నట్టూ దీన్ని ఖాళీ కడుపుతోనే చేయాలి.

**ఏ నూనె మేలు ?** కొబ్బరి నూనెలో యాంటీ మైక్రోబియల్ గుణాలెక్కువదీనిలో ఉండే లారిక్ యాసిడ్ దంత సంరక్షణకీ సాయపడుతుంది. కాబట్టి, ఎక్కువమంది దీన్నే ఎంచుకుంటున్నారు. పుచ్చు పళ్లు, చిగుళ్ల నుంచి రక్తం కారడం వంటి సమస్యలకు నువ్వుల నూనె దివ్యౌషధం. కాబట్టి, దీన్నీ ఎంచుకోవచ్చు. నోటి ఆరోగ్యం బాగుంటేనే జీర్ణవ్యవస్థపైనా దుష్ప్రభావం ఉండదు. అంటే.. చిరునవ్వు అందంగా కనిపించడాకీ, ఆరోగ్యానికీ ఆయిల్ పుల్లింగ్ ప్రయోజకరమే ! ❑

# ఆపిల్ హల్వా



**కావలసిన పదార్థాలు :** ఆపిల్స్ - నాలుగు, నెయ్యి- నాలుగు స్పూన్లు, జీడిపప్పు పలుకులు-8, చక్కెర - పావు కప్పు, కేసరి రంగు, యాలకుల పొడి-పావు స్పూను, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూను.

**తయారుచేసే విధానం :** ఆపిల్‌ను తురుముకోవాలి. ఓ పాన్‌లో నెయ్యి వేసి, జీడిపలుకులను వేయించి పక్కన పెట్టాలి. మిగతా నెయ్యిలో ఆపిల్‌ను తురుమును వేసి మెత్తగా అయ్యేవరకు వేయించాలి. ఆ తరువాత చక్కెర, కేసరి వేసి బాగా కలపాలి. చక్కెరంతా కరిగి హల్వా అంతా దగ్గరయ్యాక వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, యాలకుల పొడి, జీడిపప్పు పలుకులు కలిపితే ఆపిల్ హల్వా రెడీ. ❑

## ఐపిఎల్ వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన

# తెలంగాణ అమ్మాయి



**ముంబయి:** ముంబై వేదికగా ఇవాళ జరుగుతున్న తొట్టతొలి మహిళల ఐపిఎల్ మెగా వేలంలో టీమిండియా క్రికెటర్లు అనూహ్య ధరలు దక్కించుకున్నారు. తొలి రౌండ్ వేలం పూర్తయ్యే సరికి అత్యధిక ధర దక్కించుకున్న ప్లేయర్‌గా స్మృతి మంధాన ఉంది. స్టార్ ఓపెనర్ అయిన స్మృతిని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ 3.4 కోట్లకు ధర వెచ్చించి సొంతం చేసుకుంది. ఈమె తర్వాత దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగెజ్, షెఫాలీవర్మ, రిచాఘోష్, పూజావస్త్రాకర్, టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, రేణుకాసింగ్, యస్తికా భాటియా భారీ ధర పలికిన వారిలో ఉన్నారు. మెగా వేలంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు ప్లేయర్లు ఇప్పటివరకు లిస్టింగ్‌లోకి రాగా కర్నూలుకు చెందిన కేశవరాజుగారి అంజలి శర్వాణిని యూపి వారియర్జ్ 55 లక్షలకు దక్కించుకుంది. తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష 10 లక్షల బేస్‌ప్రైజ్ విభాగంలో లిస్టింగ్‌కు వచ్చినప్పటికీ ఏ ఫ్రాంచైజీ ఆసక్తి కనబరచలేదు. వేలం ట్రెండ్‌ను బట్టి త్రిషకు భారీ ధర దక్కుతుందని అంతా ఊహించారు. అయితే ఈ అమ్మాయిని జట్టులో చేర్చుకునేందుకు ఏ జట్టు ఆసక్తి కనబరచకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. వేలంలో మరో దఫా లిస్టింగ్ అయ్యే ఛాన్స్ ఉండటంతో చివర్లో అయినా ఏదో ఒక జట్టు అమ్మాయిని దక్కించుకోవచ్చు. 17 ఏళ్ల స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన త్రిష ఇటీవల జరిగిన అండర్ 19 టీ20 వరల్డ్‌కప్‌లో సత్తాచాటడం ద్వారా వెలుగులోకి వచ్చింది. సీనియర్ జట్టుకు ఆడకపోవడం ఈ అమ్మాయి మైనస్ అయిఉండవచ్చునని క్రికెట్ ఫాలోవర్స్ అనుకుంటున్నారు. తెలంగాణలోని భద్రచలానికి చెందిన త్రిష అండర్ 19, వరల్డ్‌కపల్ 2023 ఫైనల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి టీమిండియా జగజ్జేతగా నిలపడంలో కీలక పాత్ర పోసించింది. రైట్‌హ్యాండ్ బ్యాటింగ్, లెగ్‌బ్రేక్ బౌలింగ్ చేసే త్రిష ఫీల్డింగ్‌లోనూ అదరగొడుతుంది. వేలం ప్రక్రియ ఇవాళ రాత్రి వరకు సాగనుండడంతో ఏదో ఒక జట్టు త్రిషను సొంతం చేసుకోవాలిన ఆశిద్దాం. కాగా వేలంలో తొలి రౌండ్ పూర్తయ్యేసరికి త్రిషతో పాటు భారత్‌కు చెందిన క్రికెటర్లు తాన్యా భాటియా, సుష్మవర్మ, పూనమ్ యాదవ్, ప్రొషిత బసు, సౌమ్యతివారి, అర్చనాదేవి, మన్నత్ కశ్యప్, నజ్లా సిఎంసి, సోనమ్‌యాదవ్, ఫబ్నమ్ షకీల్, ఫలక్‌నాజ్, సోనియా మెండియా, శిఖా షాలోట్, హర్లీ గాలా అన్‌సోల్డ్‌గా మిగిలిపోయారు. ఇప్పటివరకు కేవలం 78 మాత్రమే వేలానికి రాగా ఇంకా 412 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాల్సి ఉంది.

## భారత్, ఆసీస్ మూడో టెస్టుకు ఇండోర్ వేదిక కానుంది!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మార్చి 1 నుంచి ధర్మశాలలో జరగాల్సి న మూడో టెస్టును మరో చోటుకు తరలించారు. మూడో టెస్టుకు ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు బిసిసిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ వర్గాలు తెలిపాయి. బిసిసిఐ క్యురేటర్ తపోష్ ఛటర్జీ ఇప్పటికే హిమాచల్




ప్రదేశ్ క్రికెట్ సంఘం స్టేడియం పిచ్, ఔట్‌ఫీల్డ్‌ను తనిఖీ చేసి బోర్డుకు నివేదిక అందించాడు. అయితే తొలుత ఈ మ్యాచ్‌ని విశాఖపట్నం లేదా బెంగళూరుకు తరలిస్తారని వార్తలొచ్చాయి. చివరికి ఇండోర్‌ని వేదికగా ఖరారు చేస్తూ బిసిసిఐ నిర్ణయం తీసుకుంది. ఇక సిరీస్ విషయానికొస్తే నాగ్‌పుర్‌లో జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఢిల్లీ వేదికగా ఫిబ్రవరి 17 నుంచి రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా కంగారు జట్టును కంగుతినిపించాలని టీమిండియా భావిస్తోంది. తొలి టెస్టులో ఘోర ఓటమిపాలైన ఆసీస్ ఈ మ్యాచ్‌లో గెలిచి పుంజుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగానే కొత్త స్పిన్నర్ మాట్ కుహ్నెమాన్‌ను జట్టులోకి తీసుకుంది.

## మహిళల ఐపిఎల్ వేలం

### భారీ ధర పలికిన ఆటగాళ్ల జాబితా!

ముంబయి: వుమెన్స్ ప్రీమియర్ లీగ్ అరంగేట్ర సీజన్‌కు సంబంధించిన వేలంలో మహిళా క్రికెటర్ల పంట పండింది. ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోట్ల వర్షం కురిపించాయి. ముంబైలోని జియో కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరుగుతున్న వేలంలో తమకు కావాల్సి న ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఎంతకైనా తెగిస్తున్నాయి. భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన రూ.3 కోట్ల 40 లక్షల రూపాయలు పలుకగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ రూ.1.8 కోట్లు దక్కించుకుంది. టీమిండియా ఆల్‌రౌండర్ దీప్తిశర్మ రూ.2.6 కోట్లు పలికింది. వేలంలో ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు జాక్‌పాట్ ధర లభిస్తోంది. బిగ్‌బాష్ లీగ్ ఆడిన అనుభవం ఉండటంతో ఆస్ట్రేలియా ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఎగబడుతున్నాయి. స్మృతి మంధానను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రూ.3.4 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఇదే అత్యధిక ధర కాగా ఆస్ట్రేలియా ప్లేయర్ నాట్ సివర్ రూ.3.2 కోట్లకు ముంబై ఇండియన్స్ తీసుకోగా అష్లేగ్రహమ్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.3.2 కోట్లకు కొనుగోలు చేసింది. దీప్తిశర్మను రూ.2.6 కోట్లకు ఉత్తరప్రదేశ్ ఫ్రాంచైజీతీసుకుంది. స్మృతి మంధానా రూ.3.4కోట్లు, నాట్ సివర్ రూ.3.2 కోట్లు అష్లే గార్డనర్ రూ.3.2 కోట్లు, దీప్తి శర్మ రూ.2.6 కోట్లు, జెమీమా రోడ్రిగ్స్ రూ.2.2 కోట్లు, షెఫాలీ వర్మ రూ.2 కోట్లు, బెత్ మూనీ రూ.2 కోట్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ రూ.1.8 కోట్లు, ఎక్లెస్టోన్ రూ.1.8 కోట్లు, తహిళా మెక్‌గ్రాత్ రూ.1.4 కోట్లు, రేణుకసింగ్ రూ.1.5 కోట్లు, ఎల్లిస్ పెర్రీ రూ.1.7 కోట్లు.

## కోహ్లీ తర్వాత ఆ ఫీట్ సాధించిన అందరినీ కొనేసిన ఫ్రాంచైజీ?

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో బలమైన జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. ఈ లీగ్ ప్రారంభమైన కొత్తలో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌గా ఉన్న ఈ ఫ్రాంచైజీ ఆ తర్వాత తమ పేరును ఢిల్లీ క్యాపిటల్స్‌గా మార్చుకుంది. టోర్నీలో బలమైన జట్లలో ఒకటిగా పేరొందింది. ఈక్రమంలోనే ఇప్పుడు మహిళల ఐపిఎల్‌లో కూడా అడుగుపెట్టింది.మహిళల ఐపిఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును ఏర్పాటు చేసింది. ఈ టీంలోకి కొందరు కీలక ఆటగాళ్లను కూడా వేలంలో కొనుగోలు చేసింది. వీరిలో జెమీమా రోడ్రిగెజ్, షెఫాలీ వర్మ వంటి ప్లేయర్లు కూడా ఉన్నారు. ఇక్కడ ఢిల్లీ ఫ్రాంచైజీ తను చాలా కాలంలో ఫాలో అవుతున్న రూల్‌ను కొనసాగించింది. ఇప్పటివరకు అండర్ 19 వరల్డ్‌కప్ గెలిచిన టీమిండియా కెప్టెన్లు అందర్ని ఢిల్లీ ఫ్రాంచైజీనే కొనుగోలు చేసింది. ఐపిఎల్ తొలి సీజన్లో విరాట్ కోహ్లీని మాత్రమే తమ జట్టులో చేర్చుకోవడంలో విఫలమైంది. ఆ తర్వాత కప్పు కొట్టిన టీమిండియా యువకెప్టెన్ ఉన్ముక్త్‌చంద్, ఆ తర్వాత పృథ్వీషా, చివరగా యష్‌ధుల్ ముగ్గుర్నీ ఈ ఫ్రాంచైజీనే కొనుగోలు చేసింది. ఈ క్రమంలోనే ఇటీవల ముగిసిన మహిళల అండర్ 19 వరల్డ్‌కప్ గెలిచిన భారతకెప్టెన్‌ను కూడా కొనుగోలు చేసింది. ఈ టోర్నీలో భారత్‌కుసారథ్యం వహించిన షెఫాలీ వర్మను మంచి ధరకు ఢిల్లీ ఫ్రాంచైజీ దక్కించుకుంది. మిగతా ఫ్రాంచైజీల నుంచి గట్టి పోటీ వచ్చినా ఎదుర్కొన్న ఢిల్లీ ఆమె కోసం భారీ ధర పెట్టింది. బేస్ ధర రూ.50 లక్షలలతో వేలంలో నిలిచిన ఆమెకు రూ.2కోట్లు చెల్లించి తమజట్టులోకి తీసుకుంది. తొలి మహిళల ఐపిఎల్‌లో ఆమెకే జట్టు పగ్గాలు అందించినా ఆశ్చర్యం లేదు. అదే జరిగితే చాలా కాలంపా టు ఆ జట్టు సారథ్య బాధ్యతలు షెఫాలీ చేతిలోనే ఉంటాయని అనిపిస్తోంది.



## మళ్లీ పెళ్లి చేసుకోబోతున్న హార్దిక్ పాండ్యా

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య మళ్లీ పెళ్లి చేసుకోబోతున్నాడు. అవును మీరు విన్నది నిజమే! అయితే పాండ్య రెండో పెళ్లి చేసుకోవడం లేదు. తన సతీమణి, సెర్బియా నటి నటాషా స్టాంకోవిచ్‌ను మరోసారి వివాహం చేసుకోబోతున్నాడు. వీరిద్దరికి ఇదివరకే పెళ్లయి ఓ కుమారుడు కూడా ఉన్న సంగతి తెలిసిందే. 2020 లాక్‌డౌన్‌లో వీరు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. దీంతో ఆత్మీయులు, బంధుమిత్రుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా మరోసారి వివాహం చేసుకోవాలని పాండ్య ఎప్పటినుంచో భావిస్తున్నాడట. ఈ క్రమంలోనే ఈ ఫిబ్రవరి 14న హార్దిక్ , నటాషా జోడీ ఘనంగా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వేడుకకు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదిక కానుంది. ఫిబ్రవరి 13 నుంచి ఫిబ్రవరి 16 వరకు వివాహ వేడుకలు జరుగుతాయని సమాచారం. ఈ నాలుగు రోజుల్లో హల్దీ, మెహందీ, సంగీత్ వేడుకలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఈ విషయంపై హార్దిక్ నటాషా ఇంకా స్పందించలేదు. 2019 డిసెంబరు 31న దుబాయ్‌లో పాండ్య నటాషా చేతికి ఉంగరం తొడిగి వినూత్నంగా తన ప్రేమను వ్యక్తపరిచి ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. ఆమె కూడా పాండ్య ప్రేమను అంగీకరించింది. ఆ తర్వాత కుటుంబ సభ్యుల సమక్షంలో ఆమెను పెళ్లి చేసుకున్నాడు. 2020లో లాక్‌డౌన్‌లో తన భార్య గర్భవతి అని సోషల్ మీడియాలో పెట్టినప్పుడే అతడికి పెళ్లయిందని తెలిసింది. అదే యేడాది జులైలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది నటాషా. ఆ బాబుకి అగస్త్య పాండ్య అని నామకరణం చేశారు.

## టీమిండియా కెప్టెన్లు ఇద్దరూ ముంబై దగ్గరే!

**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు అరుదైన ఘనత ఉంది. పురుషుల ఐపిఎల్‌లో ఎక్కువ సార్లు ట్రోఫీ నెగ్గిన జట్టు ఇదే. ఇప్పుడు మహిళల ఐపిఎల్‌లో కూడా ఇలాంటి ఫీట్ సాధించేందుకు ముంబై సిద్ధమైంది. అందుకే మహిళల ఐపిఎల్ వేలంలో మంచి ఆటగాళ్లను టార్గెట్ చేసి కొనుగోలు చేసింది. ఈ క్రమంలోనే భారత మహిళల జట్టు సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్‌ను ముంబై ఇండియన్స్ జట్టు కొనుగోలు చేసింది. 50 లక్షల బేస్ ప్రైజ్‌తో ఉన్న ఆమెను ముంబై జట్టు 1.8 కోట్ల రూపాయలు చెల్లించి తమ జట్టుతో కలుపుకుంది. ముంబై ఇండియన్స్ పురుషుల జట్టులో ప్రస్తుత టీమిండియా సారథి రోహిత్ శర్మ ఉన్న సంగతి తెలిసిందే. అతనే ముంబైకి ఎన్నో విజయాలు అందించాడు. అతని సారథ్యంలో ఈ జట్టు ఎన్నో ట్రోఫీలు కూడా ఖాతాలో వేసుకుంది. ఇప్పుడు అదే ఫీట్‌ను మహిళల జట్టుతో కూడా సాధించాలని ముంబై ఫ్రాంచైజీ ఉవ్విళ్లూరుతోంది. కానీ ఇలా ఐపిఎల్ ట్రోఫీ నెగ్గాలంటే మంచి కెప్టెన్ అవసరం చాలా ఉంటుంది. అందుకే వేలంలో టీమిండియా సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్ కోసం గట్టిగా పోటీ పడి ఎట్టకేలకు తమ సొంతం చేసుకుంది. హర్మన్‌ప్రీత్‌తో పాటు ఇంగ్లండ్ మహిళల జట్టు స్టార్ ఆల్‌రౌండర్ నటాలీ సివర్‌ను కూడా ముంబై కొనేసింది. ఆమె కూడా 50లక్షల బేస్ ధరతో తన పేరు నమోదు చేసుకోగా నటాలీ కోసం ముంబై జట్టు రూ.3.2 కోట్లు ఖర్చు పెట్టడం గమనార్హం. వీళ్లతో పాటు రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయంట్స్, యూపి వారియర్జ్,ఢిల్లీ క్యాపిటల్స్ కూడా వేలంలో హుషారుగా పాల్గొన్నాయి. కీలకమైన ఆటగాళ్ల కోసం ఈ ఫ్రాంచైజీలు గట్టిగా పోటీ పడ్డాయి. మహిళల ఐపిఎల్‌కోసం 1525 మంది క్రీడాకారిణులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే వీరిలో 409 మంది మాత్రమే మహిళల ఐపిఎల్ వేలంలో పాల్గొంటున్నారు. వీరిటో 246 మంది భారతీయ ప్లేయర్లు కాగా 163 మంది విదేశీ క్రీడాకారిణులు.

ఫారెన్ ప్లేయర్లలో 8 మంది అసోసియేట్ దేశాలకు చెందిన వారు. అలాగే వేలంలోని ప్లేయర్లలో తమ తమ దేశాల తరఫున అంతర్జాతీయ మ్యాచులు ఆడిన క్యాప్డ్ ప్లేయర్లు 202 మంది. మిగతా వారిలో 199 మంది అంతర్జాతీయ అరంగేట్రం ఇంకా చెయ్యలేదు. మహిళల ఐపిఎల్‌లో మొత్తం అయిదు జట్లు ఉన్నాయి. టైటిల్ కోసం ఇవే పోటీపడతాయి. ఈ అయిదుజట్ల వద్ద మొత్తం 90 స్లాట్స్ ఉన్నాయి. వీటిలో 30 స్లాట్లు విదేశీ ప్లేయర్లకు కేటాయించారు.

## పైలట్ల జీతాలు పెంచనున్న ఇండిగో !

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో విమాన ప్రయాణాలు కొవిడ్ పూర్వస్థాయికి చేరుకున్నాయి. విమానయాన సంస్థల ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు క్రమంగా కంపెనీలు పునరుద్ధరిస్తున్నాయి. తాజాగా ఇండిగో తమ పైలట్ల వేతనాల్లో వార్షిక పెంపు ప్రక్రియను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ నుంచి దీన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా తెలియజేసింది. కరోనా సంక్షోభ సమయంలో విమాన యాన సంస్థలన్నీ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన విషయం విదితమే. దీంతో ఉద్యోగులకు ఇచ్చే అన్ని రకాల ప్రోత్సాహకాలను ఉపసంహరించుకున్నాయి. వేతనాల్లోనూ కోత విధించాయి. తాజాగా కార్యకలాపాలు కరోనా పూర్వస్థాయికి చేరుకున్న నేపథ్యంలో కంపెనీలు తిరిగి పాత వేతన పద్ధతులను పునరుద్ధరిస్తున్నాయి. తాజాగా ఎటిఆర్ విమానాలను



నడిపే పైలట్ల వేతనాలను కూడా పెంచే యోచనలో ఉన్నట్లు ఇండిగో ఫ్లైట్ ఆపరేషన్స్ విభాగ ఉపాధ్యక్షుడు ఆశీమ్ మిత్ర తెలిపారు. దీనికి సంబంధించిన ప్రకటన త్వరలో ఉంటుందని పేర్కొన్నారు. సాధారణంగా ఎయిర్‌బస్ పైలట్లతో పోలిస్తే ఎటిఆర్ విమానాల పైలట్లకు వేతనాలు తక్కువగా ఉంటాయి. మరోవైపు ఇండిగో నవంబరులోనే తమ పైలట్ల వేతనాలను కరోనా పూర్వస్థాయికి పెంచింది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో ఇండిగో రూ.1,422 కోట్ల నికర లాభాలను నమోదు చేసింది. ఆదాయం 60.7 శాతం పెరిగి రూ.14,933 కోట్లకు చేరింది. అంతకుముందు వరసగా మూడు త్రైమాసికాల్లో కంపెనీ నష్టాలు చవిచూసింది.

## మరిన్ని షేర్లు తాకట్టు పెట్టిన అదానీ

**ముంబై, ఫిబ్రవరి 13:** రోజురోజుకూ తన కంపెనీ షేర్ల విలువ తగ్గిపోవడం అదానీ గ్రూప్ కంపెనీలకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ క్రమంలో గ్రూప్‌కు చెందిన మూడు కంపెనీల షేర్లు అదనంగా తాకట్టుపెట్టాలని నిర్ణయించింది. షేర్లను తాకట్టు పెట్టి అదానీ గ్రూప్ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ వద్ద లోన్ పొందింది. అయితే ప్రస్తుతం మార్కెట్లో కంపెనీ షేర్ల పతనం కారణంగా అదానీ పోర్ట్స్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీల షేర్లను అదనంగా ఎస్‌బిఐకి తాకట్టు పెట్టాయి. హిండెన్‌బెర్గ్ వివాదం కారణంగా దాదాపు 120 బిలియన్ డాలర్లు అదానీ గ్రూప్ కంపెనీలు నష్టపోయాయి. దీంతో తరిగిన విలువకు సమానమైన షేర్లను తనఖా పెట్టాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్ మూడు కంపెనీల షేర్లను ఎస్‌బిఐ క్యాప్ ట్రస్టీ కంపెనీకి తాకట్టు పెట్టింది. అదానీ గ్రూప్ ఇప్పటి వరకు తన షేర్లలో ఒక శాతం ఎస్‌బిఐక్యాప్ తాకట్టుపెట్టింది. దీని కింద 75 లక్షలకు పైగా ఎపిసెజ్ షేర్లు తనఖాలో ఉన్నాయి. అలాగే అదానీ గ్రీన్ కంపెనీకి చెందిన మొత్తం 1.06శాతం షేర్లను 60లక్షల అదనపు షేర్లలో తాకట్టు పెట్టింది. స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం అదానీ ట్రాన్స్‌మిషన్‌లోని మొత్తం 0.55 శాతం షేర్లతో పాటు 1.3 లక్షల అదనపు షేర్లు తాకట్టు పెట్టబడ్డాయి. ఆస్ట్రేలియాలోని అదానీ గ్రూప్ కార్మైకేల్ కోల్ మైనింగ్ ప్రాజెక్ట్ కోసం ఎస్‌బిఐ అందించిన చెల్లింపులకు హామీగా ఎస్‌బిఐ మరొక బ్యాంకుకు జారీచేసిన 300 మిలియన్ డాలర్ల క్రెడిట్ లెటర్‌లో భాగంగా అదానీ గ్రూప్ అదనపు హామీగా సోమవారం మూడు కంపెనీల షేర్లను



తాకట్టు పెట్టినట్లు ఎస్‌బిఐ ఒక ప్రకటన విడుదల చేసింది. ఏదైనా మార్క్-టు-మార్కెట్ నష్టాల ఖాతాలో టాప్ అప్ చేయాల్సి న అవసరం ఉందో లేదో అంచనా వేయడానికి ప్రతి నెలాఖరులో కొలేటరల్ సమీక్షించబడుతుందని బ్యాంకు వెల్లడించింది. షేర్ల పతనం కారణంగా ఏర్పడిన నష్టాల తర్వాత అదానీ గ్రూప్ తాజాగా తన ఆదాయ వృద్ధి లక్ష్యాన్ని 40 శాతం నుంచి దాదాపు సగానికి తగ్గించుకుంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ మార్కెట్ క్యాప్ సుమారు 117 బిలియన్ డాలర్ల మేర తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆదాయ లక్ష్యం 15-20 మధ్య ఉండవచ్చని కంపెనీ భావిస్తోంది. ఇటీవల గౌతమ్ అదానీ కంపెనీ షేర్లను తాకట్టు నుంచి విడిపించనున్నట్లు వెల్లడించారు. అయితే పరిస్థితులు పూర్తి వ్యతిరేకంగా ఉన్నందున సోమవారం ఎస్‌బిఐకి మరిన్ని షేర్లను కంపెనీ తాకట్టుగా ఇవ్వాల్సి వచ్చింది.

## బ్యాంకు లాకర్‌లో దాచుకున్న డబ్బుకు చెదలు

**జైపూర్, ఫిబ్రవరి 13:** రాజస్థాన్, ఉదయ్‌పూర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఇటీవల ఊహించని ఘటన చోటు చేసుకుంది. బ్యాంకు లాకర్‌లో దాచిన డబ్బుకు చెదలు పట్టడంతో ఓ కస్టమర్ దిమ్మెరపోయారు. కాలాజీ గోరాజీలోని పిఎన్‌బి బ్రాంచ్‌లో సునిత మెహతా అనే మహిళ సుమారు రూ.2 లక్షలు దాచుకున్నారు. ఇటీవల ఓ రోజు ఆమె లాకర్‌లోని డబ్బును ఇంటికి తెచ్చుకున్నారు. తీరా డబ్బు ప్యాకెట్‌ను తెరచి చూస్తే కొన్ని కరెన్సీ నోట్లు పొడిపొడిగా అయిపోయి కనిపించాయి. చెదలు పట్టడంతో నోట్లు నాశనమయ్యాయని గుర్తించిన ఆమెకు నోట మాట రాలేదు. రూ.15 వేల విలువ గల చిన్న నోట్లన్నీ పూర్తి స్థాయిలో నాశనమవగా, రూ.500 నోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో బ్యాంకుకు వెళ్లిన ఆమె సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం తన డబ్బు వాపస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బ్యాంకు మేనేజరుకు



లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో బాధితురాలు నష్టపోయిన మొత్తాన్ని బ్యాంకు అప్పటికప్పుడు తిరిగిచ్చేసింది. స్థానిక కథనాల ప్రకారం, బ్యాంకు అధికారులు కూడా ఈ పరిణామంతో షాకైపోయారు. లాకర్‌లో దాచిన కరెన్సీ నోట్లలో చాలామటుకు చెదలుపట్టి నిరుపయోగంగా మారినట్లు గుర్తించి నివ్వెరపోయారు. స్థానికంగా ఈ వార్త కలకలం రేపడంతో కస్టమర్లు బ్యాంకుకు పోటెత్తారు. సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెదలు నివారణ కోసం బ్యాంకు పటిష్ట చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలను కలవరపర్చాయి. దీనికి దిగ్గజ కంపెనీల షేర్ల పతనం కూడా తోడైంది. చివరికి సెన్సెక్స్ 250.86 పాయింట్లు క్షీణించి 60,431.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.60 పాయింట్లు దిగజారి 17,770.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. టైటాన్ కంపెనీ, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, విప్రో, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా



మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. మూడో త్రైమాసికంలో బిహెచ్‌ఇఎల్ ఫలితాలు అంచనాలను అందుకోలేకపోయాయి. దీంతో ఈ సంస్థ షేరు సోమవారం 4.97 శాతం పతనమై రూ.71.65 వద్ద నిలిచింది. అదే విధంగా అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు కూడా నష్టాల్లోనే కొనసాగాయి. సిటి యూనియన్ బ్యాంకు షేరు 15.34 శాతం దిగజారి 135.50 రూపాయల వద్ద నిలిచింది.

## విస్కీ దిగుమతుల్లో ఫ్రాన్స్‌ను దాటేసిన భారత్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ఖరీదైన ఫారిన్ మద్యం స్కాచ్ విస్కీ దిగుమతుల్లో భారత్ ఫ్రాన్స్‌ను అధిగమించింది. 2021తో పోలిస్తే 2022లో ఈ విస్కీ దిగుమతులు ఏకంగా 60 శాతం పెరిగాయి. స్కాట్‌ల్యాండ్‌కు చెందిన స్కాచ్ విస్కీ అసోసియేషన్ లెక్కల ప్రకారం, భారత్ 2021లో 205 మిలియన్ల 70సిఎల్ బాటిళ్ల విస్కీని దిగుమతి చేసుకుంటే 2022లో 219 మిలియన్ల బాటిళ్లను దిగుమతి చేసుకుంది. ఈ లెక్కన భారత్ స్కాచ్ మార్కెట్ పదేళ్లలో 200 శాతం వృద్ధి చెందింది. మరోవైపు రెండంకెల వృద్ధి ఉన్నప్పటికీ, ఇండియన్ విస్కీ మార్కెట్‌లో స్కాచ్ విస్కీ టాటా కేవలం రెండు శాతమే. యూకే-భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కారణంగా భారత్ తమ మార్కెట్‌ను మరింత విస్తరించుకునేందుకు స్కాట్‌ల్యాండ్ విస్కీ కంపెనీలకు వీలు కలిగిందని స్కాచ్ విస్కీ అసోసియేషన్ పేర్కొంది. రానున్న ఐదేళ్లలో ఒక బిలియన్ బ్రిటిష్ పౌండ్ల మేర వృద్ధి ఉంటుందని అభిప్రాయపడింది. 2021లో భారత్‌కు స్కాచ్ ఎగుమతుల విలువ 282 మిలియన్ బ్రిటిష్ పౌండ్లు. తైవాన్, సింగపూర్, ఫ్రాన్స్‌ల తర్వాత ఇది అయిదో స్థానం. 2022 లోనూ యూరోపియన్ యూనియన్‌ను ఆసియా పసిఫిక్ రీజియన్ అధిగమించి అతిపెద్ద ప్రాంతీయ మార్కెట్‌గా అవతరించింది. కోవిడ్ అనంతరం భారత్ సహా తైవాన్, సింగపూర్, చైనాలకు స్కాచ్ ఎగుమతుల్లో రెండంకెల వృద్ధి నమోదైంది.



## వాణిజ్యం

### నిస్సాన్, రెనాల్ట్

### రూ.5,300 కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ప్రముఖ వాహన తయారీ సంస్థలైన నిస్సాన్, రెనాల్ట్ తమ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించిన తర్వాత సంయుక్త వ్యాపార వ్యూహాలను సోమవారం ప్రకటించాయి. అందులో భాగంగా ఇరు కంపెనీలు ఉత్పత్తి, ఆర్అండ్‌డి కార్యకలాపాలను పెంచడం, ఎలక్ట్రిక్ వాహనాలు, కార్బన్ న్యూట్రల్ తయారీకి మారడం వంటి లక్ష్యాలను నిర్దేశించాయి. వీటికోసం ఇరు కంపెనీలు సుమారు రూ.5,300 కోట్ల పెట్టుబడులు పెడతామని చెప్పాయి. చెన్నైలోని ప్లాంట్ నుంచి రెండు పూర్తి ఈవీలతో పాటు కొత్త వాహనాల తయారీ కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు తెలిపాయి. దీని ద్వారా చెన్నైలోని రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ అండ్ బిజినెస్ సెంటర్‌లో పెట్టుబడులతో కొత్త 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.




ఇరు కంపెనీలు మూడు మోడళ్ల చొప్పున దేశీయంగా తయారీ చేయనున్నాయి. అందులో నాలుగు ఎస్‌యువి మోడళ్లు, రెండు ఎలక్ట్రిక్ కార్లు ఉంటాయి. ఈ మోడళ్లను భారత వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా తయారు చేయడమే కాకుండా ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేసే లక్ష్యంలో భాగంగా రూపొందిస్తామని కంపెనీలు పేర్కొన్నాయి. అంతేకాకుండా చెన్నైలోని తమ ప్లాంట్ 2045 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా మారుతుందని, ఇప్పటి నుంచి ప్లాంటులో ఇంధన వినియోగాన్ని 50 శాతం తగ్గిస్తూ, 100 శాతం పునరుత్పాదకతకు మారేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కంపెనీలు హామీఇచ్చాయి. ఇప్పటికే ఈ ప్లాంటులో 50 శాతానికిపైగా విద్యుత్ సౌర, బయోమాస్, విండ్ రూపాల్లో వినియోగిస్తున్నారు. కాగా ఇటీవల ఇరు కంపెనీల భాగస్వామ్యాన్ని సమతుల్యం చేసేందుకు నిస్సాన్‌లో రెనాల్ట్ తన వాటాను 15 శాతానికి తగ్గించుకోనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.